





www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 21 డిసెంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 275 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



## హెల్త్ డైరెక్టర్‌గా డాక్టర్ రవీంద్రనాయక్ నియామకం



2లో..

# కాళేశ్వరంపై అసెంబ్లీలో రేవంత్, హరీష్ ఢీ

**హైదరాబాద్, డిసెంబర్ 20 (అక్షరం న్యూస్)**
అసెంబ్లీ లో నేడు ఆర్థిక శ్వేతపత్రం ప్రభుత్వం విడువల చేసింది..ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ కుటుంబంపై విరుచుకుడగా, హరీష్ అందుకు ధీటుగా సమధానం ఇచ్చారు.. ఇద్దరి మధ్య కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణ వ్యయంపై మాటలు యుద్ధం సాగింది కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్ మాట్లాడుతూ.. హరీష్ రావు ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. హరీష్ రావు మొదటి ప్రభుత్వంలో ఇరిగేషన్ మంత్రి, రెండో ప్రభుత్వంలో ఆర్థిక మంత్రి. గత పదేళ్లలో నీటిపారుదల శాఖను కేసీఆర్ కుటుంబం తప్ప ఎవ్వరూ చూడలేదు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు రూ.97,449 లోన్ మంజూరు అయితే విడుదల అయింది రూ.79, 287కోట్లు. శ్వేతపత్రంలో చూపించిన లెక్కలు కాకుండా ఇంకా నిధులు గత ప్రభుత్వం ఖర్చు చేసింది. హరీష్ రావు సభను తప్పుదోవ పట్టించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంచనా వ్యయం 80వేల కోట్లు కాదు.





## తప్పుల తడకగా ఆర్థిక శ్వేతపత్రం..

**గత ప్రభుత్వాన్ని బద్నాం చేసే ధోరణే ఎక్కువగా ఉంది : హరీశ్‌రావు**



**హైదరాబాద్, డిసెంబర్ 20 (అక్షరం న్యూస్)**
రాజకీయ కారణాల రీత్యా కాంగ్రెస్ నాయకులు ఒప్పుకున్నా.. ఒప్పుకోకపోయినా.. తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా బలపడటానికి బీఆర్ఎస్ ప్రభుత్వం బలమైన పునాదులు వేసిందని హరీశ్‌రావు అన్నారు. సువిశాలమైన ప్రగతి దారులను నిర్మించిందన్నారు. కొత్త ప్రభుత్వం ఆ దారుల వెంట ముందడుగు వేస్తూ ప్రజలే కేంద్రంగా పనిచేయాలన్నారు. రాజకీయ కక్షల చుట్టూ పరిభ్రమించే వైఖరికి భిన్నంగా.. అభివృద్ధి కక్షలో పరిభ్రమిస్తే వారికి మంచిది.. ప్రజాస్వామ్య వ్యవస్థలకు మంచిదని సూచించారు. కానీ ఈ సభలో ముఖ్యమంత్రి మాట్లాడిన తీరు.. శ్వేతపత్రం తీరును చూస్తుంటే ప్రజలు, ప్రగతి అనే కోణం కన్నా.. రాజకీయ ప్రత్యర్థులపై దాడి, వాస్తవాల వక్రీకరణ కోణమే కనిపిస్తుందన్నారు.

ఆర్థిక శ్వేతపత్రం పేజి 5లో కర్ణాటక రాష్ట్రానికి సంబంధించి బడ్జెట్ అంచనా- వ్యయాలకు సంబంధించి కాగ్ రిపోర్టు చూశామని హరీశ్‌రావు తెలిపారు.

## కొత్త వేరియంట్ జేఎన్.1 కట్టడికి సిద్ధం

**రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**

**హైదరాబాద్, డిసెంబర్ 20 (అక్షరం న్యూస్)**
కరోనా కొత్త వెరియంట్ జేఎన్.1 విస్తరించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని, అందుకు అన్ని చర్యలు సిద్ధం చేసినట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ మన్సూఖ్ మాండవీయ అధ్యక్షతన జరిగిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు.
దేశంలో వేగంగా విస్తరిస్తున్న కరోనా కొత్త వెరియంట్ జేఎన్.1 మహమ్మారి కట్టడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయా రాష్ట్రాల ఆరోగ్య మంత్రులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రతి ప్రభుత్వ ఆస్పత్రిని సిద్ధంగా ఉంచాలని, వీలైతే మాక్ డ్రిల్స్ నిర్వహించాలని ఆయన ఆదేశించారు. రాష్ట్రంలో కరోనా కొత్త వేరియంట్ జేఎన్.1 మహమ్మారి కట్టడికి తీసుకుంటున్న ముందస్తు చర్యలను మంత్రి దామోదర వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి , డైరెక్టర్ ఆఫ్ హెల్త్, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తా

**బీజేపీ నేత ఈటల రాజేందర్**



**హైదరాబాద్, డిసెంబర్ 20 (అక్షరం న్యూస్)**
పార్టీ ఆదేశం మేరకు పార్లమెంట్ ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని బీజేపీ నేత ఈటల రాజేందర్ పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి ఈటల రాజేందర్ పాల్గొని, మాట్లాడారు. కేసీఆర్ కు వ్యతిరేకంగా ఓటు వేయాలని బీజేపీ ప్రజలను చైతన్య పరిచిందన్నారు. కష్టపడింది బీజేపీ కానీ, లబ్ధి పొందింది కాంగ్రెస్ అని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనేనని

మిగతా 2 లో..

## మూక హత్యకు పాల్పడితే మరణ శిక్ష

**దేశద్రోహం చట్టం రద్దు**



## చేనేత పరిశ్రమతో గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**



## పదేళ్లలో అప్పులు రాష్ట్రంగా మార్చిన ఘనత బిఆర్ఎస్‌దే



## బిగ్‌బాస్-7 విజేత పల్లవి ప్రశాంత్ అరెస్ట్

**హైదరాబాద్, డిసెంబర్ 20 (అక్షరం న్యూస్)**
బిగ్‌బాస్ -7 విజేత పల్లవి ప్రశాంత్ అరెస్టు అయ్యారు. గజ్వేల్‌లో మండలం కొల్గూరులో ప్రశాంత్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతన్ని జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. బిగ్‌బాస్ 7 ఫినాలే సందర్భంగా ఫ్యాన్స్ చేసిన వీరంగం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన సంగతి తెలిసిందే.బిగ్‌బాస్ ఫ్యాన్స్ చేసిన విధ్వంసాన్ని పోలీసులు

మిగతా 2 లో..



## 11 రోజుల్లో 3 కోట్ల మంది ప్రయాణం

**హైదరాబాద్, డిసెంబర్ 20 (అక్షరం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందుబాటులోకి తెచ్చిన మహాలక్ష్మి పథకం కి మహిళల నుంచి రోజు రోజుకి రెస్పాన్స్ పెరిగిపోతున్నది. గడచిన 11 రోజుల్లో లక్షల మంది మహిళలు ఫ్రీ జర్నీ చేశారు. పథకం అమలులో ఎప్పటినుంచి ఇప్పటివరకు ఎంతమంది మహిళలు జర్నీ చేశారు. ఎన్ని జీరో టికెట్లు ఇష్యూ చేశారు. అధికారికంగా లెక్కలు చెప్పారు ఆర్టీసీ ఎండీ సజ్జనార్. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా ఫ్రీ జర్నీ వల్ల ఆర్టీసీలో ప్రయాణించే ప్రయాణికుల సంఖ్య పెరిగిందని తెలిపారు. ఫ్రీ బస్ స్కీమ్ తో 11 రోజుల్లో 3కోట్ల మహిళలు జర్నీ చేశారని, అంటే దాదాపు రోజు 30లక్షల మంది మహిళలు

మిగతా 2 లో..



## కాళేశ్వరంపై అసెంబ్లీలో

# రేవంత్, హరీష్ ఢీ

కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్‌కు నిధులు వేరే వచ్చాయి. కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లను అమ్మేందుకు గత ప్రభుత్వం ప్లాన్ చేసింది. కాళేశ్వరం నీళ్ళు అమ్ముతామని రూ.5,100 కోట్ల అప్పులు చేశారు. 2014కు ముందు తెలంగాణ ప్రజలు మంచినీళ్ళు, ఇళ్లలో నల్లా కనెక్షన్లు ఉన్నట్లు గత ప్రభుత్వం చెప్తోంది. మిషన్ భగీరథపై రూ.5వేల కోట్ల ఆదాయం వస్తుందని బ్యాంకులను మభ్యపెట్టి లోన్స్ తెచ్చారు. నీళ్ళపై వ్యాపారం చేసి కాళేశ్వరంపై రూ.5వేల కోట్లు, మిషన్ భగీరథపై రూ.5వేల కోట్లు అప్పులు తెచ్చారు. %ూ××జ%కి వచ్చిన లోన్ నిధులకు ప్రభుత్వమే బాధ్యత అని గ్యారెంటీ ఇచ్చారు. అప్పుల కోసం ఆదాయం తప్పుగా చుపించిందంటూ కాగ్ నివేదిక ఇచ్చింది. తన పద్ధతి మార్చుకోవాలంటూ కాగ్ గత ప్రభుత్వానికి హెచ్చరించింది.శాసన సభను తప్పుదోవ పట్టించే విధంగా సభ్యులు మాట్లాడితే చర్యలు తీసుకోవాలి' అని కామెంట్స్ చేశారు.

దీనికి సమాధానం హరీష్ రావు కౌంటర్ ఇస్తూ, .. సభను నేను తప్పుదోవ పట్టించలేదు. సీఎం రేవంత్ కొత్తగా ముఖ్యమంత్రి అయ్యారు. అంతా అర్థం కలవాలంటే కొంత టైం పడుతుంది. కాళేశ్వరంపై తీసుకున్న నిధులు ఒక్క కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు మాత్రమే తీసుకోలేదు. పాలమూరు రంగారెడ్డితో పలు ప్రాజెక్టులకు ఉపయోగించారు. రాష్ట్రం అప్పుల కుప్ప అయితే అంతర్జాతీయ సంస్థలు రావు. ప్రజల నిర్ణయం అనేది ఫైనల్. మీ తెలివి తేటలతో నిధులు తీసుకురండి. గత ప్రభుత్వాన్ని బాద్నాం చేయకండి. మా పై నెపం నెట్టి తప్పించుకోకండి. మాపై కోపంతో తెలంగాణ ప్రతిష్టను దెబ్బతీయకండి, రుణాలు చూపుతూ, అభివృద్ధి లెక్కలు చూపకపోవడంతోనే మీ వివక్ష తేలతెల్లమవుతుందని వ్యాఖ్యానించారు.

## మూక హత్యకు పాల్పడితే

# మరణ శిక్ష

**న్యూఢిల్లీ, డిసెంబర్ 20 (అక్షరం న్యూస్)**

దేశంలో నేర న్యాయ వ్యవస్థను పునరుద్ధరించాలన్న లక్ష్యంతో కొత్త నేర చట్టాలు చేసినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. ప్రతిపాదిత చట్టాలు శిక్షకు బదులుగా న్యాయం జరుగడంపై దృష్టిసారిస్తాయని లోక్‌సభలో అన్నారు. భారతీయ శిక్షాస్మృతి, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌ల స్థానంలో కేంద్రం కొత్తగా ప్రవేశపెట్టిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యం బిల్లులను లోక్‌సభలో బుధవారం ఆమోదించారు. ఈ సందర్భంగా జరిగిన చర్చలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడారు. కొత్త నేర చట్టాల ప్రకారం మూక హత్యకు పాల్పడిన వారికి మరణశిక్ష విధిస్తారని హెచ్చరించారు. అలాగే గాంధీ, తిలక్, సర్దార్ పటేల్ వంటి ఎందరో స్వాతంత్ర్య సమరయోధులను అనేక ఏళ్లు జైలులో ఉంచిన బ్రిటీష్ వలస పాలన నాటి దేశ ద్రోహం చట్టాన్ని రద్దు చేసినట్లు చెప్పారు.

కాగా, ప్రతిపాదిత కొత్త నేర చట్టాలు పోలీసు జవాబుదారీతనాన్ని బలోపేతం చేసే వ్యవస్థను తీసుకువస్తాయని అమిత్ షా తెలిపారు. అరెస్టయిన వ్యక్తుల వివరాలు ఇప్పుడు ప్రతి పోలీస్ స్టేషన్‌లో నమోదు చేస్తారని, దీని కోసం నియమించిన పోలీస్ అధికారి ఈ రికార్డుల బాధ్యత చూస్తారని తెలిపారు.

మానవుల అక్రమ రవాణా చట్టాలను లింగ తటస్థం చేశామన్నారు. 18 ఏళ్లలోపు బాలికపై అత్యాచారానికి పాల్పడితే, కొత్త చట్టాల ప్రకారం పోక్సో సమానమైన నిబంధనలు ఆటోమేటిక్‌గా అమలవుతాయని చెప్పారు. కొత్త చట్టాల్లో ఉగ్రవాదానికి నిర్వచనం, ఉగ్రవాదంపై వివరణ ఉంటుందన్నారు. ఇకపై ఆ చట్టాల్లోని లోపాలను ఎవరూ సద్వినియోగం చేసుకోలేరని అన్నారు.

మరోవైపు హిట్ అండ్ రన్ కేసుల గురించి అమిత్ షా మాట్లాడారు. ప్రమాదానికి గురైన వ్యక్తిని డ్రైవర్ ఆసుపత్రికి తీసుకెళితే తక్కువ శిక్ష ఎదుర్కొంటారని తెలిపారు. అయితే హిట్ అండ్ రన్ కేసుకు ఎక్కువ శిక్ష పడుతుందని చెప్పారు. సకాలంలో కేసుల విచారణ జరిగేలా చూసేందుకు ప్రతిపాదిత చట్టాల్లో మార్పులు చేశామన్నారు. నిందితులు నిర్దోషిగా విడుదల కావడానికి ఏడు రోజుల గడువు ఉంటుందన్నారు. న్యాయమూర్తి ఆ ఏడు రోజుల్లో విచారణ జరపాల్సి ఉంటుందని, గరిష్టంగా 120 రోజుల్లో కేసు విచారణకు వస్తుందని వివరించారు.

కాగా, గతంలో బెయిల్ కోసం కాలపరిమి లేదని అమిత్ షా తెలిపారు. కొత్త నేర చట్టాల ప్రకారం నేరం జరిగిన 30 రోజులలోపు నేరాన్ని అంగీకరించినట్లయితే శిక్ష తక్కువగా ఉంటుందని తెలిపారు. అయితే విచారణ సమయంలో పత్రాలు సమర్పించే నిబంధన లేదన్నారు. 'అన్ని పత్రాలు 30 రోజులలోపు సమర్పించడాన్ని తప్పనిసరి చేసాం. ఇందులో ఎలాంటి జాప్యం ఉండకూడదు' అని అన్నారు.

ప్రతిపాదిత కొత్త నేర చట్టాల ప్రకారం ఒక వ్యక్తి ఫిర్యాదు చేసిన తర్వాత మూడు రోజుల్లో లేదా గరిష్టంగా 14 రోజులలోపు ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సి ఉంటుందని అమిత్ షా తెలిపారు. 'మూడు సంవత్సరాల నుంచి ఏడేళ్ల వరకు శిక్షార్హమైన కేసుల్లో ప్రాథమిక దర్యాప్తును 14 రోజులలోపు పూర్తి చేయాల్సి ఉంటుంది. అంటే గరిష్టంగా 14 రోజులు లేదా మూడు రోజులలోపు ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయాల్సి ఉంటుంది' అని అన్నారు.

## తప్పుల తడకగా ఆర్థిక

# శ్వేతపత్రం..

అందులో బడ్జెట్ అంచనా 2,31,142 కోట్లు ఉంటే.. 2,31,642 కోట్లుగా చూపించారన్నారు. వ్యయాల్లో కూడా 2,61,932 కోట్లు అని చూపించారని.. కాగ్ రిపోర్టు ఆధారంగా 2,54,525 కోట్లు ఉందన్నారు. అంటే.. దాదాపు 7 వేల కోట్ల ఎక్సపండిచర్ ఎక్కువగా చూపించారని తెలిపారు. మొత్తంగా తప్పుల తడకగా వివరాలు పొందుపరిచారని పేర్కొన్నారు. గత ప్రభుత్వాన్ని బద్నాం చేయాలనే ధోరణి ఇందులో కనిపిస్తుందన్నారు.

## చేనేత పరిశ్రమతో గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి

చేనేత పరిశ్రమతో గ్రామీణ ప్రాంత ప్రజలకు మంచి ఉపాధి దొరుకుతుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. పోచంపల్లిలో రాష్ట్రపతి మాట్లాడుతూ%'ౌ% తెలంగాణ రాష్ట్రం మంచి చేనేత వస్త్రాలను అందిస్తుందన్నారు. పోచంపల్లి, వరంగల్, సిరిసిల్ల వస్త్రాలకు ట్యాగ్ రావడం అభినందనీయమన్నారు. పోచంపల్లి చేనేత వస్త్రాలను చూస్తే సంతోషం కలిగిందన్నారు. భారత సంస్కృతి సంప్రదాయాల్లో చేనేత ఒకటన్నారు. %ఖచీూ% భూధాన్ పోచంపల్లిని ప్రపంచ గ్రామీణ పర్యాటక ప్రాంతంగా గుర్తించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం ద్వారా చేనేత కళాకారులకు మద్దతు దొరుకుతుందన్నారు. చేనేత వస్త్రాల కృషి గొప్పదన్నారు. కళను వారసత్వంగా మరొకరికి అందించడం గొప్పది, అభినందనీయమన్నారు.

ఎప్పటికప్పుడు కొత్త డిజైన్లు రూపొందించడం అభినందనీయమన్నారు. చేనేత రంగాన్ని ముందుకు తీసుకెళ్తున్న అవార్డు గ్రహీతలందరికీ నా శుభాకాంక్షలు, ధన్యవాదాలన్నారు. చేనేత కళ ఒకరి నుండి మరొకరికి వారసత్వంగా కొనసాగడం, గురు శిష్య బంధాన్ని ఏర్పరచడం అభినందనీయమన్నారు. చేనేత రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం, అధికారులు మరింత చొరవ చూపాలన్నారు. చేనేత అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. గ్రామీణ ప్రాంత వృత్తులను కాపాడుకోవాలన్నారు. తమ ప్రాంత ప్రజలను పోచంపల్లికి తీసుకువస్తానన్నారు. రాష్ట్రపతి పోచంపల్లి పర్యటన సందర్భంగా రాష్ట్రపతికి మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి, కేంద్ర మంత్రిత్వ శాఖ సెక్రటరీ రచన సాహు, మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టి పోలు విజయలక్ష్మి లు ఘన స్వాగతం పలికారు.

## హెల్త్ డైరెక్టర్‌గా డాక్టర్ రవీంద్రనాయక్ నియామకం

**హైదరాబాద్, డిసెంబర్ 20**

రాష్ట్రంలో కొలువుదీరిన రేవంత్ రెడ్డి సర్కార్ తాజాగా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌గా డాక్టర్ రమేశ్ రెడ్డి స్థానంలో త్రివేణిని నియమించింది. డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ జి శ్రీనివాసరావు స్థానంలో డాక్టర్ రవీంద్ర నాయక్‌ను నియమిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.కాగా డీహెచ్‌గా పని చేసిన శ్రీనివాసరావు గత ప్రభుత్వంతో సన్నిహితంగా మెలిగారనే ఆరోపణలు ఉన్నాయి. కొత్తగూడెం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయబోతున్నానని, కేసీఆర్ తనకు టికెట్ ఇస్తారని చివరి వరకు ఆశలు పెట్టుకున్నారు. ఈ క్రమంలో పెద్ద ఎత్తున నియోజకవర్గంలో పర్యటనలు చేస్తూ ప్రజలకు చేరువ అయ్యే ప్రయత్నాలు చేశారు. కానీ గులాబీ అధినేత టికెట్ నిరాకరించడంతో సైలెంట్ అయ్యారు. ఇక శ్రీనివాసరావు తీరుపై ప్రతిపక్షాల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తం కాగా తాజాగా రేవంత్ రెడ్డి సర్కార్ అతడికి స్థాన చలనం కల్పించింది.

## వారణాసిలో మోదీపై పోటీ

### ఇండియా కూటమి బిగ్ ప్లాన్..

**న్యూఢిల్లీ, డిసెంబర్ 20 (అక్షరం న్యూస్)**

వారణాసిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సవాలు చేసే పొలిటికల్ సూపర్‌స్టార్ల జాబితాను విపక్ష ఇండియా కూటమి పరిశీలిస్తోంది. సీట్ల షేరింగ్ వ్యవహారంపై ఇండియా కూటమి మంగళవారం సమావేశమైన మరుసటి రోజే ఈ జాబితాపై కసరత్తు మొదలుపెట్టినట్టు సమాచారం.

బీజేపీ కుంచుకోట..

వారణాసి బీజేపీకి కుంచుకోటగా చెబుతారు. 1991 నుంచి ప్రతి ఎన్నికలోనూ (2004లో మినహా) బీజేపీ ఇక్కడ గెలుస్తూ వస్తోంది. 2014, 2019లో మోదీ ఈ నియోజకవర్గం నుంచే లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఇక్కడ నుంచి 60 శాతానికి పైగా ఓట్లను మోదీ సొంతం చేసుకున్నారు. 1952 నుంచి ఓ దశాబ్దం పాటు వారణాసి కాంగ్రెస్ చేతిలోనే ఉన్నప్పటికీ ఆ తర్వాత గెలుపు దాదాపు ఎండమావే అయింది. ఈ నేపథ్యంలో ఈసారి మోదీపై గట్టి అభ్యర్థిని దింపడం ద్వారా టెంపుల్ టౌన్‌పై పట్టుసాధించాలని ఇండియా కూటమి భారీ వ్యూహరచన చేస్తోంది.

రెండు పేర్లు పరిశీలనలో...

వారణాసి నుంచి మోదీపై ఎవరు పోటీలోకి దిగాతారనే విషయంలో రెండు పేర్లు పరిశీలనలో ఉన్నట్టు చెబుతున్నారు. బీహార్ ముఖ్యమంత్రి, జనతాదళ్ (యునైటెడ్) చీఫ్ నితీష్ కుమార్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా పేర్లు తెరపైకి వచ్చాయి.

నితీష్ కుమార్..

ఒకప్పుడు బీజేపీకి భాగస్వామిగా ఉన్న నితీష్ కుమార్ ప్రస్తుతం ఇండియా కూటమి వ్యవస్థాపక నేతల్లో ఒకరుగా ఉన్నారు. కూటమి ప్రధాన అభ్యర్థిగా ఆయన పేరు పలుమార్లు ప్రచారంలోకి వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. 2014 ఎన్నికల ముందు బీజేపీతో పొత్తు ఉన్నప్పుడు కూడా పీఎం అభ్యర్థిగా ఆయన పేరు వినిపించింది. కాగా, ఎన్డీయే కూటమి నాలుగో సమావేశానికి వారం రోజుల ముందు కూడా పీఎంగా నితీష్‌ను ఫోకస్ చేసే పోస్టర్లు పాట్నాలో వెలిసాయి. అయితే ఆ పోస్టర్లతో తమకు ఎలాంటి సంబంధం లేదని జేడీయూ ప్రకటించింది. ఈ క్రమంలోనే అనూహ్యంగా పీఎం అభ్యర్థిగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పేరు ఇండియా కూటమి సమావేశంలో ప్రతిపాదనకు వచ్చింది. ఈ ప్రతిపాదనకు మొగ్గలోనే ఖర్గే కొట్టివేశారు. ఎన్నికల్లో గెలుపు తర్వాతే ఏ మాటైనా అంటూ ఆ ప్రస్తావనకు బ్రేక్ వేశారు. కూటమి సమావేశం పూర్తికాగానే నితీష్ కుమార్, బీహార్‌లో ఆయన భాగస్వామ్య పార్టీ ఆర్జేడీ నేత లాలూ ప్రసాద్ యాదవ్ హుటాహుటిన అక్కడి నుంచి వెళ్లిపోయారు.

ప్రియాంక గాంధీ వాద్రా..

కాగా, ప్రియాంక గాంధీ వాద్రా ఇంతవరకూ ఎన్నికల్లో పోటీ చేయలేదు. 2019లో వారణాసి నుంచి ప్రధాని మోదీపై ఆమె పోటీ చేస్తారనే ప్రచారం జరిగినప్పటికీ అది కార్యరూపంలోకి రాలేదు. అజయ్ రాయ్‌నే తిరిగి కాంగ్రెస్ పార్టీ అక్కడ నిలబెట్టగా, మోదీ కంటే ఐదు లక్షల ఓట్ల వెనుకబడి మూడో స్థానానికి మాత్రమే ఆయన పరిమితమయ్యారు. నాలుగేళ్ల క్రితం ప్రియాంక వాద్రా ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. పార్టీ ఎప్పుడు నిర్ణయిస్తే అప్పుడు బరిలోకి దిగుతానన్నారు. వారణాసి నుంచి పోటీ చేస్తారా అని అడిగినప్పుడు "వై నాట్" అనే సమాధానమిచ్చారు. వారణాసి నుంచి వాద్రా నిలబడతారని ఈ ఏడాది మొదట్లో వినిపించినప్పుడు శివసేన (థాకరే వర్గం) ఎంపీ ప్రియాంక చతుర్వేది స్వాగతించారు. తన ఫ్రెండ్ (ప్రియాంక) వారణాసి నుంచి పోటీ చేస్తే తప్పనిసరిగా గెలుస్తారని కూడా జోస్యం చెప్పారు.

మూడో ఆప్షన్..?

ఎన్డీయే కూటమి మూడో ఆప్షన్ కూడా ఉందని చెబుతారు. ఆయన మరెవరో కాదు, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్. 2014 ఎన్నికల్లో ప్రధాని మోదీపై వారణాసి నుంచి ఆయన పోటీ చేశారు. రెండు లక్షలకు పైగా ఓట్లతో రెండో స్థానానికి పరిమితమయ్యారు. 20 శాతం ఓట్లు మాత్రమే ఆయన ఖాతాలో పడ్డాయి. ఇండియా కూటమి సైతం ఇప్పుడు సామాన్య వ్యక్తిని ప్రధానిపై పోటీకి దింపితే కష్టమనే విషయం గ్రహించినట్టు చెబుతున్నారు. ఇటీవల మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ విజయానికి బీజేపీ చేసిన పటిష్ట వ్యూహరచన దృష్ట్యా ఈసారి వారణాసి నుంచి కూటమి అభ్యర్థిగా స్టార్ కంటెండర్‌నే బరిలోకి దింపాలని అనుకుంటోంది. మూడు రాష్ట్రాల ఎన్నికలను మోదీ స్వయంగా భుజం మీద వేసుకోవడం, మోదీ ఫ్యాక్టర్ కూడా ఆ పార్టీకి కలిసిరావడాన్ని ఇండియా కూటమి సీరియస్‌గా పరిశీలిస్తోంది.

## పదేళ్లలో అప్పులు రాష్ట్రంగా మార్చిన

# ఘనత బిఆర్ఎస్‌దే

తెలంగాణ అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేసింది. మొత్తం 42 పేజీలతో ఉన్న శ్వేతపత్రాన్ని ఆర్థిక మంత్రి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టారు.. కాగా తెలంగాణలో మొత్తం అప్పులు రూ.6,71,757 కోట్లు అని తెలిపింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటికి రాష్ట్రం అప్పులు రూ.72,658 కోట్లు అని పేర్కొం ది. పదేళ్లలో సగటున 24.5 శాతం రాష్ట్ర అప్పులు పెరిగినట్లు ప్రభుత్వం పేర్కొంది. 2023-24 అంచనాల ప్రకారం రాష్ట్ర రుణం రూ.3,89,673 కోట్లు అని ప్రభుత్వం పేర్కొంది.

ప్రభుత్వ కార్పొరేషన్లలో తీసుకున్న అప్పులు రూ.59వేల 414 కోట్లు అని తెలిపింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 రెట్లు రుణ భారం పెరిగిందని శ్వేత పత్రంలో వెల్లడించింది. రెవెన్యూ రాబడిలో 34 శాతానికి రుణ చెల్లింపుల భారం పెరిగిందని ప్రభుత్వం పేర్కొంది. రెవెన్యూ రాబడిలో 35 శాతం ఉద్యోగుల జీతాలకు వ్యయం అవుతున్నట్లు స్పష్టం చేసింది.

2015-16లో రుణ, జీఎస్డీపీ 15.7 శాతంతో దేశంలోనే అత్యల్పంగా ఉందని పేర్కొంది. 2023-24 నాటికి రుణ, జీఎస్టీపీ 27.8 శాతానికి పెరిగిందని తెలిపింది. బడ్జెట్‌కు, వాస్తవ వ్యయానికి మధ్య 20 శాతం అంతరం ఉన్నట్లు సర్కారు క్లారిటీ ఇచ్చింది. 57 ఏళ్లలో తెలంగాణ అభివృద్ధికి రూ.4.98 లక్షల కోట్లు వ్యయం అయినట్లు వెల్లడించింది. ప్రతి రోజూ వేస్ అండ్ మీన్స్‌పై ప్రభుత్వం ఆధారపడాల్సిన దుస్థితి ఉందని స్పష్టం చేసింది. 2014లో తెలంగాణ మిగులు రాష్ట్రంగా ఉందని శ్వేతపత్రంలో ప్రభుత్వం పేర్కొంది. కాగ్ నివేదికలోని కీలక అంశాలను శ్వేతపత్రంలో పొందుపరిచినట్లు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.

శ్వేతపత్రంలోని ప్రధానాంశాలు..

రాష్ట్ర మొత్తం అప్పులు ?6,71,757 కోట్లు.
2014-15 నాటికి రాష్ట్ర రుణం ?72,658 కోట్లు.
2014-15 నుంచి 2022-23 మధ్య కాలంలో సగటున 24.5 శాతం పెరిగిన అప్పు.
2023-24 అంచనాల ప్రకారం రాష్ట్ర రుణం ?3,89,673 కోట్లు.
2015-16లో రుణ, జీఎస్డీపీ 15.7 శాతంతో దేశంలోనే అత్యల్పం.
2023- 24 నాటికి 27.8 శాతానికి పెరిగిన రుణ, జీఎస్డీపీ శాతం.
బడ్జెట్‌కు, వాస్తవ వ్యయానికి మధ్య 20శాతం అంతరం.
57 ఏళ్లలో తెలంగాణ అభివృద్ధికి ?4.98 లక్షల కోట్ల వ్యయం.
రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 రెట్లు పెరిగిన రుణభారం.
రెవెన్యూ రాబడిలో 34 శాతానికి పెరిగిన రుణ చెల్లింపుల భారం
రెవెన్యూ రాబడిలో ఉద్యోగుల జీతాలకు 35 శాతం వ్యయం

## బిగ్‌బాస్-7 విజేత

# పల్లవి ప్రశాంత్ అరెస్ట్

సీరియస్‌గా తీసుకుని విచారణ చేస్తున్నారు. ఈ ఘటనతో సంబంధం ఉన్న వారందరిపై కేసులు పెడుతున్న జూబ్లీహిల్స్ పోలీసులు.. పల్లవి ప్రశాంత్‌ను కూడా వదిలిపెట్టలేదు. పల్లవి ప్రశాంత్‌ను ఏ1గా, అతని తమ్ముడు మనోహర్‌ను ఏ2గా కేసు నమోదు చేశారు.

ఇంతకీ ఏం జరిగిందంటే..

బిగ్‌బాస్ తెలుగు ఏడో సీజన్ విజేతగా పల్లవి ప్రశాంత్ నిలిచాడనే వార్త ముందుగానే బయటకు పొక్కడంతో చాలామంది ఫ్యాన్స్ అన్నపూర్ణ స్టూడియో వద్దకు వచ్చేశారు. అదే సమయంలో అమర్‌దీప్ ఫ్యాన్స్ కూడా అక్కడకు చేరుకున్నారు. ఈ సమయంలో పల్లవి ప్రశాంత్ ఫ్యాన్స్ కొందరు రోడ్డుపై నానా హంగామా చేశారు. ఇతర కంటెస్టెంట్ల కార్లపై దాడికి దిగారు. ఈ క్రమంలో అమర్‌దీప్, పల్లవి ప్రశాంత్ ఫ్యాన్స్ రోడ్డుపైనే కొట్టుకున్నారు. ఆర్టీసీ బస్సులతో పాటు పోలీసుల వాహనాలను కూడా ధ్వంసం చేశారు. ఈ దాడులను ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సీరియస్‌గా తీసుకున్నారు. ఆయన ఆదేశాలతో ఆర్టీసీ అధికారులు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో దర్యాప్తు చేసిన పోలీసులు అల్లర్ల వెనుక పల్లవి ప్రశాంత్ అభిమానుల ప్రమేయం ఉందని గుర్తించారు.ఈ మేరకు పల్లవి ప్రశాంత్, అతని అభిమానులపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ-1గా పల్లవి ప్రశాంత్, ఏ-2గా అతని తమ్ముడు మనోహర్, ఏ-3గా మరో స్నేహితుడి పేరును నమోదు చేశారు. తాజాగా ఇద్దరు డ్రైవర్లను అరెస్టు చేశారు. విధ్వంసానికి సంబంధించిన వీడియోలు, సీసీటీవీ ఫుటేజ్‌ల ఆధారంగా మరికొంతమంది ఆకతాయిలను పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే పల్లవి ప్రశాంత్‌ను అరెస్టు చేశారు.

## 11 రోజుల్లో 3 కోట్ల మంది ప్రయాణం

ప్రయాణించినట్లు వెల్లడించారు. దీంతో ఆర్టీసీ బస్సులో అక్యూపెన్సి 69 శాతం నుండి 88 శాతానికి పెరిగిందని అధికారుల లెక్కలు చెబుతున్నాయి.ఈ 11 రోజుల్లో 110 కోట్ల రూపాయల జీరో టికెట్స్ ఇష్యూ చేశామని తెలిపారు. ఈ సబ్సిడీ భర్తీ కోసం నెలకి 250 కోట్ల రూపాయల బడ్జెట్ ఈ పథకం కోసం ప్రభుత్వాన్ని అడుగుతున్నామని అన్నారు. బస్సులో ప్రయాణించే మహిళలు తమ ఒరిజినల్ గుర్తింపు కార్డ్ ఏదైనా తపనిసరి చూపించాల్సి ఉంటుంది. జిరాక్స్, ఫోన్లలో పిక్ చూపించడం కుదరదంటున్నారు ఆర్టీసీ అధికారులు. బస్సుల్లో పెరిగిన రద్దీ వల్ల ప్రయాణ సమయం పెరిగిందంటున్నారు సిబ్బంది. దీంతో పాటు గ్రామాలకు బస్సుల కనెక్టివిటీ పెంచుతామని, అప్పటి వరకు ప్రయాణికులు సిబ్బందికి సహకరించాలని కోరుతున్నారు అధికారులు. బస్సులో విద్యార్థులు, మగవారు ప్రమాదకర ప్రయాణం చేయడం మంచిది కాదంటున్నారు ఆర్టీసీ ఎండీ సజ్జనార్. కొన్ని చోట్ల ఫ్రీ వద్దని వినతులు వచ్చాయని, అలాంటి వారు బస్ పాస్ తీసుకోవచ్చని సూచించారురాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 9,000 బస్సులు మాత్రమే ఉపయోగంలో ఉన్నాయని,. అక్యుపెన్సీ రేషియో పెరిగిందని. కాబట్టి బస్తుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందని ఎండీ సజ్జనార్ వివరించారు. వచ్చే ఐదు నెలలో 2వేల బస్సులు అందుబాటులోకి రానున్నాయని, ఇందులో వేయి డీజిల్, వేయి ఎలక్ట్రిక్ బస్సులు ఉన్నాయని అన్నారు. అప్పటివరకు ప్రయాణికులు సిబ్బందికి సహకరించాలని, ఈ మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ లాభాల బాట పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు

## పార్లమెంట్ ఎన్నికల్లో

# పోటీ చేస్తా

కాంగ్రెస్ విష ప్రచారం చేసిందన్నారు. కేసీఆర్ అణచివేత, నియంతృత్వ పోకడలతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని పేర్కొన్నారు.ప్రజల పక్షాన పోరాటం చేసే నాయకుణ్ణి ఓడించాలని అనేక కుట్రలు చేశారని ఆరోపించారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో విష ప్రచారం చేశారని వెల్లడించారు. అప్రమత్తంగా ఉండాల్సిన ప్రజలు బీఆర్ఎస్ చేసిన విష ప్రచారం ప్రజలు నమ్మారని తెలిపారు. ఇప్పటికైనా ప్రజలు అప్రమత్తం కావాలన్నారు. రాజకీయ ఎత్తుగడలు చేయడంతో పాటు ఎదుగుదల చూసి ఓర్వలేని వారు కూడా కుట్రలు చేసి ఉంటారని విమర్శించారు. తాను బలంగా ఎదుగుతున్నానని తన ఎదుగుదల అడ్డు కలుగుతుందని భావించిన వారు కూడా కుట్రలు చేశారని ఆరోపించారు. డైరెక్ట్ గా ఎదుర్కోలేక ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేశారని మండిపడ్డారు. ఏది ఏమైనా అన్ని గ్రహించుకుని భవిష్యత్ కోసం పని చేయాలన్నారు. రాజకీయాల్లో కుట్రలు, కుతంత్రాలు ఉంటాయని, వాటిని గ్రహించి ధర్మం, న్యాయం గెలుపు కోసం పని చేయాలని సూచించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో విజయం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు.

## పార్లమెంట్ ఎన్నికలు పకడ్బందీ నిర్వహణపై సర్వం సిద్ధం చేయాలి

### - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

**ఖమ్మం డిసెంబర్ 20:**

రానున్న పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్ జాబితా తయారీతో పాటు-, ఎన్నికల పకడ్బందీ నిర్వహణకు సర్వం సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు- ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లపై దృష్టి పెట్టాలన్నారు. ఫోటో ఎలక్టోరల్ రోల్‌కు సంబంధించి, పెండింగ్ దరఖాస్తులు అన్ని పరిష్కరించాలని, ఓటర్ల జాబితా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు అయ్యే విధంగా చూడాలన్నారు. జిల్లా ఎన్నికల ప్రణాళిక తో పాటు-, నియోజకవర్గ వారిగా, పార్లమెంట్ నియోజకవర్గ వారిగా ఎన్నికల ప్రణాళిక రూపొందించాలన్నారు. సెక్టార్ అధికారుల నియామకం చేపట్టి, వల్నరబుల్ మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు. ఫ్ల%అ%యింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టి, వీడియో సర్వేలెన్స్, వీడియో వివింగ్ టీ-ముల, అసిస్టెంట్ వ్యయ పరిశీలకుల ఏర్పాటు- చేయాలన్నారు. రాజకీయ పార్టీలతో సమావేశమై రేట్ చార్ట్ సిద్ధం చేసుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్ ప్రక్రియ సమయంలోగా పూర్తి చేస్తామని, సంబంధిత అన్ని దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరిస్తామని అన్నారు. ఏఎస్డి జాబితా ప్రకారం ఫారం-7, 8 లను ల్లప చేయించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఆర్డీవోలు జి. గణ?ష్, అశోక్ చక్రవర్తి, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరిం-టె-ండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతికి స్వాగతం పలికిన మంత్రి తుమ్మల

**ఖమ్మం డిసెంబర్ 20:**

భూదాన్ పోచంపల్లి సందర్శనకు వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు బుధవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ముకు మంత్రి తుమ్మల పుష్పగుచ్ఛం అందజేశారు.



## ఆకతాయిలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు

**ఖమ్మం డిసెంబర్ 20:**

నిత్యం రద్దీగా వుండే పాత ఆర్టీసీ బస్టాండ్‌లో పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు- చేసినట్లు- ఖమ్మం టౌన్ ఏసీపీ హరికృష్ణ తెలిపారు. నగరంలోని పాత బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన పోలీస్ అవుట్ పోస్ట్‌ను బుధవారం ఏసీపీ హరికృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ మద్యం మత్తులో ఆకతాయిలు వాగ్వివాదాలు, భౌతిక దాడుల వరకూ వెళుతున్నట్లు ఆసాంఘిక కార్యకాలపాలు జరుపుతున్నట్లు- ఫిర్యాదు వస్తున్నటు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే ఉపేక్షించేది లేదని నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతిరోజూ వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు బస్సుల కోసం వేచి వుండే ప్రయాణికులను ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ గస్తీ ముమ్మరం చేసినట్లు- తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్‌లో నిరంతరం పోలీస్ పహారా ఉంటు-ందని!ప్రయాణికులకు అవసరమైన సహాయసహకారం అందిస్తామని... ఎలాంటి ఆందోళన చెందవద్దని ఏసీపీ పేర్కొన్నారు. ముఖ్యంగా పండుగల వేళ దొంగల కదలికలు లేకుండా ముందస్తుగానే బస్టాండ్ పరిసరాలలో పోలీసుల పర్యవేక్షణ వుంటు-ందని, ప్రయాణికులను అప్రమత్తం చేస్తూ పోలీస్ పెట్రోలింగ్ చేస్తున్నట్లు- తెలిపారు. కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ స్వామి పాల్గొన్నారు.

## భవిష్యత్తు కార్యాచరణపై బీఎస్పీ కార్యకర్తల సమావేశం

**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 20 అక్షరం న్యూస్**



బహుజన్ సమాజ్ పార్టీ భవిష్యత్తు కార్యచరణకై క్యాడర్ మీటింగ్ పెద్దపల్లి జిల్లా నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ దాసరి ఉష పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ఉష మాటాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో నూటికి నూరు శాతం బహుజన్ సమాజ్ పార్టీ తరుపున ప్రతి గ్రామంలో పోటీ చేయడమే కాకుండా ప్రభుత్వ వైపాల్యాలను ఎప్పటికప్పుడు ఎండ గడుతుందని నిరంతరం ప్రజల పక్షాన బీఎస్పీ పార్టీ పోరాడుతుందని దాసరి ఉష తెలిపారు రాబోయే రోజుల్లో పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గొట్టే రాజు పెద్దపల్లి జడ్పీటీసీ బండారి రామ్మూర్తి పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జి దుర్గయ్య అసెంబ్లీ జనరల్ సెక్రటరీ సతురి అనిల్ కౌన్సిలర్ సభిర్ ఖాన్ మాజీ కౌన్సిలర్ మర్రిపల్లి సతీష్ అసెంబ్లీ మహిళా కో కన్వినర్ అఖిల పట్టణ మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి సెమినార్ కి ఎంపికైన పోగు అశోక్



**కొడకండ్ల,డిసెంబర్20(అక్షరం న్యూస్):**
కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు పోగు అశోక్ రాష్ట్రస్థాయి గణిత సెమినార్ కు సెలెక్ట్ కాబడినారు.ప్రపంచ గణితవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవాన్ని డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటాము.దీనిని పురస్కరించుకొని రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ సంస్థ హైదరాబాదు వారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయుల నుండి పరిశోధన పత్రాలను ఆహ్వానించగా ఇందులో మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు పోగు అశోక్ ఎంపిక కావడం విశేషం. ఈనెల 22వ తేదీన ఎస్సీఈఆర్టీ హైదరాబాదులో తన యొక్క సెమినార్ పేపర్ ను ప్రజెంట్ చేయనున్నారు.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన ఉపాధ్యాయుడు పోగు అశోక్ ను స్థానిక సర్పంచ్,పద్మశాలి సంఘ అధ్యక్ష,కార్యదర్శులు మరియు స్థానిక ఉపాధ్యాయులు అభినందించారు.అశోక్ ప్రస్తుతం వరంగల్లో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో భగవద్గీత పఠన పోటీలు



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 20 అక్షరం న్యూస్**
తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్, పెద్దపల్లి జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గీతా జయంతి మహోత్సవములు - 2023 లో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో ఈ రోజు శ్రీమద్భగవద్గీతా కంఠస్థ (పఠన) పోటీలలో 3 వ అధ్యాయం కర్మ యోగము అనే అంశంలో నిర్వహించారు. ఈ పోటీలలో సుమారుగా 60 మందికి పైగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పలు భగవద్గీత శ్లోకాలను పఠించి వీక్షకులను భక్తి పారవశ్యంలో తరింపజేశారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ హిందూ ధర్మం పట్ల , భగవద్గీత పట్ల పిల్లలకు అవగాహన కల్పించి, వారితో శ్లోకాలను కంఠస్థం చేయించడం వలన పిల్లల్లో పఠనాసక్తి, జ్ఞాపశక్తిని పెంపొందించేలా తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్వహిస్తున్న ఈ పోటీలు అభినందనీయం అన్నారు. ఈ పోటీలలో జూనియర్ విభాగంలో కె. సాహల్య ప్రథమ, ఆర్. దివిజ ద్వితీయ, కె. సహల తృతీయ బహుమతి మరియు సీనియర్ విభాగంలో కె . సహస్ర ప్రథమ, పి. అభిరామ్ ద్వితీయ, జి. సాయి దుర్గ హర్షిని తృతీయ బహుమతి మరియు ఎన్. హాస్య , కె. సిరి లు ప్రత్యేక బహుమతులు సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, టిటిడి ప్రోగ్రామ్ అసిస్టెంట్ రాంరెడ్డి కృష్ణమూర్తి, టిటిడి ధర్మాచార్యులు నరెడ్ల సదయ్య, రామ్మోహన్ రావు, అంజలి పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవనం పనులను పరిశీలించిన ఏఈ



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 20 అక్షరం న్యూస్:**
మండలంలోని లొంక కేసారం గ్రామంలో సర్పంచ్ ఎండి మంజూరు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనాన్ని స్లాబు వేసిన సందర్భంగా బుధవారం రోజు ఏఈ రవికుమార్ పరిశీలించారు.వారి వెంట సర్పంచ్ ఎండి. మంజూర్,ఉప సర్పంచ్ ఓదెలు మరియు వార్డు సభ్యులు ఉన్నారు.

## స్టేడియంలో 30 ఏళ్ల దారి మూసి వేశారు

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 20 అక్షరం న్యూస్:**
సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియం లోకి వెళ్లే రహదారి గేటును సింగరేణి యాజమాన్యం మూసివేసింది. స్టేడియంలో స్టేజి వెనుక వైపు,రాంనగర్ నుండి వచ్చే రహదారికి మధ్యలో చిన్న గేటు ఉంది. ఈ గేటును 30 ఏళ్ల క్రితం స్టేడియం నిర్మించినప్పుడు ఏర్పాటు చేశారు. మంగళవారం రోజు సింగరేణి అధికారుల ఆదేశాలతో ఈ గేటుకు అడ్డంగా ప్రహరీ గోడనానుకుని గోడ నిర్మించారు. గేటు మూసి వేయడంతో ప్రతిరోజు క్రీడలకు వాకింగ్ కు వచ్చేవారికి,రాం నగర వాసులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. తక్షణమే గేటును తెరవాలని స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, ఎంపీటీసీ ధర్మల రాజసంపత్, ఉపసర్పంచ్ దుబ్బాక సత్యరెడ్డి,స్థానిక వార్డు సభ్యులు చిట్టవేన స్వప్న తిరుపతి, కుంట సదాలక్ష్మి, గెల్లు చామంతి కృష్ణా, బోడ పద్మ తదితరులు అర్జీ-3 జీఎం సుధాకర్ రావు ను కోరుతున్నారు.



# తెలంగాణ కోసం నా భర్త ఉద్యోగాన్ని వదులుకున్నారు

**- కెసిఆర్ ప్రభుత్వం నమ్మించి మోసం చేసింది**
**-కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గౌరవించి తిరిగి ఉద్యోగం ఇస్తుందని నమ్మకం కలిగింది**
**-రేవంత్ అన్నకు మాజీ పోలీస్ భార్య విన్నపం**



**జ్యోతి నగర్ డిసెంబర్ 25 జిల్లా అక్షరం న్యూస్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నకు నమస్కారములతో...

అన్న...
మీరు ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ ప్రజలకు ఒక నమ్మకం ఏర్పడింది. ఆనాడు స్వరాష్ట్రం కోసం సాగిన ఉద్యమంలో సమిధలైన ఎంతోమందికి మీ రాకతో ఊపిరి అందుతుంది. అందులో ఒకరైన నా భర్త దేవి లక్ష్మీనరసయ్య. 1992 లో ఎంతో కష్టపడి ఇష్టపడి పోలీస్ ఉద్యోగంలో చేరిన నా భర్త 2012లో తెలంగాణ రాష్ట్రం కోసం జరుగుతున్న ఉద్యమ నేపథ్యంలో. ఆంధ్ర వలస పాలకుల పెత్తనం చూడలేక ఆత్మ అభిమానం చంపుకొని ఉద్యోగం చేయలేక... తనకు ఇష్టమైన పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సైతం తృణప్రాయంగా వదులుకున్నాడు. నేను సైతం తెలంగాణ సాధన ఉద్యమంలో పాల్గొని తెలంగాణ సాధించేదాకా పోరాటం చేశాడు.. తెలంగాణ సాకారమయ్యాక కేసీఆర్ ప్రభుత్వం మళ్లీ ఉద్యోగం ఇస్తుందన్న ఆశతో ఎన్నోసార్లు వినతి పత్రాలు పంపిన వాటికి రిప్లై లేదు. ఆయనను కలిసి విన్నవించు కుందామంటే దొరల గడీల కోటకు 9 ఏళ్లలో వెళ్లే అవకాశం ఏ రాలేదు. కానీ మీరు వచ్చాక నియంత కెసిఆర్ దొర గడీల కోటలను బద్దలు కొట్టి మాలాంటి సామాన్య ప్రజలు రావడానికి ప్రజా దర్బార్ ఏర్పాటు చేయగా మీ ప్రజా దర్బార్ ద్వారా దరఖాస్తు చేసుకున్నాం. తన కూతురు ఖాళీగా ఉంటే చూడలేని ఆయన పెద్ద మనసు చేసుకొని ఎమ్మెల్సీ నౌకరి ఇచ్చిండు. మరి తెలంగాణ కోసం ఉద్యోగాలను వదులుకొని ఖాళీగా ఉన్న ఎంతోమంది ఉద్యమకారుల కు ఏమి చేసిండు... నమ్మించి మోసం చేసిండు.

**దొరల పాలనను అంతం చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ అన్న... మీకు హాట్సాఫ్..**
మీరు సీఎం అయ్యాక నాడు డి.ఎస్.పి ఉద్యోగానికి రాజీనామా చేసిన నళిని గారి విషయంలో మీ స్పందనకు నా నా సెల్యూట్ .. ఆ అక్కకు మళ్ళీ ఉద్యోగం ఇవ్వడంలో మీ స్పందన మీ మానవీయ కోణం.

అలాగే యశోద హాస్పిటల్ లో మాజీ ముఖ్యమంత్రిని చూడడానికి వెళ్లి ఒక అక్క పిలిస్తే సినిమా హీరోలాగా వెళ్లి సాయం చేసిన మీ యొక్క. గొప్ప హృదయం.. నాడు ఉద్యమం కోసం అన్ని వదులుకున్న ఎంతో మంది ఉద్యమకారులకు ఊపిరి అందించినంత భరోసా కలిగింది.. నా భర్త విషయంలో కూడా మీరు మానవతా దృక్పథంతో స్పందించి. మా కుటుంబానికి రక్షకుడు ఒక దేవుడు అవుతావని ప్రగాఢమైన నమ్మకం విశ్వాసం కలిగింది. మళ్లీ ఉద్యోగం ఇప్పించి... మీ గౌరవం ను మరింత నిలబెట్టుకుంటారని కొండంత ఆశతో... నా బాధ, ఆవేదన ను ఈ అక్షర రూపంలో...
మీ సోదరి..దేవి స్రవంతి...

# నిబంధనలను పాటించని "చౌక ధరల దుకాణం"..!

**ఇష్టారీతిన షాపుల నిర్వహణ..?**
**పట్టించుకోని రెవెన్యూ అధికారులు**







**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 20 (అక్షరం న్యూస్):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రత్నగిరి గ్రామంలోని చౌక ధరల దుకాణానికి ఎలాంటి ప్రామాణిక సూచికలు లేకుండా నడుపుతుండటం పట్ల సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రత్నగిరి గ్రామంలో నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న చౌక ధరల దుకాణం పై రెవెన్యూ అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదు. సంబంధిత డీలర్ తన ఇంటి వద్దనే చౌక ధరల దుకాణాన్ని ఏర్పాటు చేసుకొని ఎలాంటి సూచిక బోర్డులు, ధరల పట్టిక, ఫిర్యాదుల బాక్స్ లేకుండానే దుకాణాన్ని నడుపుతున్నాడు. దీంతో మండలంలోని చౌక ధరల దుకాణం పై రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ కరువైందని అర్థం చేసుకోవచ్చు. కనీసం డీలర్ల పై వచ్చే ఫిర్యాదులపై రెవెన్యూ అధికారులు స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం పలు అనుమానాలకు తావుతీస్తుంది. ప్రతినెల మండలంలో నిర్వహించే మండల స్థాయి రేషన్ డీలర్ల సమావేశంలో ఏం చర్చించుకుంటున్నారో అంతు చిక్కడం లేదు. ఈ నెల 9 వ తేదీన వచ్చిన రేషన్ బియ్యం ఇప్పటివరకు పూర్తిస్థాయిలో వినియోగదారులకు సరఫరా చేయలేదంటే రేషన్ డీలర్ల పనితీరు ఏ విధంగా ఉందో తెలుస్తుంది. ఇదే విధంగా మండలంలోని ముల్కనూర్ గ్రామంలో ఒకే డీలర్ రెండు నుండి మూడు షాపులను నడుపుతుండడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఇదంతా రెవిన్యూ అధికారులకు తెలిసే జరుగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వినియోగదారులకు బియ్యానికి బదులు డీలర్లు డబ్బులు ఇస్తున్నారనే ఆరోపణలు సైతం వెల్లువెత్తుతున్నాయి. ఇకనైనా రెవెన్యూ అధికారులు నిద్రావస్థ మాని, నిబంధనలు పాటించని రేషన్ డీలర్ల పై చర్యలు తీసుకోవాలని, మండల స్థాయిలో ఉన్న చౌక ధరల దుకాణాలపై ఓ కన్నీటి ఉంచాల్సిన బాధ్యత ఉందని ప్రజలు కోరుతున్నారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో విద్యార్థులకు భగవద్గీత పఠన పోటీలు

**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 20 అక్షరం న్యూస్**
తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ పెద్దపల్లి జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గీతా జయంతి మహోత్సవములు 2023 లో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో బుధవారం రోజున శ్రీమద్భగవద్గీతా కంఠస్థ పఠన పోటీలలో 3వ అధ్యాయం కర్మ యోగము అనే అంశంలో పోటీలు నిర్వహించారు ఈ పోటీలలో సుమారుగా 60 మందికి పైగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పలు భగవద్గీత శ్లోకాలను పఠించి వీక్షకులను భక్తి పారవశ్యంలో తరింపజేశారు ఈసందర్భంగా గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ హిందూ ధర్మం పట్ల భగవద్గీత పట్ల పిల్లలకు అవగాహన కల్పించి వారితో శ్లోకాలను కంఠస్థం చేయించడం వలన పిల్లల్లో పఠనాసక్తి జ్ఞాపశక్తిని పెంపొందించేలా తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్వహిస్తున్న ఈ పోటీలు అభినందనీయం అన్నారు ఈ పోటీలలో జూనియర్ విభాగంలో కె.సాహల్య ప్రథమ ఆర్.దివిజ ద్వితీయ కె.సహల తృతీయ బహుమతి మరియు సీనియర్ విభాగంలో కె.సహస్ర ప్రథమ పి.అభిరామ్ ద్వితీయ జి.సాయి దుర్గ హర్షిని తృతీయ బహుమతి మరియు ఎన్.హాస్య కె.సిరి లు ప్రత్యేక బహుమతులు సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ విజయ్ టిటిడి ప్రోగ్రామ్



అసిస్టెంట్ రాంరెడ్డి కృష్ణమూర్తి టిటిడి ధర్మాచార్యులు నరెడ్ల సదయ్య రామ్మోహన్ రావు అంజలి పాల్గొన్నారు

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

**పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 20 అక్షరం న్యూస్**
పెద్దపల్లి మండలం అప్పన్నపేట పాఠశాలలో బదిలీ వెళ్ళిన ప్రధానోపాధ్యాయులు హనుమంతు మంజుల మరియు రహస్ సుల్తానాకి ఆత్మీయ వీడ్కోలు బుధవారం సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి డి సురేందర్ అప్పన్నపేట గ్రామపంచాయతీ సర్పంచ్ చీకటి స్వరూప మండల నోడల్ ఆఫీసర్ ఆగయ్య కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు మరియు అప్పన్నపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు షర్టు పురుషోత్తం గారు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా జడ్.పి.హెచ్.ఎస్ అప్పన్నపేట ప్రధానోపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం గారు మాట్లాడుతూ ఈ పాఠశాలలో వీరి సేవలు మరువలేని అని కొనియాడుతూ వారిని ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిఆర్పి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ పర్యావరణ గృహాల ఎంపిక



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 20 అక్షరం న్యూస్:**
సింగరేణి దినోత్సవ వేడుకలను పురస్కరించకుని బుధ వారము సెంటినరీ కాలనీ,8వ, కాలనీ లోని ఉత్తమ పర్యావరణ గృహాల ఎంపిక కోసం కమిటీ కన్వీనర్,ఆర్జీ3 ఎస్ ఓ టు జిఎం జీ. రఘుపతి, ఇతర కమిటీ సభ్యులు కాలనీల లోని సుమారు 15 మంది గృహాల వారు తమ పేర్లను పర్యావరణ గృహాల ఎంపిక కోసం నమోదు చేసుకోగా అట్టి ఇండ్లను( క్వార్టర్స్) సందర్శించి, వివిధ రకాల పూల మొక్కలతో ఇంటి ఆవరణలో పూర్తిగా శుభ్రంగా ఉన్న గృహాలను, విద్యుత్తు ను పొదుపు గా వాడటం, నీటి నీ సద్వినియోగం చేసుకోనే మొదలగు అంశాలను కమిటీ పరిశీలించారు. వీటిలో ఉత్తమ గృహాలుగా ఎంపిక చేసిన వారికి ఈనెల 23న సింగరేణి దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేస్తామని కన్వీనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ అధికారి కిషన్, డీ వై పీ ఎం లు కే.మారుతి,వి. సునీల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ లో వైజ్ఞానిక ప్రపంచం..ఇన్స్పైర్‌ను ప్రారంభించిన డీఈవో సోమశేఖర్ శర్మ.

**విద్యార్థులను విజ్ఞాన పరంగా నిత్యం ప్రేరణ చేయాలి... డీఈవో సోమశేఖర్ శర్మ.**
**అణువు నుంచి అంతరిక్షం దాకా 200కు పైగా నమూనాల ప్రదర్శన...**
**ఇన్స్పైర్ ను పర్యవేక్షించిన కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య , డైరెక్టర్ సుకన్య..**









**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 20 (అక్షరంన్యూస్)**

ఖమ్మం స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో బుధవారం ఇన్స్పైర్ ఎక్స్పోలో వైజ్ఞానిక ప్రపంచం ఆవిష్కృతమైంది. అణువు నుంచి అంతరిక్షం దాకా విద్యార్థుల సృజనకు దర్పణం పడుతూ 200 కు పైగా సైన్స్ నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ ఇన్స్పైర్ ఎక్స్పో ను జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ ప్రారంభించారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో డీఈఓ సోమశేఖర్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులను విజ్ఞాన పరంగా నిత్యం ప్రేరణ కల్పించాలని కోరారు. పాఠశాలలో చదివిన అంశాలను ప్రయోగాత్మకంగా ప్రదర్శించడం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికితీసినట్లు అవుతుందన్నారు. చిన్నతనం నుంచే విద్యార్థులను విజ్ఞాన పోటీ ప్రపంచంలో ముందుండేలా తీర్చిదిద్దాలని కోరారు.ఈ ఇన్స్పైర్లో చిన్నారులు వివిధ అంశాలపై ప్రదర్శించిన నమూనాలు వారి ప్రతిభకు దర్పణం పడుతున్నాయన్నారు. స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు సైన్స్ నమూనాల గురించి అనర్గళంగా ఆంగ్లంలో వివరించడం పాఠశాల ఉత్తమ విద్యా విధానాన్ని తెలియజేస్తుందని వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రతి సంవత్సరం ఇన్స్పైర్ సైన్స్ ఎక్స్పోను నిర్వహిస్తూ విద్యార్థుల సృజనను వెలికితీస్తున్నామని తెలిపారు. చదువుతోపాటు క్రీడా, సాంస్కృతిక , ఒలంపియాడ్ లు, సైన్స్ ఎక్స్పో, స్కూల్ డే లు , పిక్నిక్ ల నిర్వహణ, పర్వదినాలు, మహనీయుల ఉత్సవాలు నిర్వహించడం తదితర విభాగాలలో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీవో నరుకుల శ్రీనివాస్, పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ ఇన్స్పైర్లో లో గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బలాజికల్ సైన్స్, అంతరిక్ష యానం, తదితర విభాగాలలో 200కు పైగా ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. స్మార్ట్ విలేజ్, గగన్ యానం, సోలార్ ఎనర్జీ, నీటి పారుదల వ్యవస్థ, కాలుష్య నివారణ, బయో సైన్స్, మానవ శరీరం, గుండె చప్పుడు, జీర్ణ వ్యవస్థ, ట్రాఫిక్ రైన్ వాటర్ హార్వెస్టింగ్, ట్రాఫిక్ సాటిలైట్ కమ్యూనికేషన్, వ్యవసాయ పరికరాలు, మార్కెటింగ్ వ్యవస్థ, ఫుడ్ జోన్ కోర్ట్, తదితర ఎగ్జిబిట్స్ ప్రత్యేకతను సంతరించుకున్నాయి.

# స్టార్టప్‌ల రక్షణకు తీసుకున్న చర్యలేమిటీ ?

**స్టార్టప్ లకు ఇస్తున్న ప్రోత్సహాలేమిటీ ?**
**లోక్ సభలో కేంద్ర ప్రభుత్వాన్ని లికితపూర్వకంగా ప్రశ్నించిన ఎంపీ నామ నాగేశ్వరరావు**



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 20 (అక్షరంన్యూస్)**

దేశంలో చాలా స్టార్టప్‌లు వివిధ కారణాల వల్ల సరిగా నిలదొక్కుకోలేకపోతున్నాయనేది వాస్తవమేనా? అలా అయితే అందుకు గల కారణాలను సవివరంగా రాష్ట్రాల వారీగా తెలియజేయాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎంపీ నామ నాగేశ్వరరావు లోక్ సభలో బుధవారం స్టార్టప్ లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వాన్ని లికిత పూర్వకంగా ప్రశ్నించారు. గత ఐదేళ్లలో రాష్ట్రాలు, యూటీల వారీగా దేశవ్యాప్తంగా పనిచేస్తున్న , మూసివేయబడిన, గుర్తింపు పొందిన స్టార్టప్‌ల వివరాలు వెల్లడించాలని నామ కోరారు.వివిధ రకాల ఒత్తిడిలో కొట్టుమిట్టాడుతున్న స్టార్టప్‌లను రక్షించడానికి కేంద్ర ప్రభుత్వం ఏమైనా చర్యలు చేపట్టిందా ? అని నిలదీశారు.చాలా కారణాలు వల్ల నేడు దేశంలో ఇబ్బడిముబ్బడిగా ప్రారంభమైన స్టార్టప్ లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తుందని, సమస్యలు నుంచి వాటిని గట్టెక్కించి, ఆదుకునేందుకు ప్రభుత్వం వద్ద ఉన్న ప్రణాళిక ఏమిటో వెల్లడించాలని నామ కేంద్రాన్ని నిలదీశారు. అసలు దేశంలో ఎన్ని స్టార్టప్ ఉన్నాయని ప్రశ్నించారు.ప్రస్తుతం వాటి పరిస్థితిని సభముందుంచాలని అన్నారు. ఈ విషయమై కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖా మంత్రి సోమ్ పర్కాష్ సమాధానం ఇస్తూ దేశంలో ఇన్నోవేషన్ ల బలోపేతం, స్టార్టప్ ల ప్రోత్సాహం ,వాటి పెట్టుబడులను ప్రోత్సహించడం కోసం బలమైన పర్యావరణ వ్యవస్థను నెలకొల్పాలనే లక్ష్యంతో జనవరి 16, 2016లో స్టార్టప్ ఇండియా ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. 2016లో 300కి పైగా ఉన్న స్టార్టప్ లు నేడు 1,14,902కి చేరుకున్నాయని చెప్పారు. దేశంలో గుర్తింపు పొందిన స్టార్టప్ లు 26, 360 దాకా ఉన్నాయని తెలిపారు. 2018లో తెలంగాణా లో గుర్తింపు పొందిన స్టార్టప్ లు 446 ఉంటే నేడు వాటి సంఖ్య 1792 దాకా ఉందన్నారు. ఇవి అత్యధికంగా మహారాష్ట్ర, కర్ణాటక, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, గుజరాత్, తమిళనాడు లో ఉన్నాయన్నారు. ఎస్ఐఎస్ఎఫ్ఎస్, ఎఫ్ఎఫ్ఎస్, సి.జి.ఎస్ఎస్ తదితర పథకాల ద్వారా వాటిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. జాతీయ స్థాయిలో ఒక సలహా మండలిని కూడా ఏర్పాటు చేసి, స్టార్టప్ లను మరింత బలోపేతం చేస్తున్నామని చెప్పుకొచ్చారు.వివిధ పథకాలు ద్వారా నూతన పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తున్నామని కేంద్ర మంత్రి తెలిపారు.ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తో శక్తివంతమైన స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను రూపొందించామన్నారు. సులభతరమైన వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఇందుకోసం వివిధ సంస్కరణలను అమలు చేస్తున్నామని కేంద్ర మంత్రి తెలిపారు.

## సెకండరీ గ్రేడ్ టీచర్ కోట శ్రీనివాస్ సస్పెన్షన్

**జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి**

**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ – 20 అక్షరం న్యూస్**

సెకండరీ గ్రేడ్ టీచర్ కోట శ్రీనివాస్ ను సస్పెండ్ చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం మండలం నరసాలపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న కోట శ్రీనివాస్ విధులకు హాజరుకాకుండా వేరే ప్రైవేట్ వ్యక్తిని నియమించి పాఠశాలకు గైర్హాజరు అయినట్లు గుర్తించామని అన్నారు.రామగుండం మండల విద్యాశాఖ అధికారి ఇచ్చిన రిపోర్టు ప్రకారం సెకండరీ గ్రేడ్ టీచర్ కోట శ్రీనివాస్ ను సస్పెండ్ చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎన్‌టిపిసి అయ్యప్ప దేవాలయంలో అన్నదానం

**జ్యోతినగర్ డిసెంబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:**

ఎన్ టి పి సి (పి టి ఎస్) హరి హర దేవాలయ ప్రాంగణం లోని అయ్యప్ప దేవాలయం లో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత కొన్నిరోజులుగా జరుగుతున్న అన్నదానంలో ఈ రోజు బిక్ష దాత గురుస్వామి నందం నాగవర్ధన్ రావు అని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ్యుడు జనగామ తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ వామన శర్మ గారు, ఆలయ ఇంఛార్జి సంపత్ రావు, గురుస్వాములు చిప్ప కృష్ణ, చెంద్రారెడ్డి, సాంబయ్య,స్వాములు నస్పూర్ రాజేశం, రవి, విజయ్ రాయ్ ,కన్నె స్వాములు మోహిత్, హేమంత్ సాయి మరియు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి లో గణిత సెమినార్ ఎంపికైన ఆకెనపల్లి శివజ్యోతి



SCERT హైదరాబాద్ వారు ప్రతీ ఏటా గణిత దినోత్సవం సందర్భంగా నిర్వహించే రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక సదస్సుకు "నిత్యజీవితంలో గణితం యొక్క ఆవశ్యకతను పిల్లలకి ఏ విధంగా బోధించాలి " అనే అంశం పై జ్యోతి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్' మరియు భరోసా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు కరీంనగర కు చెందిన శ్రీమతి అక్కెనపల్లి శివజ్యోతి , సమర్పించిన పరిశోధన పత్రం రాష్ట్ర స్థాయికి ఎంపికైనదిలి .ఈనెల22 వ తారీకున SCERT గణిత ఆడిటోరియం, హైదరాబాద్ లో నిర్వహించబోయే గణిత సదస్సులో వీరు "నిత్యజీవితంలో గణితం యొక్క ఆవశ్యకత " అనే అంశంపై తన పరిశోధనా పత్రాన్ని సమర్పించనున్నారురాష్ట్ర స్థాయికి సదస్సుకు మూడవసారి ఎంపికైనందుకు శివజ్యోతి గారిని ఆకెనపల్లి నాగరాజు గారు, వైశ్య నాయకులు, భరోసా స్వచ్ఛంద సంస్థ సభ్యులు అభినందించారు

## ఓయూలో డాక్టర్ లోకేష్ యాదవ్‌కు విద్యార్థి నేతల శుభాకాంక్షలు

**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 20 (అక్షరంన్యూస్)**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు, ఓయూ జె ఏ సీ అధ్యక్షులు,తెలంగాణా కాంగ్రెస్ పార్టీలో గడిచిన 20 సంవత్సరాలలో ఎన్ ఎస్ యుఐ విద్యార్థి దశ నుండి రాష్ట్ర అధికార ప్రతినిధి(ప్రచార కమిటీ %డ% స్ట్రాటజీ కమిటీ మెంబర్, టిపిసిసి ఎగ్జిక్యూటివ్ మెంబర్ )వరకు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటూ అంచెలంచెలుగా ఎదుగుతూనేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలోకీలక పాత్ర పోషించిన అన్న డాక్టర్ లోకేష్ యాదవ్ కి ఓయూ విద్యార్థి నేతలు ఆర్ట్స్ కళాశాల వద్ద సన్మానించారు.



## 3 వేల క్రిస్మస్ గిఫ్ట్ ప్యాకెట్లు పంపిణీకి సిద్ధం

**జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్.**
**ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 1000 గిఫ్ట్ ప్యాకెట్లు నిరుపేద క్రైస్తవ కుటుంబాలకు పంపిణీ**



**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ –20 అక్షరం న్యూస్**

క్రిస్మస్ పండుగ సందర్భంగా నిరుపేద క్రైస్తవులకు పంపిణీ చేసేందుకు 3 వేల గిఫ్ట్ ప్యాకెట్లు సిద్ధం చేశామని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రభుత్వం నుంచి పెద్దపల్లి జిల్లాకు మూడువేల గిఫ్ట్ ప్యాకెట్లు వచ్చాయని, జిల్లాలోని పెద్దపల్లి, మంథని, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం వారీగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 1000 గిఫ్ట్ ప్యాకెట్లను నిరుపేద క్రైస్తవులకు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. జిల్లా మంత్రి, స్థానిక శాసనసభ్యుల సమయం తీసుకుని సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారి, తహసిల్దార్, సి.సి.ఓ.సి. కమిటీ ద్వారా గిఫ్ట్ ప్యాకెట్లు పంపిణీ జరుగుతుందని మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ ఆ ప్రకటనలో తెలిపారు.

## జాతీయస్థాయి పోటీల్లోనూ రాణించాలి

**తెలంగాణ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీభాయి**
**జాతీయస్థాయి క్రీడాకారిణి జీడి హన్సీని అభినందించినమార్కెటింగ్ శాఖ యండి లక్ష్మీబాయి,**
**ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం వాలీబాల్ కోచ్ అక్బర్ అలీ**





**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 20 (అక్షరంన్యూస్)**

జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో బాగా రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని తెలంగాణ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీభాయి అన్నారు. జాతీయస్థాయి అండర్ 14 వాలీబాల్ పోటీలకు ఖమ్మం నగరంలోని వివిసి పాఠశాలకు చెందిన జీడి. హాన్సిని ఎన్నిక అయ్యింది. ఖమ్మం మార్కెట్ పర్యవేక్షణకు వచ్చిన మార్కెటింగ్ శాఖ యండి లక్ష్మీబాయిని అదే మార్కెట్ లో పనిచేస్తున్న జీడీ ఉపేందర్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన తన కూతురు హాన్సీనితో కలిశారు. ఈ సందర్భంగా లక్ష్మిబాయి హన్సీని అభినందించారు. అదేవిధంగా మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ వరంగల్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఖమ్మం మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి మల్లేశం, ఉద్యోగ సంఘం నాయకులు కిరణ్, నరేష్, వజీర్, ఆంజనేయులు పలువురు ఉద్యోగులు హన్సీని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 22వ తేది నుండి భువనేశ్వర్(ఒరిస్సా రాష్ట్రం)లో జాతీయస్థాయి వాలీబాల్ పోటీలు జరగనున్నాయి. ఖమ్మం నగరంలోని వివిసి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జీడి హన్సీని ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం వాలీబాల్ శిక్షణ కేంద్రంలోని కోచ్ అక్బర్ అలీ దగ్గర శిక్షణ తీసుకుంటుంది. కోచ్ అక్బర్ అలీ శిక్షణ వల్లనే నేను జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యానని విద్యార్థినీ హాన్సీని తెలిపింది. జాతీయస్థాయి పోటీలకు వెళు తున్న సందర్భంగా వివిసి పాఠశాల యాజమాన్యం, సిబ్బంది, పిఇటీలు హన్సీనిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## యస్.బి.ఐ.టి. కళాశాల సెక్రటరీకి ప్రతిష్టాత్మక ఎంటర్ప్రైజింగ్ ఎంటర్టైనర్ 2023 అవార్డు



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 20 (అక్షరంన్యూస్)**

ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రికి తమిళనాడు ప్రభుత్వం ఐ.సి.టి అకాడమీ వారు ప్రతిష్టాత్మక ఉత్తమ ఎంటర్ప్రైజింగ్ ఎంటర్టైనర్ అవార్డు 2022–23 సంవత్సరానికి గాను హైదరాబాదులో జరిగిన బ్రిడ్జ్ –2023 సదస్సులో ప్రధానం చేసారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళ వారం హైదరాబాదులో జరిగిన ఐ.సి.టి అకాడమీ 55వ ఎడిషన్ బ్రిడ్జ్ 2023 సదస్సులో "పరిశ్రమలు కళాశాల పరస్పర చర్యల ఒప్పందం" లో భాగంగా ఈ అవార్డును అందజేశారని ఆయన చేశారని తెలిపారు. పరిశ్రమలకు,కళాశాలలకు మధ్య సమన్వయాన్ని ఏర్పరిచేందుకు ఈ ఈవెంట్ ను నిర్వహించారని ఆయన తెలిపారు.అదే విదంగా కళాశాలలకు కావలసిన వనరుల ఏర్పాటులో తోడ్పాటు, విద్యార్థుల నియామకానికి కావలసిన లక్షణాలు, అవకాశాల కల్పనలో కూడా దీని ద్వారా తోడ్పాటునందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి వివిధ పరిశ్రమలకు చెందిన సి.ఇ.ఒలు, ప్రతినిధులు, వివిధ కళాశాలల శిక్షణా,నియామక అధికారులు, వివిధ కళాశాలల యాజమాన్యాలు హాజరయ్యారని తెలిపారు.దీనిలో భాగంగా వివిధ పరిశ్రమలతో తమ కళాశాల అధికారక ఒప్పందం కుదుర్చుకోవటం జరిగిందన్నారు. దీనివల్ల తమ కళాశాల విద్యార్థుల నైపుణ్యాలను మెరుగు పరచుకోవడంలో తోడ్పాటు, వాళ్ళ నియామకాలకు సంబంధించి వివిధ సాఫ్ట్వేర్ కంపెనీలతో సమన్వయం, ప్లేస్మెంట్ సాధించడంలో పురోగతికి దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.రాజ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ డా.కె. అమిత్ బింధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, డా.ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా.జె. రవీంద్రబాబు, డా.యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత తదితరులు పాల్గొన్నారు.

## మదురమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ



కరీంనగర్/సైదాపూర్,డిసెంబర్20(అక్షరం న్యూస్):బుధవారం హుజరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని వెన్నంపల్లి సోమారం లోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న 94 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడులను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ (రిటైర్డ్ టీచర్), ఇన్చార్జి ప్రిన్సిపాల్ మోహిద్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ పోరాట ఫలితం

చెత్త డంప్ యార్డ్ మరో చోటుకు తరలింపు.
సింగరేణి సంస్థకి చెందిన పది ఎకరాల స్థలాన్ని కేటాయించిన సింగరేణి యాజమాన్యంకు,
అర్జీ వన్ జీఎం కి ప్రత్యేక ధన్యవాదాలు.
చెత్త డంపింగ్ యార్డుని తరలించిన నగర పాలక సంస్థ
ప్రజా పోరాటాలు ఎప్పుటికి వృదా కావు..
మద్దెల దినేష్.





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 20/అక్షరం న్యూస్:**
గోదావరిఖనిలో గోదావరి నది దగ్గర గత కొన్ని నెలలు గా చెత్త డంపింగ్ యార్డ్ తరలింపునకు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ చేస్తున్న పోరాటం ఎట్టకేలకు ఫలించిందని, ఇందుకు కృషి చేసిన జిల్లా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ (లోకల్ బాడీస్),సింగరేణి ఆర్.జి-1 జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్,రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ నాగేశ్వర్ లకు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్,నాయకులు రేణి కుంట్ల నరేంద్ర,గడప శ్రీకాంత్,శ్రీనివాస్,కార్తిక్ లు అభినందనలు తెలిపారు. రామగుండం బల్దియాకు చెత్త డంపింగ్ యార్డు లేక 50 డివిజన్ల నుండి రోజూ సేకరించే సుమారు 115 కు పైగా మెట్రిక్ టన్నుల చెత్తను గోదావరి నది పరిసర సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద పారబోస్తున్నారని,అలా నిల్వచేసిన చెత్త కుళ్లిపోయి దుర్గంధం వెదజల్లడమే కాక అక్కడి చెత్త డంప్ యార్డ్ వల్ల ప్రజలకు అంటు వ్యాధులు ప్రబలడం,అక్కడున్న చెత్త గోదావరి నది జలాల్లో కలిసి నదిని కలుషితం చేయడం,మంచినీటి సరఫరా ప్రక్రియలో దీని ద్వారా మంచినీరు కలుషితం అయి నగర ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని విషయంలో గత కొన్ని రోజులుగా ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ చెత్త డంపింగ్ యార్డుని ఇక్కడి నుంచి వేరే చోటుకు తరలించాలని ప్రజల ప్రాణాలు కాపాడాలని. నిరంతరం పోరాటం చేయడం జరిగిందని,సింగరేణి, మున్సిపల్ అధికారులకు విన్నవించడం జర్గిందని దానికి వారు స్పందించడం హర్షణీయం అన్నారు.2024 ఫిబ్రవరిలో జరగనున్న సమ్మక్క సారలమ్మ జాతర గోదావరి వద్ద మినీ మేడారం జాతరగా జరగనున్న తరుణంలో లక్షల సంఖ్యలో ప్రజలు తమ మొక్కులను చెల్లించుకోవడానికి ఇక్కడకి వచ్చి బస చేస్తారు.ఈ సందర్భంలో చెత్త డంపింగ్ యార్డు వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవడమే కాక రోగాల బారిన పడే ప్రమాదం ఉందని పోరాటం ఉధృతం చేయడం జర్గిందన్నరు.

ఇందుకు సంబంధించి చెత్త డంపింగ్ తరలింపునకు పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,అదనపు కలెక్టర్ అరుణ శ్రీ,సింగరేణి ఆర్. జి.1 జి.ఎం,నగర పాలక సంస్థ కమిషనర్ సి.హెచ్ నాగేశ్వర్ లని కలిసి జరగుతున్న, జరగబోయే పరిణామాల గురించి వివరించి ప్రజలకి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పరిష్కారం కోరగా సానుకూలంగా స్పందించి వెంటనే యుద్ధ ప్రాతిపదికన డంపింగ్ యార్డుని తరలించి గోదావరి నది,ఆలయ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు ప్రారంభించి అభివృద్ధి కార్యక్రమాలు చేయడం శుభపరిణామం అన్నారు.ఇందుకు ప్రత్యేక చొరవ తీసుకున్న సింగరేణి యాజమాన్యం రామగిరి మండలం సుందిళ్ల గ్రామ శివారులో సింగరేణి సంస్థకి చెందిన దాదాపు అయిదు ఎకరాల భూమిని చెత్త డంపింగ్ యార్డు కోసం ఎంపిక చేసి నగర పాలక సంస్థ కి అప్పగించారని తెలిపారు.
అర్జీ వన్ జీఎం ఈ డంప్ యార్డ్ గురించి ఇక్కడి నుండి ఇతర చోట స్థలాన్ని కేటాయించడంలో పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి కేటాయించడం కొరకు కృషి చేయడం లో వారికి ప్రత్యేక ధన్యవాదాలు అని దినేష్ కృతజ్ఞతలు తెలిపారు.అయినప్పటికీ ఈ స్థలం సరిపో దని యాజమాన్యంకు కొరగ ఇంకాస్త స్థలం సింగరేణి యాజమాన్యం ఇవ్వాలని ప్రతిపాదించగా అనంతరం మరో 5 ఎకరాల స్థలాన్ని గోదావరి పరిసర ప్రాంతాల్లో ఇవ్వడానికి సింగరేణి యాజమాన్యం అంగీకరించడం ద్వారా మా ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ పోరాటానికి ఫలితం జరిగిందని ఇది ప్రజల విజయం అని మద్దెల దినేష్ ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## చదువుకుంటూ క్రీడల్లోనూ రాణిస్తే మానసిక ఉల్లాసం పెరుగుతుంది

**– అటవీ అభివృద్ధి సంస్థ జి.ఎం స్కైలాబ్**





**మంచిర్యాలబ్యూరో,డిసెంబరు20, (అక్షరం న్యూస్):**
పాఠశాల స్థాయి నుంచే విధ్యార్థినీ,విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని,తద్వారా మానసిక ఉల్లాసం చేకూరుతుందని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ(టి.ఎస్.ఎఫ్.డి.సి)హైదరాబాద్ జనరల్ మేనేజర్ జి.స్కైలాబ్ తెలిపారు.ఆ క్రమంలో చూస్తే..తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గంలో గల భీమారంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుతున్నా విద్యార్థులకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు.ఆ ప్రోగ్రాంకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ..అటవీ అభివృద్ధి సంస్థ ప్రతి సంవత్సరం ఆర్జించిన లాభాల నుంచి రెండు శాతం చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన కొన్ని పాఠశాలలు,వైద్యశాలలుకు అవసరమైన కనీస సామాగ్రి,సదుపాయాలను కల్పించేందుకు సామాజిక సేవ కింద ఆ కార్యక్రమాలు చేపడుతున్నామని స్పష్టం చేశారు.ఆ నేపథ్యంలోనే ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడుతూ అడవుల రక్షణకు పాటు పడాలని ఆయన కోరారు.ఆ కార్యక్రమంలో కాగజ్ నగర్ డివిజనల్ మేనేజర్ శ్రీశ్రావణి,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.విక్రమ్ కుమార్,మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ జి.సురేష్ కుమార్,పాఠశాల ఉపాధ్యాయులు,అటవీ అభివృద్ధి సంస్థ సిబ్బంది రాజేష్,శంకర్,సాయి కిరణ్,రాకేష్,షాహిద్,సాయి,తదితరులు పాల్గొన్నారు.

## గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలి

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్**



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 20 (అక్షరం న్యూస్):**
భీమదేవరపల్లి మండలంలోని ప్రభుత్వ భూముల్లో భూ పోరాటంలో భాగంగా గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండలంలోని సమ్మక్క గుట్ట వద్ద గత సంవత్సరం డిసెంబర్ లో వేసిన గుడిసెలను తొలగించి, చదును చేసుకొని హద్దులు ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 58, 59 ప్రకారం ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న స్థలాన్ని రెగ్యులరైజ్ చేయాలని కోరారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం లో భాగస్వామిగా ఉన్నామని, ప్రభుత్వంతో మాట్లాడి నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. నిరుపేదల తరఫున కృషి చేస్తున్న సిపిఐ పార్టీకి, కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చిందని తెలిపారు. ఈనెల 26న నిర్వహించబోయే సిపిఐ పార్టీ ఆవిర్భావ వేడుకలను గుడిసెలు వేసిన స్థలంలోనే నిర్వహించుకోనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మంచాల తిరుపతి, ఆదరి రమేష్,తిరుపతి, బాలరాజు, మౌనిక, మమత, గుడిసె వాసులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి గ్రంథాలయ ఆటోమేషన్ ఓరియంటేషన్



**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ డిసెంబర్ -20 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల, సిరిసిల్ల యందు ఆటోమేషన్ ఆఫ్ లైబ్రరీస్ అనే అంశం పైన వన్ డే ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ జి కృష్ణారెడ్డి , లైబ్రేరియన్ లైబ్రరీస్ ఆటోమేషన్ ప్రాముఖ్యత ను వివరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణలోని 22 గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలల లైబ్రేరియన్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె రజిని, వైస్ ప్రిన్సిపాల్ సుధాసిందు,
ఐక్యు ఏసి కో -ఆర్డినేటర్ రెహానా ఇప్పత్ ,కళాశాల గ్రంథపాలకురాలు వడ్లకొండ రజిత అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులకు ఘన సన్మానం

**సూర్యాపేట/ నేరేడుచర్ల/డిసెంబర్ 20 (అక్షరం న్యూస్):-**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్లలో గత 2018 జూలై నుండి పాఠశాలలో బుధవారం విశిష్ట సేవలు అందించి, ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతున్న తరుణంలో విద్యార్థుల సంఖ్యను పెంచడంలో పాఠశాల ఆవరణం, విద్యార్థుల నుంచి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి మంచి మన్నిక పొందిన ప్రధానోపాధ్యాయుల బదిలీలలో పెంచికల్ దిన్నే ఉన్నత పాఠశాలకు వెళ్లిన ఎల్ శ్రీనివాసరావు నీ, బదిలీపై దిర్శించర్ల ఉన్నత పాఠశాల నుండి పాఠశాలకు వచ్చిన ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ని పాఠశాల ఉపాధ్యాయని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా సన్మానించారు




# ఉత్సహంగా జిల్లా సబ్ జానియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్







**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 20 (అక్షరంన్యూస్)**
భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రుద్రంపూర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ లో నిర్వహించిన భద్రాద్రి కొత్తగుడెం జిల్లా సబ్ జానియర్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ ను ఈ ఉదయం జిల్లా యువజన క్రీడల అదికారి శ్రీ ఎం .పరంధామ రెడ్డి క్రీడా జండా ఊపి పోటీలను ప్రారంభించారు ,ఈ సందర్భముగా అయన మాట్లడుతూ జిల్లా లో 400 మీటర్ల సింథటిక్ ట్రక్ కు అను వై న స్తలాన్ని సేకరించి నిర్మణాని చేస్తామని తెలిపారు .ఈ పోటీలకు శ్రీ ఎండీ ,రజాక్ ,వైస్ ప్రెశిడెంట్ ,టీబిజిక్స్ యూనియన్ ఫల్గుని సింగరేణి తో మాట్లాడి ప్రొఫెసరు జయశంకర్ గ్రైండ్ ని అభివృద్ధి చేశామని తెలిపారు . జిల్లా నలుమూలలనుండి షుమారు 250 మంది బాలబాలికలు ఉత్సహంగా పల్గున్నారు అనంతరము జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభకు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కంచెర్ల చంద్ర శేఖర్రావు ముఖ్య అతిథి హాజరయి మాట్లడుతూ ఈ కార్మిక ప్రాంతం లో క్రీడల అభివృది కి క్రీడా మైదానాలు అవసరమని తద్వారా మంచి క్రీడాకారులు వెలుగు లొ కి వస్తారని అన్నారు .ఈ కార్యక్రమము లో మున్సిపల్ చెర్ పర్సన్ శ్రీమతి కాపు సీత లక్ష్మి మాట్లడుతూ ఆథ్లెట్లు సబ్ జానియర్ స్టయి నుండి క్రీడల లో మంచి కోచ్ ల తో సాధన చేయటం ద్వరా జాతీయ పోటిలలో పతకాలు సాదించాలని తెలిపారు ఈ సభకు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కోశాధికారి రాసపల్లి రాజెందర్ ప్రసాద అద్వర్యం వహించగా జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ బాద్యులు కాసిం హుసేన్ ,ఆదినారాయణ .
ఈ పోటిలు సాయంత్రము వరకు జరుగగా జిల్లా లో ని చిన్నారులు ఎంతో ఉత్సహంగా పాలున్నారు ఈ పోటీలను జిల్లా ఆథ్లెట్ కోచ్ లు పి .నాగేందర్ ,సనంద కోరి ,జన్ను గిరి ప్రసాద్ ,అక్బర్ ,సిందు పర్య వ్యాఖేన చేయ గా ,అథ్లెటిక్ ఫెడరేషన్ అబ్సర్వర్ శ్రీమతి బి .నాగమణి పాల్గున్న రు .ఈ పోటీలనుండి టీం ఎంపిక చేసి గుజరాత్ రాష్ట్రం లో జనవరి లో జగబోవు జాతీయ అంతర్జ జిల్లా ల అథ్లెటిక్ పోటీలకు పంపుతామని జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె .మహీధర్ తెలిపారు .

# ప్రమాదాల నివారణలో విసిబుల్ పోలీసింగ్ కీలకం

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**రాజన్న సిరిసిల్ల బ్యూరో/ డిసెంబర్- 20(అక్షరం న్యూస్):**



ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాల వద్ద "3'డి యనిమేటెడ్ పెట్రో కార్,బ్లూ కోల్ట్ కానిస్టేబుల్"తో ఉన్న స్టాచ్యూ ఏర్పాటు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ పాల్గొన్నారు. ప్రమాదాల నివారణకు,ఓవర్ స్పీడ్ నియాత్రణే లక్ష్యంగా జిల్లాలో ప్రధాన రహదారులపై, ప్రమాదాలు ఎక్కువ జరుగు జంక్షన్ల వద్ద విసిబుల్ పోలీసింగ్ లో భాగంగా "3'డి యనిమేటెడ్ పెట్రో కార్,బ్లూ కోల్ట్ కానిస్టేబుల్" తో కూడిన స్టాచ్యూలు ఏర్పాటు చేశారు . అందులో భాగంగా సిరిసిల్ల పట్టణంలోని రగుడు చౌరస్తా వద్ద పెట్రోకార్,బ్లూ కోల్ట్ సిబ్బందితో ఏర్పాటు చేసిన స్టాచ్యూని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రమాదాల నివారణకు ఇలాంటి స్టాచ్యూ లు మనం ఎక్కువ చూస్తుంటాం,ప్రమాదాలకు ముఖ్య కారణం ఓవర్ స్పీడ్ అని దీని నివారణకు మన జిల్లాలో కూడా ప్రమాదాల నివారణ, ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ నియంత్రణకు జిల్లాలో ఇలాంటి స్టాచ్యూ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని,సిరిసిల్ల పట్టణంలోని రగుడు చౌరస్తా వద్ద ఈ సంవత్సరం చాలావరకు ప్రమాదాలు జరగడం జరిగిందని అందువలన మొదటగా జిల్లాలో రగుడు వద్ద "3'డి యనిమేటెడ్ పెట్రో కార్,బ్లూ కోల్ట్ కానిస్టేబుల్" తో కూడిన స్టాచ్యూ ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనివలన ఓవర్ స్పీడ్ తో వచ్చే వారికి,మద్యం సేవించి వచ్చే వారికి దూరం నుండి ఈ స్టాచ్యు చూసి పోలీస్ ఉన్నారు అనే భావన కలిగి స్పీడ్ తగ్గించుకోవడం, రోడ్ భద్రత నియమాలు పాటించడం జరుగుతుంది అని తతద్వారా ప్రమాదాలు తగ్గించవచ్చు అని అన్నారు.రాత్రి సమయల్లో కూడా కనపడే విధంగా రేడియం స్టికర్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి ప్రమాదాల నివారణలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఎస్పీ వెంట అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచరి, సి.ఐ ఉపేందర్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరా స్టేషన్ఘన్పూర్‌ని రేవంత్ రెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తం.

## డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్

హన్మకొండ జిల్లా / స్టేషన్ ఘన్పూర్/ అక్షరం న్యూస్:
స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని స్టేషన్ఘన్పూర్ లోని సీనియర్ కాంగ్రెస్ ముఖ్య నాయకులను కలిసిన వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఇందిరా నాయకత్వం నియోజకవర్గ అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డి సహకారంతో ముందుకు వెళ్తారని స్టేషన్ ఘన్పూర్ కి కావలసిన సదుపాయాలని నెరవేరుస్తరని నాయకులు అందరూ కూడా కష్టపడి పనిచేయాలని అన్నాడు. ఇందిరాకి అందుబాటులో ఉండాలని ప్రజలకి ఏ సమస్యలు ఉన్నా కూడా తమ దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. స్థానిక ప్రజలకి రావలసిన పథకాలని ఇందిరా ప్రజలకు అందేలా చేస్తారని రామకృష్ణ అన్నాడు.
సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొందయ్యాతో తో చాల సేపు రామకృష్ణ ముచ్చటించాడు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి సంబంధించిన ముఖ్య నాయకులు శ్రీనివాస్ జిల్లా నాయకులు సాంబయ్య భాస్కర్ ప్రకాష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు





# వీరభద్రుడిపై చిన్న చూపు..!

- అటకెక్కిన కొత్తకొండ అభివృద్ధి ప్రతిపాదనలు
- దాతల సహకారంతోనే పనులు
- నెరవేరని గత ప్రభుత్వ హామీలు
- యేటా జనవరిలో బ్రహ్మోత్సవాలు
- ఉత్తర తెలంగాణలోనే అతిపెద్ద జాతర
- కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆశలు

**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 20 (అక్షరం న్యూస్):** కోరిన కోర్కెలు తీర్చే కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయ అభివృద్ధి ప్రతిపాదనలు అటకెక్కాయి. అందరి కోర్కెలు తీర్చే వీరభద్ర స్వామి దేవస్థానం పాలకుల చిన్నచూపుతో అభివృద్ధికి నోచుకోవటం లేదు. హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ గ్రామంలో వెలిసిన వీరభద్రస్వామి ఆలయం ఉత్తర తెలంగాణలోనే ప్రసిద్ధి గాంచింది. ఏటా జనవరి మాసంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జరిగే వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలకు లక్షలాది మంది భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తుంటారు. జిల్లా కేంద్రం నుంచి సుమారు 32 కిలోమీటర్ల దూరంలో ఈ ఆలయం ఉంది.


**ఆలయంపై గత ప్రభుత్వ చిన్న చూపు..**

కొత్తకొండ వీరన్న ను గత ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవు. గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో దేవాలయం అభివృద్ధి ఆశించిన మేరకు జరగలేదు. గత ప్రభుత్వ పాలకులు చెప్పిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చలేదని విమర్శలు ఉన్నాయి. గతంలో కొత్తకొండ వీరభద్రుడి సాక్షిగా గత ప్రభుత్వ పాలకులు అభివృద్ధి గురించి హామీ ఇచ్చినా ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు కాకపోవడంతో ఆలయ అభివృద్ధి కుంటుపడింది. ఆలయంలో అదనంగా నిర్మించాల్సిన గదులు, అద్దాలమేడ, కాలక్షేప మండపం, కల్యాణ మండపం తదితర అభివృద్ధి పనులకు దాతల సహాయ సహకారం తీసుకోవాల్సిన దుస్థితిలో ఉంది. ఆలయానికి వచ్చే ఆదాయం ఆలయ వ్యవహారాలకు మాత్రమే సరిపోతుంది. ఆలయానికి నిధులు కేటాయిస్తే భక్తులకు సౌకర్యాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను సైతం చేపట్టవచ్చు. గతంలో ఆలయ ప్రాకారంలో రేకుల షెడ్డు సైతం దాతలు సహకారంతోనే నిర్మించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముం దు పాదయాత్ర చేసిన సందర్భంలో కొత్తకొండ వీరన్నను దర్శించుకుని, అధికారంలోకి వచ్చిన తరువాత ఆలయ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, స్థానికంగా మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో ఆలయం అభివృద్ధి చెందుతుందని, స్థానికులు, భక్తులు ఆశాభావంతో ఉన్నారు.

**అభివృద్ధి శూన్యం...**

ప్రతీ ఏటా వీరభద్రుడి జాతరకు లక్షలాదిమంది భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఆలయం లో మాత్రం అభివృద్ధి జరగడం లేదు. ఎలాంటి ప్రణాళికలు రచించకుండా కేవలం జాతర ప్రారం భ సమయంలోనే పై పై మెరుగులు దిద్దడం సరికాదని భక్తులు విమర్శిస్తున్నారు. గత ప్రభుత్వం కొత్తకొండ లో కొండపైకి ఘాట్ రోడ్డు, ఆలయ పరిసరాల్లో పార్కులు నిర్మిస్తానని హామీ ఇచ్చి మరిచారు. ఆలయంలో త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉన్న దానిని పట్టించుకోవడం లేదు. ఆలయ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం, హుస్నాబాద్ ఎమ్మెల్యే, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక శ్రద్ధతో ప్రణాళికలు రచించి భక్తులకు సౌకర్యం, వసతి తదితర ఏర్పాట్లు పూర్తి చేయాలని భక్తులు కోరుతున్నారు.





**జాతరకు ఏర్పాట్లు చేస్తున్నాం..**



జనవరి మాసంలో ప్రారంభం కాబోయే జాతర ఏర్పాట్లు ఈనెల 17 నుంచే సంక్రాంతి నిలబెట్టడంతో ప్రారంభమయ్యాయి. మంత్రి పొన్నం ప్రభాకర్ సమయం తీసుకుని జాతరపై రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. గతేడాది వీరభద్ర స్వామి దేవస్థానం ఆదాయం రూ.1.96 కోట్లు సమకూరింది. ఈ సంవత్సరం అధిక మొత్తంలో ఆలయానికి ఆదాయం వచ్చేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తాం. దాతల సహకారంతో ఆలయంలో రూ.18 లక్షలతో రెండు షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణం చేపట్టాము. రూ.10 లక్షలతో భోజనశాల, రూ.4 లక్షలతో కుమ్మరి మండపం,రూ.10 లక్షలతో మండపంలో ఇత్తడి తొడుగు నిర్మాణం చేపట్టాము.

- పి.కిషన్ రావు, ఆలయ కార్య నిర్వహణ అధికారి

## జిల్లా ఫాస్ట్ ట్రాక్ పోక్సో కోర్టులో ఫుల్ టైం జ్యూడిషల్ ఆఫీసర్ ను నియమించాలి

- న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో జిల్లా న్యాయవాదుల ప్రదర్శన




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్ 20 /అక్షరం న్యూస్:** జిల్లా ఫాస్ట్ ట్రాక్ పోక్సో కోర్టులో ఫుల్ టైం జ్యూడిషల్ ఆఫీసర్ ను నియమించి, ఎస్సి, ఎస్టీ అట్రోసిటీస్, కన్స్యూమర్ కోర్టు ఏర్పాటు చేయాలి న్యాయవాద పరిషత్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూనిట్ డిమాండ్ చేస్తూ కోర్టు ఆవరణలో జిల్లా న్యాయవాదులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం జిల్లా యూనిట్ ప్రెసిడెంట్ అనుబ్రోలు రాంప్రసాద్ రావు మాట్లాడుతూ అత్యాచారం మరియు లైంగిక నేరాలకు వ్యతిరేకంగా పిల్లల రక్షణ కోసం ఫాస్ట్ ట్రాక్ సెషన్స్ కోర్ట్ ఏర్పాటు అయినప్పటికీ పూర్తి స్థాయి జ్యూడిషల్ ఆఫీసర్ నియమించలేదని , అదనపు భాధ్యతగా నిర్వహిస్తుండడం వలన కేసు పురోగతి ఆలస్యం అవుతోంది, తద్వారా భాదితులకు ఇబ్బంది జరుగుతుంది , అదేవిదంగా కొత్త జిల్లా ఏర్పాటు అయినప్పటికి జిల్లాకు ఎస్సి, ఎస్టీ అట్రసిటీస్, కన్స్యూమర్ కోర్టు ఏర్పాటు కాలేదని ఇవి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలొ న్యాయవాద పరిషత్ వైస్ ప్రెసిడెంట్ రాంచంద్రా రెడ్డి, జనరల్ సెక్రటరీ వేణు వాసు రావు, సెక్రటరీ విఠల్ పాతూరి, ట్రెజరర్ కోప్పడ మురళి, కొత్తగూడెం బార్ ఈసీ సభ్యులు రామారావు, న్యాయవాదులు అరికలా రవికుమార్, గురుమూర్తి, శివకుమార్, మధుకర్ రవితేజ, రమేష్ నాయక్, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 14ఏళ్లుగా ఉన్న తెలుగు ప్రజలు ఇబ్బందులు తొలిగాయి





**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ డిసెంబర్20 /అక్షరం న్యూస్:** మండల పరిధిలో 14ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల ప్రజలు పడిన ఇబ్బందులు తొలగిపోయాయని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పేర్కొన్నారు. అయిజ మండలం పులికల్లు సమీపంలో రూ. 42 కోట్లతో నిర్మించిన నాగలదిన్నె బ్రిడ్జి ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. తెలంగాణ, ఏపి, కర్ణాటక రాష్ట్రాల మధ్య దూరం తగ్గిందన్నారు. ఏపీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, కర్నూలు కలెక్టర్ సృజన పాల్గొన్నారు.

## సిపిఐ 99వ ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయాలి

- ఈ నేల 20 నుంచి 26 వరకు ఆ పార్టీ వేడుకలు




**మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,డిసెంబరు20, (అక్షరం న్యూస్):** ఈ నేల 20 నుంచి 26 వరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ యొక్క 99వ ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్,రామకృష్ణాపూర్ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ తెలిపారు.ఆ క్రమంలో చూస్తే..జిల్లా కేంద్రంలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల సిపిఐ పార్టీ కార్యాలయంలో బుధవారం ఆ పార్టీ పతకాన్ని రామడుగు లక్ష్మణ్ ఆవిష్కరించారు.దాంతో ఆ ఇద్దరు మాట్లాడుతూ ఈనెల 20 నుంచి 26 వరకు నిర్వహించే సిపిఐ 99 ఆవిర్భావ వేడుకల సందర్భంగా పట్టణ,మండల, గ్రామ స్థాయిలలో అరుణ పతాకలను ఎగురవేసి ఘనంగా నిర్వహించాలని తెలిపారు.కాన్పూర్లో ఆవిర్భవించినటువంటి ఆ పార్టీ ఆవిర్భవించినాడే దున్నే వారికి భూమి కావాలని సిపిఐ పార్టీ చెప్పడం జరిగిందని ఆ నాటి నుంచి నేటి వరకు బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కార్మిక కర్షకుల కోరకు ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే దక్కిందన్నారు.ఆ నేపథ్యంలోనే ఈనెల26వ తేదీన సాయంత్రం 5 గంటలకు మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రదర్శన సభ నిర్వహించడం జరుగుతుందని దానికి పార్టీ ప్రజాసంఘాలు కార్మికులు కర్షకులు మేధావులు అందరూ సకాలంలో హాజరై జయప్రదం చేయలని కోరారు.ఆ కార్యక్రమంలో సీపీఐ జల్లా సమితి సభ్యులు మిట్ట పెల్లి పౌలు,నక్క వెంకటస్వామి,వనం సత్యానారయణ,మహిళ సమాఖ్య పట్టణ కార్యదర్శి గాజుల మనక్క,డిహెచ్పిఎస్ నాయకులు మారపెల్లి రవి, అత్మకురి వెంకటేష్,ఏఐవైఎఫ్ నాయకులు ఈరవేని రవీందర్,మామిడాల సత్యం,సిపిఐ నాయకులు శటగోపం కిష్టయ్య,తొకల రాజన్న,బైర కోమురెల్ళి,కుక్క దేవానంద్,గాజుల రాయమల్లు,పొలవేని చందర్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందాలి

- లబ్ధిదారులను గుర్తించి అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ వికసిత్ భారత్ యాత్ర
- ఈ నెల 16 నుండి జనవరి 26వ తేదీ వరకు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జిల్లా ప్రభారి అధికారి : రవిష్ ప్రసాద్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.20 /అక్షరం న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దారిద్ర్య రేఖకు దిగువనున్న అట్టడుగు వర్గాల దరిచేరాలన్న లక్ష్యంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర చేపట్టినట్లు భారత ప్రభుత్వ డిప్యూటి సెక్రటరీ, జిల్లా ప్రభారి అధికారి రవిష్ ప్రసాద్ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయపు మిని సమావేశపు హాలులో రెవెన్యూ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు డా.పి.రాంబాబు, జి.మధుసూదన్ రాజులతో కలసి బ్యాంకు, వ్యవసాయ, ఉద్యాన, విద్యా, వైద్య, గిరిజన విద్యా, పంచాయతీ, మిషన్ భగీరథ, ఈడిఎం, మున్సిపల్ కమిషనర్లు తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవిష్ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందచేయాలని చెప్పారు. పథకాలు లబ్ధిదారుల చెంతకు తీసుకెళ్ళడమే కాకుండా, నూతనంగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు ఈ నెల 16 నుండి జనవరి 26 తేదీ వరకు "వికసిత్ భారత్ సంకల్ప యాత్ర" ద్వారా అవగాహన కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టినట్లు చెప్పారు. జిల్లాలోని 481 గ్రామ పంచాయతిలు, 4 మున్సిపాలిటీలల్లో వికసిత్ కార్యక్రమంపై ప్రచార కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాలు చేపెట్టాలని చెప్పారు. పేద ప్రజలకు పారిశుద్ధ్యం, ఆర్థిక సహాయం, ఎల్పీజీ కనెక్షన్లు, ఇండ్లు, ఆహార భద్రత, పౌష్టికాహారం, వైద్యం, విద్య ,స్వచ్ఛమైన తాగునీరు, నాణ్యమైన విద్య అందించడంలో భాగంగా అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇట్టి అర్హులైన లబ్ధిదారులకు చేరేలా అవగాహన కల్పించడంతో పాటు కొత్త లబ్ధిదారులను గుర్తించి అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ వికసిత్ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈఓ విద్యాలత, ఎల్డిఎం రామిరెడ్డి, విద్యాశాకాధికారి వెంకటేశ్వర చారి, జిల్లా వైద్యాది కారి డాక్టర్ శిరీష, వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఉద్యాన అధికారి జినుగు మరియన్న, మిషన భగీరథ ఈ ఈ తిరుమలేష్, మున్సిపల్ కమిషర్లు తదితరులు పాల్గొన్నారు.




## అవినీతి అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలి

- ట్రాన్స్ఫర్ చేస్తే ఒరిగేదేమీ లేదు బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ యెర్రా కామేష్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.20 /అక్షరం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అవినీతి అధికారులను ట్రాన్స్ఫర్లు చేసి చేతులు దులుపుకోకుండా వీరి హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బహుజన సమాజ్ పార్టీ కొత్తగూడెం అసెంబ్లీ ఇంఛార్జ్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యంత అవినీతి అధికారిగా పేరున్న మాజీ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాస్ ను బదిలీ చేయడంలో బీఎస్పీ పోరాటం ఉందని అన్నారు. కోవిడ్ ను అడ్డుపెట్టుకొని ఫార్మా రంగాలను ప్రైవేట్ ఆసుపత్రులను మేనేజ్ చేసుకుంటూ కోట్ల రూపాయలు సంపాదించారని ఆరోపించారు. ఆ అవినీతి సొమ్ముతో గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ప్రభుత్వ అధికారిగా ఉంటూ నియోజకవర్గం లో అవినీతి సొమ్ముతో ఒక రాజకీయ నాయకుడి మాదిరి పెత్తనం చెలాయించాడని గడల శ్రీనివాస్ హయాంలో జరిగిన ప్రతి పనిపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. కంటితుడుపు చర్యగా బదిలీలు చేస్తే సరిపోదని అన్నారు. హెల్త్ డైరెక్టర్ గా ఉన్న గడల శ్రీనివాస్ పై మొదటి నుంచి బీఎస్పీ ఆరోపణలు చేస్తూనే ఉందని అన్నారు వాటిని నిజం చేసే విధంగానే కాంగ్రెస్ నాయకత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. ఈ విషయంలో సీబీఐతో విచారణ చేస్తే వందల కోట్ల రూపాయల కుంభకోణం బయటపడుతుందని అన్నారు. ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో చెనిగారపు నిరంజన్ కుమార్, బన్ను,సందెల సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల మన్ననలు పొందే విధంగా పోలీసులు పనిచేయాలి

- నూతన టెక్నాలజీతో కేసులను సత్వరంగా ఛేదించాలి
- ఆర్కేపి పోలీస్ స్టేషన్లో డిసిపి ఆకస్మికంగా పర్యటన
- డిసిపి సుధీర్ రామ్నాథ్ కేకన్(ఐపీఎస్)తనిఖీలు-సూచనలు

**మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,డిసెంబరు20,(అక్షరం న్యూస్):** పోలీసులు అందుబాటులో ఉండటమే గాక చట్ట పరిధిలో ఏర్పడిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందేలాగా పని చేయడం పోలీసుల ప్రధాన లక్ష్యమని మంచిర్యాల జిల్లా డిసిపి సుధీర్ రామ్నాథ్ కేకన్ అన్నారు.ఆ క్రమంలో చూస్తే.. జిల్లా కేంద్రంలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల పోలీస్ స్టేషన్లో బుధవారం డీసీపీ ఆకస్మికంగా పర్యటించారు.ఆ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ.. పోలీసు సిబ్బంది,ఫంక్షనల్ వర్టికల్స్ పనితీరు మెరుగుపర్చడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆయన సూచించారు.ఆ తరుణంలో ఎటువంటి క్లిష్టమైన నేరాలు అయినా నూతన టెక్నాలజీని ఉపయోగించి ఆ కేసులను చేధించడంలో పోలీసులు ముందుండాలని తెలిపారు.దాంతో ఆర్ కే పి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేయడంతో పాటు పోలీసు అధికారులతో కలిసి పోలీస్ స్టేషన్ పరిసరాలను డిసిపి పరిశీలించారు.ఆ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవరిస్తూ బాధితుల యొక్క కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం చేయకుండా పరిష్కరించాలన్నారు.అదేవిధంగా పాత నెరగాళ్లపై నిఘా ఉంచాలని,100 డయల్ ఫిర్యాదుల పట్ల వేగవంతమైన స్పందన ఇస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో బీట్లు,పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ ఆ నేరాలను నియంత్రణ చేయ్యాలని ఆదేశించారు.అలాగే రోజు వారి వాహన తనిఖీలు చేస్తూ,నంబర్ ప్లేట్స్ సరిగ్గా లేని ఆ వాహనాల మీద నిఘా పెట్టాలని,రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చెప్పటాలని,డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్ చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని తెలిపారు.కాగా రోడ్డు భద్రత నియమలపై ప్రజలకు అవగాహన కల్పించాలని,పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ వాళ్ల యొక్క విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని వివరించారు.గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని,సైబర్ నేరాల పట్ల ప్రజలతోపాటు యువతను అప్రమత్తం చేయాలని ప్రకటించారు.ఆ సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని పోలీసులంటే ప్రజల్లో గౌరవం పెరిగేలా ప్రతి ఒక్కరూ ప్రవర్తించాలని తెలిపారు.ఆ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ సదయ్య,మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, పట్టణ ఎస్సై రాజశేఖర్ లు పాల్గొన్నారు.







## ఉత్సహంగా జిల్లా సబ్ జానియర్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ పోటీలు

- కార్మిక ప్రాంతంలో క్రీడల అభివృదికి క్రీడా మైదానాలు అవసరం మున్సిపల్ చైర్ పర్సన్ : కాపు సీతాలక్ష్మి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి/ డిసెంబర్.20 /అక్షరం న్యూస్:** భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అద్వర్యంలో రుద్రంపూర్ లొని ప్రోఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ లో నిర్వహించిన జిల్లా సబ్ జానియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ ను జిల్లా యువజన క్రీడల అదికారి ఎం .పరంధామ రెడ్డి జండా ఊపి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భముగా అయన మాట్లడుతూ జిల్లా లో 400 మీటర్ల సింథటిక్ ట్రాక్ కు అనువైన స్తలాన్ని సేకరించి నిర్మాణం చేస్తామని తెలిపారు. జిల్లా నలుమూలలనుండి సుమారు250 మంది బాలబాలికలు ఉత్సహంగా పాల్గొన్నారు. అనంతరము జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభకు జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్రావు మరియు మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లడుతూ ఈ కార్మిక ప్రాంతం లో క్రీడల అభివృదికి క్రీడా మైదానాలు అవసరమని, తద్వారా మంచి క్రీడాకారులు వెలుగులొ కి వస్తారని అన్నారు . అథ్లెట్లు సబ్ జానియర్ స్థాయి నుండి క్రీడల లో మంచి కోచ్ లతో సాధన చేయటం ద్వరా జాతీయ పోటిలలో పతకాలు సాదించాలని తెలిపారు. అంతేకాకుండా కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో 400 మీటర్స్ సింథటిక్ ట్రాక్ నిర్మాణం కొరకు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది . రుద్రంపూర్ సర్పంచ్ గుమ్మడి సాగర్ సభకు అధ్యక్షత వహించగా జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కోశాధికారి రాసపల్లి రాజెందర్ ప్రసాద్ అద్వర్యం వహించగా జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ బాద్యులు కాసిం హుసేన్ , ఆదినారాయణ . పోటీలను జిల్లా అథ్లెట్ కోచ్ లు పి .నాగేందర్ ,సనంద కోరి ,జన్ను గిరి ప్రసాద్ ,అక్బర్ ,సింధు పర్య వ్యాఖేన చేయ గా ,అథ్లెటిక్ ఫెడరేషన్ అబ్సర్వర్ శ్రీమతి బి .నాగమణి పాల్గున్న రు .ఈ పోటీలనుండి టీం ఎంపిక చేసి గుజరాత్ రాష్ట్రం లో జనవరి లో జగబోవు జాతీయ అంతర్జాతీయ జిల్లా ల అథ్లెటిక్ పోటీలకు పంపుతామని జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె .మహిధర్ తెలిపారు .

## కార్మికుల పక్షమా? కంపెనీ పక్షమా?

- ఎన్నికలు పెట్టాలనే వారికి సింగరేణి భవన్ లో మంతనాలెందుకు?
- గేట్ మీటింగ్ లలో ఏఐటియుసి నాయకుల సూటి ప్రశ్న



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ డిసెంబర్ 20/ అక్షరం న్యూస్:** సింగరేణిలో కొన్ని యూనియన్ లు ద్వంద్వ వైఖరి ని అవలంబిస్తూ యాజమాన్యం కు, ప్రభుత్వం కు సహకరిస్తూ డిసెంబర్ 27 న జరిగే ఎన్నికలను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని వారు కార్మికుల పక్షమా? లేక కంపెనీ పక్షమా? అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్ లు ప్రశ్నించారు. బుధవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికే 2ఏ, ఓసిపి 5 లలో జరిగిన గేట్ మీటింగ్ లలో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించేందుకు డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ యూనియన్ లను ఆహ్వానిస్తే కొన్ని యూనియన్ లు రాకుండా సింగరేణి భవన్ కు వెళ్లి డైరెక్టర్ లతో కూర్చుని మాట్లాడడం, అదేవిధంగా ఈ నెల 19 న కూడా హైదరాబాద్లో అధికారులతో సమావేశంమవడం వెనుక ఆంతర్యమేమిటని వారు ప్రశ్నించారు. సింగరేణి లో ఏఐటియుసి ఎవరితో పొత్తు లేదని ఒంటరిగానే పోటీ చేసి గెలిచె సత్తా ఉందని వారన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 118 నియోజకవర్గాల్లో సిపిఐ, ఏఐటియుసి సహకరించి కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదపడ్డాయని వారు పేర్కొన్నారు. అందువల్ల న్యాయంగా సింగరేణి లో ఏఐటియుసి కి ఐఎన్టీయుసి మద్దతు ఇవ్వాలని, కాని ప్రభుత్వమొచ్చిందని ప్రగల్భాలు పలుకుతున్నారని వారు విమర్శించారు. అసలు సిసలు కార్మిక సంఘమేదో సింగరేణి ఉద్యోగులే తీర్పు చెపుతారని వారన్నారు. రాష్ట్రంలో రాజకీయంగా జరిగిన మార్పుకు బిఆర్ఎస్, టిబిజికేఎస్ పట్ల ఉన్నటువంటి తీవ్ర వ్యతిరేకత కారణాలని, ఇప్పుడు కూడా గని కార్మికులు టిబిజికేఎస్, ఐఎన్టీయుసి యూనియన్ లను నమ్మరని అవి సర్కార్ సంఘాలని కార్మిక వర్గం అంతా ఒక్కటై ఏఐటియుసి వెంటే నడుస్తారని, గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిపిస్తారని వారు ఆశా భావం వ్యక్తం చేశారు. సింగరేణి లో అన్ని వేళలా అందుబాటులో ఉండే కార్యకర్తలు, నాయకత్వం ఉన్నటువంటి ఏఐటియుసి నె ఎన్నుకోవాలని వారు కోరారు. కోడ్ ఆఫ్ డిసిప్లిన్ పేరుతో 1998 లో మొదలై సింగరేణి ఎన్నికలు కాలపరిమితి ముగియగానే సజావుగా నిర్వహించకుండా ఇటు యాజమాన్యం, అటు ప్రభుత్వం డిసిప్లిన్ తప్పుతున్నాయని వారు తప్పుబట్టారు. అన్ని యూనియన్ లు సమానమంటూనె అమలు పరచకపోవడం వల్ల ఏఐటియుసి ఒంటరిగా న్యాయ పోరాటం చేయవలసి వచ్చిందని వారు పేర్కొన్నారు. ఇప్పుడు హైకోర్టు తీర్పు కు కూడా గండి కొట్టే ప్రయత్నాలు జరుగడాన్ని వారు ఖండించారు. ఇంకా ఈ సమావేశాల్లో ఏఐటియుసి, సిపిఐ నాయకులు గౌతం గోవర్ధన్, సంకె అశోక్, మాదన మహేష్, కన్నం లక్ష్మి నారాయణ, గండి ప్రసాద్, బోగ సతీష్ బాబు, నాగేందర్, ప్రభుదాస్, పర్లపెల్లి రామస్వామి, సోహేల్, ఏలేశ్వరం సత్యనారాయణ, సుధాకర్, తిరుపతి, చీకటి అంజయ్య, కారంపూడి వెంకన్న, గొడిశల నరేశ్, ఎం.ఎ.గౌస్, శనగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ విజయ ఢంకా మోగించాలి

- జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి



**జనగామ జిల్లా /రఘునాథపల్లి, /( అక్షరం న్యూస్ )డిసెంబరు 20:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ విజయ ఢంకా మోగించడానికి ప్రతి ఒక్కరు అంకిత భావంతో పని చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి అన్నారు. మ%శీ%డలంలోని ఎల్లారెడ్డిగూడెం, భాంజీపేట గ్రామాలలో బుధవారం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలతో జగదీష్ చందర్ రెడ్డి మాట్లాడుతూ అధికారం చేపట్టిన రెండు రోజులలోనే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. అర్హులైన వారందరికి రూ.10 లక్షల ఆరోగ్య భీమా పథకాన్ని అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. వంద రోజులలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి, మేకల నరేందర్. సాంబమూర్తి, పగిడిపల్లి కృష్ణ, కావటి భాస్కర్, నీలం యువరాజ్. రచ్చ సోమనాథ్, గౌరిగి ఇస్తారి, గుమ్మడి నర్సిరెడ్డి, తోకల మల్లేష్, చాట్ల శ్రీను, కొలుపుల ఆంజనేయులు, ఆకుల కొండయ్య, చాట్ల మైసయ్య, గంపల యాదగిరి, పూస రాజయ్య, అరవింద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం మరీనా కిన్నెరసాని నీళ్ల రంగు మారలే..

- వర్షాలు లేకపోయినా కిన్నెరసాని నల్లాలో మురికి నీరు
- కిన్నెరసాని నీటి స్వచ్ఛతను గాలికి వదిలేసిన సంభందిత అధికారులు
- కిన్నెరసాని నీటి విషయంలో ఎమ్మెల్యే గారు జర దృష్టి పెట్టాలంటున్న ప్రజలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.20/ అక్షరం న్యూస్:** కొత్తగూడెం పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు కిన్నెరసాని ప్రాజెక్టు నుంచి కొత్తగూడెం వరకు సుమారు 12కిమి దూరం నుంచి పైపు లైన్ ల ద్వారా కొత్తగూడెం ప్రజానీకానికి మంచి నీరు అందించేందుకు అప్పటి ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు మంజూరు చేసి కొత్తగూడెం పట్టణ ప్రజల దహార్తిని తీర్చేందుకు ఇంటింటికి కిన్నెరసాని నీరు పంపిణీకి శ్రీకారం చుట్టింది.....కానీ కిన్నెరసాని నుంచి కొత్తగూడెం వరకు నీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన పైపు లైన్లు కాలం చెల్లడంతో తరచు లికేజీలు ఎక్కువయ్యాయి. ప్రతి నెల లీకేజీల మరమ్మత్తు కోసం ఎన్నో నిధులు కొత్తగూడెం మున్సిపాలిటీ ఖర్చు చేస్తున్నా శాశ్వత పరిష్కారం మాత్రం లభించడం లేదు. ఇక్కడి ఫిల్టర్ బెడ్ లోపం వల్ల వర్షాలు లేకపోయినా నల్లాల్లో మురికి నీరు రావడంతో తాగేందుకు ప్రజలు ఇష్టం చూపట్లేదు.

**- వర్షాలు పడకపోయినా కిన్నెరసాని నీళ్ళు బురదమయం, నీటిని తాగేందుకు ఆసక్తి చూపని సామాన్య ప్రజలు**

కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రభుత్వం మరీనా కిన్నెరసాని నీళ్ల రంగు మాత్రం ఇంకా బురదగానే ఉందని రంగు మాత్రం మారట్లేదని ప్రజలు వాపోతున్నారు. గత వారం రోజుల నుంచి కొత్తగూడెం పట్టణంలో కిన్నెరసాని నీళ్లు మురికిగా రావడంతో నీటిని తాగేందుకు సామాన్య ప్రజలు ఆసక్తి చూపడం లేదు....నీరు స్వచ్ఛత లేకపోవడంతో ఇతర అవసరాలకే వినియోగిస్తున్నారు. అందులో పైప్లైన్ల విపరీత లీకేజీలతో పలుచోట్ల బురద నీరు వస్తోంది. ఫలితంగా చర్మ సంబంధిత వ్యాధులు వస్తున్నాయి. దీంతో కొత్తగూడెం పట్టణ ప్రజలు ప్యూరిఫైడ్ వాటర్ కొనుగోలు చేసి తాగుతున్నారు. కొత్తగూడెం పట్టణంలో ని కొన్ని వార్డుల్లో కిన్నెరసాని నీటిని ఒకరోజు విడిచి ఒక రోజు విడువాల్సి ఉంటుంది కానీ సక్రమంగా వార్డుల్లో నీటి సరఫరా చేయక పోవడంతో ఆయా వార్డుల కౌన్సిలర్లు గతంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట పోరాటాలు చేసిన సందర్భాలు అనేకం. కొన్ని వార్డుల్లో ప్రజలు నీటి విడుదల నీటికోసం ఆందోళనలు చేసినా ప్రజాప్రతినిధులకు అధికారులకు పట్టింపు లేకపోవడంతోపాటు అధికారుల అలసత్వం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా సమస్య కు పరిష్కారం లభించడం లేదు. ఫలితం గా ఓ వైపు మురికి నీరు ,పైపు లైన్ ల లికేజీల కాలుష్యంతో కలుషితమైన కిన్నెరసాని నీటిని తాగేందుకు వీలులేని నీటితో కొత్తగూడెం పట్టణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇకనైనా సంభందిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**- కిన్నెరసాని నీటి విషయంలో ఎమ్మెల్యే గారు జర దృష్టి పెట్టాలంటున్న ప్రజలు**

గతంలో కిన్నెరసాని తాగు నీటి విషయంలో పార్టీలు ,స్థానిక ప్రజా ప్రతినిధులు ,మరియు సీపీఐ కౌన్సిలర్లు ఎన్నో పోరాటాలు చేసారని . ఇప్పుడు ప్రభుత్వం మరీనా కిన్నెరసాని నీటి రంగు మాత్రం మారలేదని ,కిన్నెరసాని నీటి శుద్ధి విషయంలో ఎమ్మెల్యే కూనంనేని చొరవ చూపి ప్రజలకు మంచి శుద్ధి కరమైన నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అవినీతి అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలి

- ట్రాన్స్ఫర్ చేస్తే ఒరిగేదేమీ లేదు..
- బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ యెర్రా కామేష్



**భద్రాద్రికొత్తగూడెం/కొత్తగూడెం/డిసెంబర్20/అక్షరం న్యూస్ :** కొత్తగూడెం రాష్ట్ర ప్రభుత్వం అవినీతి అధికారులను ట్రాన్స్ఫర్లు చేసి చేతులు దులుపుకోకుండా వీరి హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ కొత్తగూడెం అసెంబ్లీ ఇంఛార్జ్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యంత అవినీతి అధికారిగా పేరున్న మాజీ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాస్ ను బదిలీ చేయడంలో బీఎస్పీ పోరాటం ఉందని అన్నారు. కోవిడ్ ను అడ్డుపెట్టుకొని ఫార్మా రంగాలను ప్రైవేట్ ఆసుపత్రులను మేనేజ్ చేసుకుంటూ కోట్ల రూపాయలు సంపాదించారని ఆరోపించారు. ఆ అవినీతి సొమ్ముతో గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ప్రభుత్వ అధికారిగా ఉంటూ నియోజకవర్గం లో అవినీతి సొమ్ముతో ఒక రాజకీయ నాయకుడి మాదిరి పెత్తనం చెలాయించాడని గడల శ్రీనివాస్ హయాంలో జరిగిన ప్రతి పనిపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. కంటితుడుపు చర్యగా బదిలీలు చేస్తే సరిపోదని అన్నారు హెల్త్ డైరెక్టర్ గా ఉన్న గడల శ్రీనివాస్ పై మొదటి నుంచి బీఎస్పీ ఆరోపణలు చేస్తూనే ఉందని అన్నారు వాటిని నిజం చేసే విధంగానే కాంగ్రెస్ నాయకత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. ఈ విషయంలో సీబీఐతో విచారణ చేస్తే వందల కోట్ల రూపాయల కుంభకోణం బయటపడుతుందని అన్నారు ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో చెనిగారపు నిరంజన్ కుమార్,బన్ను,సందెల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఫాస్ట్ ట్రాక్ పోక్సో కోర్టులొ ఫుల్ టైం జ్యూడిషల్ ఆఫీసర్ను నియమించాలి


- జిల్లాకు ఎస్ సి, ఎస్టీ అట్రోసిటీస్, కన్స్యూమర్ కోర్టు ఏర్పాటు చేయాలి..
- జిల్లా యూనిట్ ప్రెసిడెంట్ అనుబ్రోలు రాంప్రసాద్ రావు...




**భద్రాద్రి కొత్తగూడెం/కొత్తగూడెం/డిసెంబర్20/అక్షరం న్యూస్ :** అత్యాచారం, లైంగిక నేరాలకు వ్యతిరేకంగా పిల్లల రక్షణ కోసం ఫాస్ట్ ట్రాక్ సెషన్స్ కోర్ట్ ఏర్పాటు అయినప్పటికీ పూర్తి స్థాయి జ్యూడిషల్ ఆఫీసర్ నియమించలేదని అదనపు భాద్యతలు నిర్వహిస్తుండడం వలన కేసు పురోగతి ఆలస్యం అవుతుందని, తద్వారా భాదితులకు ఇబ్బంది జరుగుతుంది అని న్యాయవాద పరిషత్, జిల్లా యూనిట్ ప్రెసిడెంట్ అనుబ్రోలు రాంప్రసాద్ రావు తెలిపారు. అదేవిదంగా కొత్త జిల్లా ఏర్పాటు అయినప్పట్టికి జిల్లాకు ఎస్సి,ఎస్టీ అట్రోసిటీస్, కన్స్యూమర్ కోర్టు ఏర్పాటు కాలేదన్నారు. ఈ సందర్భంగా న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో జిల్లా న్యాయవాదులు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమం లొ న్యాయవాద పరిషత్ వైస్ ప్రెసిడెంట్ రాంచంద్రా రెడ్డి, జనరల్ సెక్రటరీ వేణు వాసు రావు, సెక్రటరీ విఠల్ పాతూరి, ట్రెజరర్ కోప్పడ మురళి, కొత్తగూడెం బార్ ఈసీ సభ్యులు రామారావు, న్యాయవాదులు అరికలా రవికుమార్, గురుమూర్తి, శివకుమార్, మధుకర్ రవితేజ, రమేష్ నాయక్, కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొని త్వరితగతిన ఫుల్ టైం ఆఫీసర్ నియామకం, ఇతర కోర్టుల ఏర్పాటు జరగాలని ఆశించారు.

# డిప్యుటేషన్ల రద్దును నిలుపుదల చేయండి

-హై కోర్టుకు కొత్తగూడెం బార్ అసోసియేషన్ విజ్ఞప్తి ...
- అధ్యక్ష కార్యదర్శులు రమేష్ కుమార్ మక్కడ్, రావిలాల రామారావు...



**భద్రాద్రికొత్తగూడెం/కొత్తగూడెం/డిసెంబర్20/అక్షరంన్యూస్ :** ఖమ్మం జిల్లా నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విభజించినప్పుడు కొత్తగూడెంలో కోర్టు సిబ్బంది కొరత కారణంగా, ఖమ్మం జిల్లా నుంచి డిప్యుటేషన్ పై పంపిన 18 మంది సిబ్బంది యొక్క డిప్యుటేషన్లను రద్దు చేస్తూ తెలంగాణా హై కోర్టు ఈ నెల 14న జారీ చేసిన ఉత్తర్వులను నిలుపుదల చేయాలని కొత్తగూడెం అధ్యక్ష కార్యదర్శులు రమేష్ కుమార్ మక్కడ్, రావిలాల రామారావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, తెలంగాణ హై కోర్టు జడ్జి జస్టిస్ ఈ.వి. వేణుగోపాల్ ను బుధవారం ఉదయం హై కోర్టులోని ఆయన ఛాంబర్ లో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు జడ్జిని బార్ అసోసియేషన్ తరపున శాలువతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందించారు. కొత్త సిబ్బంది నియామకం జరిగే వరకు ఖమ్మం జిల్లా నుంచి డిప్యుటేషన్ పై పని చేస్తున్న 18 మంది సిబ్బంది యొక్క డిప్యుటేషన్ రద్దు చేయరాదని కోరుతూ ఇచ్చిన వినతి పత్రాన్ని పరిశీలించిన జస్టిస్, సానుకూలంగా స్పందిస్తూ, న్యాయవాదులకు, న్యాయమూర్తులు, కక్షిదారులకు ఇబ్బంది ఏర్పడకుండా తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. తదనంతరం భద్రాద్రి వాసి అయిన జస్టిస్ నగేష్ భీమపాక ను కలిసి సమస్య యొక్క తీవ్రతను వివరించగా, సమస్య పరిష్కారం లో తోడ్పాటు నందిస్తానని అన్నారు. హై కోర్టు రిజిస్ట్రార్ జనరల్ (అడ్మిన్) బాల భాస్కర్ ను కలువగా, ఈ సమస్య విషయమై నోట్ తయారు చేయమని తమకు జస్టిస్ వేణుగోపాల్ కార్యాలయం నుంచి ఆదేశాలు అందాయని ధృవీకరించారు. ఈ మొత్తం కార్యక్రమంలో తమ వెంట ఉండి తమకు సహాయపడిన హై కోర్టు న్యాయవాది కడారు ప్రభాకర్ రావుకు రమేష్ కుమార్ మక్కడ్, రావిలాల రామారావు కృతజ్ఞతలు తెలిపారు.

# యువత చదువుతో పాటు క్రీడలోను రాణించాలి

- అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్20/అక్షరం న్యూస్:**మండల పరిధిలో అయిజ మండలం వెంకటాపురం గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా వెంకటాపురం యూత్ ఆధ్వర్యంలో వికెపి ప్రీమియర్ లీగ్ ను అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా రాముడు మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడలోను రాణించాలని అందుకు వారి తల్లితండ్రులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమారుడు చిన్న తిమ్మన్న వివిధ గ్రామాల సర్పంచ్లు,ఎంపీటీసీలు,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు రాముడన్న సైన్యం సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్‌హెచ్‌లో చేరిన ప్రపంచ ఛాంపియన్ ప్లేయర్లు

హైదరాబాద్, డిసెంబర్ 20(అక్షరం న్యూస్):
సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024 లో అద్భుతమైన ప్రచారం సాగించేందుకు సిద్ధంగా ఉంది. ఐపీఎల్ 2024 వేలంలో షాకింగ్ బిడ్డింగ్‌లతో కీలక ప్లేయర్లను స్క్వాడ్‌లో చేర్చుకుంది. దీంతో సన్ రైజర్స్ హైదరాబాద్ టీం ప్రస్తుతం అన్ని రంగాల ఆటగాళ్లతో ఫుల్ స్వింగ్‌లో కనిపిస్తోంది. రూ.34 కోట్లతో వేలంలోకి ప్రవేశించిన ఎస్ఆర్‌హెచ్ ఫ్రాంచైజీ అగ్రశ్రేణి ఆటగాళ్ల సేవలను పొందేందుకు వేలంలో వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. హైదరాబాద్ జట్టులో కేవలం ఆరు స్లాట్‌లు మాత్రమే మిగిలి ఉండటంతో, సన్‌రైజర్స్ జట్టు చాలా తెలివిగా నడుచుకుంది. 2024 వేలానికి ముందు, సన్‌రైజర్స్ వ్యూహాత్మకంగా అనుభవజ్ఞులైన టీ20ల్లో సత్తా చాటగలిగే యువ ప్రతిభతో నిండి ఉంది. హెన్రిచ్ క్లాసెన్, గ్లెన్ ఫిలిప్స్ వంటి అనుభవజ్ఞులైన బ్యాటర్లతోపాటు అభిషేక్ శర్మ, ఉమ్రాన్ మాలిక్ వంటి ప్రతిభావంతులైన యువకులను రిటైన్ చేసుకుంది. అలాగే, యువ ప్రతిభకు పట్టం కట్టడంలోనూ ముందుటామంటూ నిరూపించుకుంది.

హైదరాబాద్ జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకుంది. బహుముఖ ఆల్ రౌండర్ షాబాజ్ అహ్మద్‌ను కొనుగోలు చేసింది. అలాగే, హ్యారీ బ్రూక్, ఆదిల్ రషీద్ వంటి ప్రముఖ ఆటగాళ్లకు జట్టు వీడ్కోలు పలికింది.

**2024 కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ పూర్తి జట్టు:**

గ్లెన్ ఫిలిప్స్, సన్వీర్ సింగ్, హెన్రిచ్ క్లాసెన్, భువనేశ్వర్ కుమార్, మయాంక్ అగర్వాల్, టి. నటరాజన్, అన్మోల్‌ప్రీత్ సింగ్, మయాంక్ మార్కండే, ఉపేంద్ర సింగ్ యాదవ్, ఉమ్రాన్ మాలిక్, నితీష్ కుమార్ రెడ్డి, ఫజల్‌హాక్ ఫరూఖీ, షాబాజ్ అహ్మద్, ట్రావిస్ హెడ్, వాన్ పట్‌మిన్, వాన్‌గాస్ పట్మీన్ , జయదేవ్ ఉనద్కత్, ఆకాష్ సింగ్, ఝూతవేద్ సుబ్రమణ్యన్, అబ్దుల్ సమద్, అభిషేక్ శర్మ, ఐడెన్ మార్క్రామ్ (కెప్టెన్), మార్కో జాన్సెన్, రాహుల్ త్రిపాఠి, వాషింగ్టన్ సుందర్.

ఐపీఎల్ 2024 వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ కొనుగోలు చేసిన ఆటగాళ్లు..
ట్రావిస్ హెడ్: రూ. 6.80 కోట్లు
వనిందు హసరంగా: రూ. 1.5 కోట్లు
పాట్ కమిన్స్: రూ. 20.50 కోట్లు
జయదేవ్ ఉనద్కత్: రూ. 1.60 కోట్లు
ఆకాష్ సింగ్: రూ. 20 లక్షలు
జాతవేద్ సుబ్రమణ్యన్: రూ. 20 లక్షలు

# బౌలర్లకు ఊరటనిచ్చేలా కొత్త రూల్..



హైదరాబాద్, డిసెంబర్ 20(అక్షరం న్యూస్):
ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ 17కి రంగం సిద్ధమైంది. ప్రస్తుత సమాచారం ప్రకారం ఈ ఐపీఎల్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. దీనికి ముందు ఐపీఎల్‌లో కొన్ని నిబంధనలను మార్చాలని బీసీసీఐ నిర్ణయించింది. దీని ప్రకారం ఐపీఎల్ సీజన్ 17లో బౌలర్లు ఒకే ఓవర్‌లో 2 బౌన్సర్లు వేయడానికి అవకాశం ఉంది. ఇంతకుముందు ఒక ఓవర్‌లో ఒక బౌన్సర్ మాత్రమే వేసేందుకు అనుమతి ఉంది. 2వ బౌన్సర్‌ను అంపైర్ నో బాల్‌గా పరిగణిస్తుంటారు. కానీ, వచ్చే ఐపీఎల్ సీజన్ నుంచి ఒకే ఓవర్‌లో 2 బౌన్సర్లు విసిరే అవకాశం ఉంటుంది. దీంతో బ్యాట్స్‌మన్, బౌలర్‌ల మధ్య పోటీని హోరాహోరీగా మార్చాలని బీసీసీఐ నిర్ణయించింది. దీనికి తోడు ఈసారి కూడా ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధన అమల్లో ఉంటుంది. అంటే, టాస్ సమయానికి జట్లు ప్లేయింగ్ 11 ప్రకటించే సమయంలోనే, మరో 5గురు ఆటగాళ్లను పేర్కొనాల్సి ఉంటుంది. ఈ 5 మంది ఆటగాళ్లలో ఎవరైనా ఒక ఆటగాడిని మ్యాచ్ మధ్యలో మరొక ఆటగాడితో భర్తీ చేయవచ్చు. ఇంపాక్ట్ ప్లేయర్ ఎంపిక రెండు జట్లకు వారి వ్యూహం, అవసరాల ప్రకారం ప్లేయింగ్ ఎలెవెన్ నుంచి ఒక ప్లేయర్‌ను భర్తీ చేసే అవకాశాన్ని ఇస్తుంది. అయితే, ఈ రూల్ తప్పక ఉపయోగించాలనే నియమం లేదు. అంటే, ఇటువంటి ఎంపికను ఉపయోగించుకోవడం ఆయా జట్లు, పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. ఈసారి ఐపీఎల్ ఓవర్లలో 2 బౌన్సర్లు ఉన్న మాట వాస్తవమే. కాబట్టి బ్యాట్స్‌మెన్‌లో ఆందోళన మరింత పెరుగుతుంది. ఎందుకంటే గతంలో ఒక బౌన్సర్ పూర్తయిన తర్వాత మళ్లీ బౌన్సర్ వేయరు అని తెలిసిందే. కానీ, ఈసారి 6 బంతుల్లో 2 బౌన్సర్లు ఉండటంతో బౌలర్లు పరిస్థితిని బట్టి బౌన్సర్‌ను ఉపయోగించుకునే అవకాశం ఉంది. అందువల్ల చివరి ఓవర్లలో మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతుందని అంచనా వేయవచ్చు.

## న్యూజిలాండ్ గడ్డపై అత్యధిక స్కోరు చేసిన బ్యాటర్‌గా సౌమ్య సర్కార్

హైదరాబాద్, డిసెంబర్ 20(అక్షరం న్యూస్):



క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ 14 ఏళ్ల రికార్డును బంగ్లాదేశ్ ఓపెనర్ సౌమ్య సర్కార్ బద్దలు కొట్టాడు. ఆసియా నుంచి వన్డేలలో న్యూజిలాండ్ గడ్డపై అత్యధిక స్కోరు చేసిన బ్యాటర్‌గా సౌమ్య రికార్డుల్లో నిలిచాడు. బుధవారం నెల్సన్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన రెండో వన్డే మ్యాచ్‌లో సౌమ్య సర్కార్ 151 బంతుల్లో 111.92 స్ట్రైక్ రేట్‌తో 169 పరుగులు చేసి ఈ రికార్డు నెలకొల్పాడు. సచిన్ రికార్డును బద్దలు కొట్టడం దిగ్గజాల వల్ల కూడా కాలేదు. 2009లో న్యూజిలాండ్ పర్యటనలో భాగంగా క్రిస్ట్‌చర్చ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సచిన్ టెండూల్కర్ 163 పరుగులు చేశాడు. ఆసియా ఖండం నుంచి వన్డేలలో కివీస్ గడ్డపై ఇదే అత్యధిక స్కోరు. తాజాగా బంగ్లాదేశ్ ఓపెనర్ సౌమ్య సర్కార్ ఆ రికార్డును బ్రేక్ చేశాడు. 151 బంతుల్లో 22 బౌండరీలు, 2 సిక్సర్ల సాయంతో సౌమ్య 169 పరుగులు చేశాడు. భారీ సెంచరీ బాదిన సౌమ్యపై సోషల్ మీడియాలో ప్రశంసల వర్షం కురుస్తోంది. న్యూజిలాండ్ పిచ్‌లపై బ్యాటింగ్ చేయడం అంత సులువు కాదని ఫాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. నెల్సన్ వేదికగా ముగిసిన రెండో వన్డేలో బంగ్లాదేశ్ ఓడిపోయింది. ఈ వన్డేలో మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 49.5 ఓవర్లలో 291 పరుగుల ఆలౌట్ అయింది. సౌమ్య సర్కార్ సెంచరీ చేయగా ముష్ఫికర్ రహీమ్ (45) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అనంతరం లక్ష్య ఛేదనలో కివీస్ 46.2 ఓవర్లలోనే మూడు వికెట్స్ కోల్పోయి 296 రన్స్ చేసి విజయాన్ని అందుకుంది. హెన్రీ నికోల్స్ (95), విల్ యంగ్ (89) రాణించారు.

## జగన్ ఐపీఎల్ టీమ్ పేరు.. కోడి కత్తి వారియర్స్

- **రాజధానిని చంపి జగన్ రాక్షసానందం**
- **రాష్ట్రంలో వ్యవసాయాన్ని నాశనం చేసిన వ్యక్తి జగన్**
- **గుంతల రోడ్డులో రోడ్డు ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి**
- **యువగళం నవశకం సభలో లోకేశ్ విసుర్లు**

హైదరాబాద్, డిసెంబర్ 20(అక్షరం న్యూస్):
జగన్ ఐపీఎల్ టీమ్ పేరు.. కోడి కత్తి వారియర్స్... అంటూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చమత్కరించారు. యువగళం-నవశకం సభలో ఆయన మాట్లాడుతూ...జగన్ ఐపీఎల్ టీమ్ పేరు కోడి కత్తి వారియర్స్. కోడికత్తి వారియర్స్ ఆటగాడు అవినాశ్‌రెడ్డి. బెట్టింగ్ స్టార్ అనిల్ యాదవ్.. అరగంట స్టార్ అంబటి.. గంట స్టార్ అవంతి.. ఆల్‌రౌండర్ గోరంట్ల మాధవ్, రీల్ స్టార్ భరత్.. పించ్ హిట్టర్ బియ్యపు మాధవరెడ్డి అంటూ చురకలు వేశారు. రాజధానిని చంపి జగన్ రాక్షసానందం పొందారు. రాష్ట్రంలో వ్యవసాయాన్ని నాశనం చేసిన వ్యక్తి జగన్‌రెడ్డి. గుంతల రోడ్డులో రోడ్డు ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. ఇది నవశకం.. యుద్ధం మొదలైంది. చంద్రబాబు, పవన్‌ను ఒకే వేదికపై చూసి... జగన్ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ప్రజలు పాదయాత్ర చేస్తే పోరాటం అవుతుంది.. రాక్షస పాలనలో పోరాటం చేస్తే విప్లవం అవుతుంది. తాడేపల్లి తలుపులు బద్దలు కొట్టే వరకు యుద్ధం ఆగదు. ఇది యువగళం.. మనగళం.. ప్రజాగళం. జగన్ అహంకారం.. ప్రజల ఆత్మగౌరవానికి మధ్య యుద్ధం. జగన్‌ది రాజారెడ్డి రాజ్యాంగం.. పొగరు. లోకేశ్‌ది అంబేద్కర్ రాజ్యాంగం.. పౌరుషం. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపారు. విజనరీ అంటే చంద్రబాబు.. ప్రిజనరీ అంటే జగన్. జగన్ అరెస్టయితే రోజుకో స్కామ్ బయటపడేది. ప్రజాస్వామ్యాన్ని సీఎం జగన్‌రెడ్డి దెబ్బతీశారు. మూడు నెలల్లో ప్రజాస్వామ్యం పవర్ ఏంటో చూపిస్తాం. రూ. లక్ష కోట్ల ప్రజాధనాన్ని దోచిన వ్యక్తి పేదవాడు అవుతారా?. ఆడుదాం ఆంధ్రా అంటూ కొత్త పథకం తెచ్చారు. మా జీవితాలతో ఆడారని ప్రజలు చెబుతున్నారు. యువగళం పాదయాత్ర ఎన్నో పాఠాలు నేర్పింది. రాష్ట్రంలో అడుగడుగునా జగన్ విధ్వంసం కనిపించిందని అంటూ లోకేశ్ పేర్కొన్నారు.

## ఏపిలో ఇక వచ్చేది టిడిపి-జనసేన ప్రభుత్వమే

- **మార్చాల్సింది ఎమ్మెల్యేలను కాదు...సిఎంను**
- **'యువగళం- నవశకం'.. సభలో పవన్ కళ్యాణ్**

**హైదరాబాద్, డిసెంబర్ 20(అక్షరం న్యూస్):**

ఆంధ్రప్రదేశ్‌లో వచ్చేది టీడీపీ- జనసేన ప్రభుత్వమే అని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గం పోలిపల్లి వద్ద జరిగిన 'యువగళం- నవశకం'.. సభలో ఆయన మాట్లాడుతూ..జగన్‌రెడ్డి పాలనలో ఏపీ సర్వనాశనమైందన్నారు. మార్చాల్సింది ఎమ్మెల్యేలను కాదు.. ముఖ్యమంత్రిని అంటూ విమర్శలు గుప్పించారు. చంద్రబాబును అన్యాయంగా జైలులో పెడితే బాధ కలిగింది. కష్టాల్లో ఉన్నప్పుడు సాయంగా ఉండాలని అనుకున్నా. ఏదో ఆశించి టీడీపీకి మద్దతివ్వలేదు. వచ్చేది టీడీపీ- జనసేన ప్రభుత్వమే. లోకేశ్‌ది మాటల పాదయాత్ర కాదు.. చేతలు చూపే పాదయాత్ర. ప్రజల సమస్యలు వింటూ లోకేశ్ పాదయాత్ర చేశారు. నాకు పాదయాత్ర చేసే అవకాశం లేనందుకు బాధగా ఉంది. లోకేశ్ చేసింది జగన్‌లాంటి పాదయాత్ర కాదు. దశాబ్ద కాలం పాటు పార్టీని నడపాలంటే ఎంతో ధైర్యం ఉండాలన్నారు. ఈ ముఖ్యమంత్రికి ప్రజాస్వామ్యం విలువ తెలియదు.

ఇంట్లో ఉన్న తల్లికి, చెల్లిని విలువ ఇవ్వనివాడు మనకు ఎందుకు ఇస్తాడని అన్నారు. వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే దూషిస్తారా?. మా కార్యకర్తలపై దాడులు చేయిస్తారా?. ఒంటరి మహిళలు అన్యాయాలకు గురవుతున్నారు. వారాహి యాత్రలో నాపై దాడులు చేశారు. ఏపీ భవిష్యత్ నిర్మాణానికి పొత్తు ఉండాలి. ఏపీ భవిష్యత్తు నిలదొక్కుకునే వరకు పొత్తు ఉండాలి. టీడీపీ- జనసేన ఉమ్మడి మేనిఫెస్టో రూపొందిస్తాం. టీడీపీతో సంయుక్తంగా కార్యక్రమాలు రూపొందిస్తాం. భవిష్యత్తు సభలో కార్యాచరణను విడుదల చేస్తాం. టీడీపీ- జనసేన మైత్రికి బీజేపీ ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నానని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## సిబిఐటి విద్యార్థికి టెక్ హ్యాకథాన్‌లో మొదటి బహుమతి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 20/ అక్షరం న్యూస్ : ఇటవల హైదరాబాద్ లో గల ముఫఖంజ ఇంజనీరింగ్ కళాశా లో ఏసెస్ నిర్వహించిన అల్ ఇండియా హాక్ రివల్యూషన్ టెక్ హ్యాకథాన్‌లో , సీబీఐటి కళాశాలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చదువుతున్న రెహాన్ అలీ ఫరూఖీ మొదటి బహమతి గెలుచుకొని రూ.40 వేల నగదు గెలిచినందుకు కళాశాలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. సివి నర్సింహులు, విభాగాధిపతి ప్రొఫెసర్. ఎ. రజనీకాంత్, ప్రొఫెసర్ రామకృష్ణ కొలికిపోగు , కె గంగాధర్ రావు, డైరెక్టర్ ఆఫ్ అకడమిక్స్ ప్రొఫెసర్ ఎం సుశాంత్ బాబు, ఐక్యూఏసి అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ మదన మోహన సన్మానించారు. ఈ సందర్భంగా ఫరూఖీ మాట్లాడుతూ తన ప్రాజెక్ట్ డీప్ ఫేక్ డిటెక్టర్ త్రు ఎక్స్ (ట్విట్టర్) బోట్, వచ్చిన ఎక్స్‌పర్ట్స్ కు వివరించారని, తన ఆచార్యులు యొక్క ఉత్తమ బోధనతో సాధ్యమైందని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఈ విజయం సాంకేతిక రంగంలో ఫరూఖీ అంకితభావం, ఆవిష్కరణను ప్రతిబింబిస్తుందన్నారు. ఇది తమ సంస్థకు గర్వం, గుర్తింపును తెచ్చిపెట్టిందని అన్నారు.

## అక్రమ లేఅవుట్ ను తొలగించిన పంచాయతీ కార్యదర్శి



ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 20(అక్షరం న్యూస్ ) ఓదెల మండలంలోని కనపర్తి గ్రామపంచాయతీ పరిధిలో అక్రమంగా వెలిసిన లేఔట్ ను గ్రామ సిబ్బందితో కలిసి తొలగించిన గ్రామ కార్యదర్శి ముత్యాల సందీప్ స్థానిక వివరాలకు వెళ్తే గ్రామపంచాయతీ కనగర్తి (జ) పరిధిలోని వ్యవసాయ భూమి సర్వే నెంబర్ 24/ఏ లో అక్రమ లేఔట్ వెలిసింది. పంచాయతీ కార్యదర్శి ముత్యాల సందీప్ గ్రామపంచాయతీ కార్యాలయ సిబ్బందితో అక్రమ లేఔట్ కు చేరుకొని ప్లాట్లుగా విభజించిన సరిహద్దు రాళ్ళను తొలగించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ముత్యాల సందీప్ మాట్లాడుతూ జీవో ఎంఎస్ నెంబర్ 67 పి ఆర్ అండ్ ఆర్ డి సెక్షన్ 114 ను ఉల్లంఘించినందువల్ల సరిహద్దు రాళ్ళను తొలగించామన్నారు. నూతన లేఅవుట్లు మరియు నూతన భవన నిర్మాణాలకు జీవో ఎంఎస్ నే-67%ఐ% గ్రామ పంచాయతీ చట్టం 2018 ఇతర నిబంధన ప్రకారం ముందుగా గ్రామపంచాయతీ అనుమతి పొందాలని లేనియెడల అక్రమాలు తొలగిస్తూ వారిపై చట్టరీత్యా చర్యలు చేపడతామని అన్నారు

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు నర్తకి జన్మదిన వేడుకలు...




జనగామ జిల్లా/డిసెంబర్20/అక్షరం న్యూస్:
జనగామ జిల్లా చిల్పూర్ మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఇమ్మడి నర్తకి రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెండ్యాలలోని ఓ అనాథ హాస్టల్ లో విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు, విద్య సామాగ్రిని అందజేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. పుట్టిన రోజున సేవ కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల శ్రీను, ఇల్లందుల విక్రమ్, జక్కుల రాజశేఖర్, మచ్చ రమేష్, గొట్టిముక్కుల అనిల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్- 1బీ వీసాల పునరుద్ధరణ

న్యూఢిల్లీ,డిసెంబర్20అక్షరం న్యూస్:
: అమెరికాలో పని చేస్తున్న విదేశీ టెక్ నిపుణులకు గుడ్ న్యూస్ చెప్పింది. ఇకపై వారు హెచ్-1బీ వీసాల పునరుద్ధరణ కోసం స్వదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదు అని తేల్చి చెప్పింది. అమెరికాలోనే వాటిని రెన్యువల్ చేసుకోవచ్చు అని వెల్లడించింది. ఇందుకు వీలు కల్పించే పైలట్ ప్రోగ్రామ్‌కు అమెరికా అధ్యక్ష భవనం 'వైట్ హౌస్' ఆధ్వర్యంలోని ఉన్నత స్థాయి నియంత్రణ సంస్థ ఆఫీస్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ రెగ్యులేటరీ ఎఫైర్స్ ( ఓఐఆర్ఏ ) ఈ నెల 15న గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఇక, మూడు నెలల పాటు అందుబాటులో ఉండే ఈ పైలట్ ప్రోగ్రామ్ కింద తొలుత 20 వేల మంది విదేశీయులకు హెచ్- 1బీ వీసాలను రెన్యువల్ చేయనున్నారు. దీంతో అమెరికాలో పని చేస్తున్న ఎంతో మంది భారత టెక్ నిపుణులకు లబ్ధి పొందనున్నారు.

# ఓటీటీలోకి వచ్చేసిన మరో మలయాళ సూపర్ హిట్ మూవీ




హైదరాబాద్, డిసెంబర్ 20(అక్షరం న్యూస్):
తెలుగు ఓటీటీ ప్రేక్షకులకు మలయాళ సినిమాల పై ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.2018, పద్మినీ, కాసర్ గోల్డ్ మరియు కన్నూర్ స్క్వాడ్ ఇలా ఎన్నో మలయాళ సినిమాలు తెలుగు ఓటీటీ ప్రేక్షక ఆదరణ దక్కించుకున్నాయి. అయితే ప్రతివారం ఏదో ఒక మలయాళ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ కు వస్తుంటుంది.ఇక్కడి ప్రేక్షకుల కోసం తెలుగులో డబ్బింగ్ చేసి మరీ రిలీజ్ చేస్తున్నారు.తాజాగా మరొక మలయాళ మూవీ ఓటీటీలోకి రానుంది. అదే జయ జయ జయహే మూవీ ఫేమ్ బసిల్ జోసెఫ్ నటించిన 'ఫలిమీ'. ఈ ఏడాది నవంబర్ 17న థియేటర్లలో విడుదలైన ఈ మూవీ సూపర్ హిట్‌గా నిలిచింది. ముఖ్యంగా ఈ మూవీ ఫ్యామిలీ ఆడియెన్స్‌ను ఎంతగానో మెప్పించింది. థియేటర్లలో ఎంతగానో మెప్పించిన 'ఫలిమీ ' మూవీ ఇప్పుడు డిజిటల్ స్ట్రీమింగ్ కు వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో ఈ మూవీ స్ట్రీమింగ్ అవుతోంది. మలయాళంతో పాటు తెలుగు, తమిళ, హిందీ మరియు కన్నడ భాషల్లోనూ ఈ స్ట్రీమింగ్ కు అందుబాటులో వచ్చేసింది. నితీష్ సహదేవ్ తెరకెక్కించిన ఫలిమీ మూవీలో బసిల్ జోసెఫ్ తో పాటు జగదీశ్, మంజూ పిళ్ళై, సందీప్ ప్రదీప్, మీనరాజ్ మరియు రైనా రాధాకృష్ణ వంటి వారు ముఖ్య పాత్రలు పోషించారు.ఫలిమీ కథ విషయానికి వస్తే.. మిడిల్ క్లాస్ ఫ్యామిలీ నేపథ్యంలో తీసిన రోడ్ జర్నీ మూవీ ఇది. అనూప్ ఒక డబ్బింగ్ ఆర్టిస్ట్ గా పని చేస్తుంటాడు. ఇంట్లో ఖాళీగా ఉండే తండ్రి, ఒక ప్రింటింగ్ ప్రెస్‌లో పని చేసే తల్లి, అలాగే విదేశాలకు వెళ్లాలనుకునే తమ్ముడు మరియు కాశీకి పోవాలని ప్రయత్నాలు చేసే తాతయ్య.. ఇది అనూప్ ఫ్యామిలీ స్టోరీ. 15 మంది అమ్మాయిలను చూసిన తర్వాత అనూప్ కు పెళ్లి కుదురుతుంది. అయితే నిశ్చితార్థం రోజున జరిగిన ఒక సంఘటనతో ఆ పెళ్లి ఆగిపోతుంది. ఆ తర్వాత కుటుంబ సభ్యులందరూ కాశీ కి వెళ్లిపోతారు. మరి కాశీ ప్రయాణంలో అనూప్ కుటుంబ సభ్యులకు ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయన్నదే ఈ సినిమా కథ..

## నటనలో ఉండే టెక్నిక్ క్యాచ్ చేయాలి!

హైదరాబాద్, డిసెంబర్ 20(అక్షరం న్యూస్):
నటుడు వినోద్ నువ్వుల ఆధ్వర్యంలో నడుస్తున్న వినోద్ ఫిల్మ్ అకాడమీ దినదిన ప్రవర్ధమానమై మరింత ఎదగాలని ప్రముఖ పారిశ్రామికవేత్త సినీ నిర్మాత కృష్ణాజిల్లా లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ పుట్టగుంట వెంకట సతీష్ అన్నారు. మంగళవారం ప్రసాద్ ల్యాబ్స్ లో జరిగిన వినోద్ ఫిల్మ్ అకాడమీ తృతీయ వార్షికోత్సవం కార్యక్రమంలో ఆయన ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఇక కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ దర్శకుడు శివ నాగేశ్వరరావు మాట్లాడుతూ అకాడమీతో తన అనుబంధాన్ని పంచుకున్నారు. ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పుడే విజయం వరిస్తుందని ప్రముఖ నటుడు, దర్శకుడు శ్రీదేవి ప్రసాద్ పేర్కొన్నారు. ఇక నటుడు ప్రదీప్ మాట్లాడుతూ నటనలో ఉండే టెక్నిక్ క్యాచ్ చేయాలని అన్నారు. ఈ క్రమంలోనే వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలి అని ప్రముఖ దర్శకుడు ఏ మోహన్ గాంధీ విద్యార్థులను ఆశీర్వదించారు. మరో పక్క దొరసాని సినిమా దర్శకుడు కేవీఆర్ మహేంద్ర మాట్లాడుతూ తాను ఎల్లప్పుడూ కొత్త నటులకు అవకాశం ఇస్తూ ఉంటానని ప్రకటించారు. మాటల రచయిత లక్ష్మీ భూపాల్ మాట్లాడుతూ సినీ పరిశ్రమలో కోటి మంది మాత్రమే ఉంటారని అందులో తాము ఉండడం ఎంతో అదృష్టమని అన్నారు. అకాడమీ వ్యవస్థాపకుడు వినోద్ ప్రసంగిస్తూ.. తమ సంస్థ అందరికీ అందుబాటులో ఉందన్నారు. ఇక ఈ కార్యక్రమంలో ప్రముఖ టెక్నాలజీ నిపుణులు నల్లమోతు శ్రీధర్, జబర్దస్త్ అప్పారావు, నటుడు సతీష్ , టిఎంటి డి ఎ యూ అధ్యక్షుడు రాజశేఖర్ ,బబ్లు, ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు. అకాడమీ ప్రిన్సిపాల్ కిషోర్ దాస్ వందన సమర్పణ చేయగా అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

## రష్మిక డీప్ ఫేక్ వీడియో కేసులో నలుగురు అరెస్ట్

హైదరాబాద్, డిసెంబర్ 20(అక్షరం న్యూస్):
ఇటీవల సినీ తారల డీప్ ఫేక్ వీడియోలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్న సంగతి తెలిసిందే.. అవి సోషల్ మీడియాలో ఎంత దుమారం రేపాయో తెలిసిందే.. నిందితులు మొదట నేషనల్ క్రష్ రష్మిక మందన్నాను టార్గెట్ చేశారు. మొన్నటి వరకు ఆమెకు సంబంధించిన బ్లాక్ డ్రెస్? డీప్ ఫేక్ వీడియో నెట్టింట వీడియో చక్కర్లు కొట్టింది.. ఆ తర్వాత పలు ప్రముఖ హీరోయిన్ల వీడియోలను కూడా రిలీజ్ చేశారు.. ఈ విషయాన్ని ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది.. నిందితులను వెంటనే పట్టుకోవాలని అధికారులను ఆదేశించింది.. ఏఐ సాయంతో రష్మిక మందన్న ముఖాన్ని మార్ఫింగ్ చేసి వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ వీడియోపై రష్మికతో పాటు సినీ పరిశ్రమలోని ప్రముఖులు, పొలిటికల్ లీడర్స్ సీరియస్ అయ్యారు. రష్మిక తర్వాత అలియా భట్, కత్రీనా కైఫ్, ప్రియాంక చోప్రా స్టార్ హీరోయిన్ల డీప్ ఫేక్ వీడియోస్ సైతం వైరలయ్యాయి. అయితే ఈ వీడియోస్ అన్ని ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ సాయంతో చేసినట్లు గుర్తించారు. టెక్నాలజీ సాయంతో డీప్ ఫేక్ వీడియోస్ చేయడంపై అమితాబ్ బచ్చన్ సైతం అసహనం వ్యక్తం చేశారు. ఇలాంటి వీడియోస్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అభిమానులు, ప్రముఖులు డిమాండ్ చేశారు.. రష్మిక డీప్ ఫేక్ వీడియో ఘటనను సీరియస్?గా తీసుకున్న పోలీసులు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలోనే తాజాగా రష్మిక డీప్ ఫేక్ వీడియో కేసులో నలుగురిని అదుపులోకి తీసుకున్నారు ఢిల్లీ పోలీసులు. ఆ నలుగురు ఈ వీడియోను అప్‌లోడ్ చేసినట్టు గుర్తించారు.. అయితే అసలు కుట్రదారుడు కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.. ఇక సినిమాల విషయానికొస్తే.. బాలీవుడ్ యానిమల్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. ఆ సినిమా భారీ విజయాన్ని అందుకుంది.. ఇక ప్రస్తుతం తెలుగు, తమిళంలో బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో బిజీగా ఉంది. అటు లతో బిజీగా ఉంటూనే.. ఇటు సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది రష్మిక. ప్రస్తుతం రష్మిక పుష్ప 2, ది గర్ల్ ఫ్రెండ్ ల్లో నటిస్తుంది..

## ఓటీటీలోకి నితిన్ ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్

హైదరాబాద్, డిసెంబర్ 20(అక్షరం న్యూస్): టాలివుడ్ యంగ్ హీరో నితిన్, సెన్సేషన్ హీరోయిన్ శ్రీలీలా నటించిన లేటెస్ట్ మూవీ ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్.. డిసెంబర్ 8వ తేదీన థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు వక్కంతం వంశీ దర్శకత్వం వహించారు.. ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంటుందని అనుకున్న పెద్దగా జనాలను ఆకట్టుకోలేదు.. స్టార్ హీరో నితిన్ పాత్ర జనాలకు అంతగా నచ్చలేదని తెలుస్తుంది.. దాంతో అనుకున్న హిట్ ను అందుకోలేక పోయింది.. ఇక సీనియర్ హీరో రాజశేఖర్ కూడా ఈ సినిమాలో క్యామియో అప్పియరెన్స్ ఇచ్చారు. హారీస్ జైరాజ్ సంగీతం, కామెడీ వంటివి అన్నీ కు మంచి బజ్‌ను తెచ్చిపెట్టాయి. రిలీజ్‌కు ముందు విడుదలైన పాటలు, ట్రైలర్ చిత్రంపై అంచనాలు పెంచాయి.

# నేషనల్ స్పోర్ట్స్ అవార్డ్స్‌ను ప్రకటించిన కేంద్రం

- షమీకి అర్జున అవార్డు
- ఏపీ బ్యాడ్మింటన్ స్టార్‌కు ఖేల్ రత్న

హైదరాబాద్, డిసెంబర్ 20(అక్షరం న్యూస్):
2023 సంవత్సరానికి గానూ నేషనల్ స్పోర్ట్స్ అవార్డులు ప్రకటించింది కేంద్రం. ఇండియాలో క్రీడా రంగంలో అతిపెద్ద పురస్కారం 'ఖేల్ రత్న'కు ఇద్దరు బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఎంపికయ్యారు. సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ చంద్రశేఖర్ శెట్టికి ఈ అవార్డును ప్రకటించారు. ఇక.. 26 మందికి అర్జున అవార్డ్స్ ను ప్రకటించింది కేంద్రం. అందులో క్రికెటర్ మహమ్మద్ షమీకి అర్జున అవార్డు లభించింది. ఈ జాబితాలో పారా ఆర్చర్ శీతల్ దేవి పేరు కూడా ఉంది. అంతేకాకుండా.. ఏపీకి చెందిన టీమిండియా అంధుల క్రికెట్ కెప్టెన్ ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి కూడా అర్జున అవార్డుకు ఎంపికయ్యారు. పవన్ కుమార్ (కబడ్డీ), సునీల్ కుమార్ (రెజ్లింగ్), వైశాలి (చెస్) అవార్డుకు ఎంపికయ్యారు. త్వరలో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు అందుకోనున్నారు. కాగా.. సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా బ్యాడ్మింటన్‌లో భారత జెండాను ఎగురవేశారు. హాంగ్‌జౌ వేదికగా జరిగిన ఆసియా గేమ్స్‌లో ఈ జోడీ భారత్‌కు చారిత్రాత్మక విజయాన్ని అందించింది. మరోవైపు.. 2023 ప్రపంచకప్‌లో మహమ్మద్ షమీ అద్భుత బౌలింగ్ ప్రదర్శన చేశాడు. ఈ




ప్రపంచకప్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు.

### జాతీయ క్రీడా పురస్కారాల విజేతలు..

మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న..
చిరాగ్ శెట్టి- సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి (బ్యాడ్మింటన్).

### అర్జున అవార్డులు:

ఓజాస్ ప్రవీణ్ డియోటాలే (ఆర్చరీ) అదితి గోపీచంద్ స్వామి (ఆర్చరీ) మురళీ శ్రీశంకర్ (అథ్లెటిక్స్)
పారుల్ చౌదరి (అథ్లెటిక్స్), మొహమీద్ హుసాముద్దీన్ (బాక్సింగ్), ఆర్ వైశాలి (చెస్), మహ్మద్ షమీ (క్రికెట్),
అనుష్ అగర్వాలా (ఈక్వెస్ట్రియన్), దివ్యకృతి సింగ్ (ఈక్వెస్ట్రియన్ డ్రెస్సేజ్), దీక్షా దాగర్ (గోల్ఫ్), క్రిషన్ బహదూర్ పాఠక్ (హాకీ),సుశీల చాను (హాకీ), పవన్ కుమార్ (కబడ్డీ), రీతు నేగి (కబడ్డీ), నస్రీన్ (ఖోఖో),
పింకీ (లాన్ బౌల్స్),ఐశ్వరీ ప్రతాప్ సింగ్ తోమర్ (షూటింగ్),ఈషా సింగ్ (షూటింగ్),హరీందర్ పాల్ సింగ్ సంధు (స్క్వాష్),ఐహికా ముఖర్జీ (టేబుల్ టెన్నిస్),
సునీల్ కుమార్ (రెజ్లింగ్),ఆంటిమ్ (రెజ్లింగ్),
నౌరెమ్ రోషిబినా దేవి ( ఉషు),శీతల్ దేవి (పారా ఆర్చరీ),ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి (బ్లైండ్ క్రికెట్),
ప్రాచీ యాదవ్ (పారా కానోయింగ్).ద్రోణాచార్య అవార్డు (రెగ్యులర్ కేటగిరీ):లలిత్ కుమార్ (రెజ్లింగ్),
ఆర్‌బీ రమేష్ (చెస్),మహావీర్ ప్రసాద్ సైనీ (పారా అథ్లెటిక్స్),శివేంద్ర సింగ్ (హాకీ), గణేష్ ప్రభాకర్ దేవ్రుఖ్కర్ (మల్లాఖాంబ్).

### ద్రోణాచార్య అవార్డు (లైఫ్ టైమ్ కేటగిరీ):

జస్కిరత్ సింగ్ గ్రేవాల్ (గోల్ఫ్) భాస్కరన్ ఇ (కబడ్డీ),
జయంత కుమార్ పుషీలాల్ (టేబుల్ టెన్నిస్).

### ధ్యాన్ చంద్ జీవిత సాఫల్య పురస్కారం:

మంజుషా కన్వర్ (బ్యాడ్మింటన్) వినీత్ కుమార్ శర్మ (హాకీ) కవిత సెల్వరాజ్ (కబడ్డీ)

# సెక్యూరిటీ గార్డ్ కుమారుడిపై కోట్ల వర్షం

హైదరాబాద్, డిసెంబర్ 20(అక్షరం న్యూస్):
ఇండియన్ ప్రీమియర్ లీగ్ ద్వారా చాలా మంది ఆటగాళ్లు తమ అదృష్టాన్ని మార్చుకున్నారు. కొంతమంది ఆటగాళ్లు ఐపీఎల్ ద్వారా జాతీయ జట్టులోకి ఎంట్రీ ఇవ్వగా, మరికొందరు ఆటగాళ్లు తమ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకున్నా రు. ఇలా ఒక్కరోజులో కోటీశ్వరులుగా మారిన ఆటగాళ్ల జాబితాలోకి రాబిన్ మింజ్ కొత్త చేరిక. ఈ ఐపీఎల్ వేలంలో జార?ండ్ తరపున రాబిన్ మింజీ రూ.20 లక్షల బేస్ ధరతో వేలం బరిలో నిలిచాడు. రాబిన్ మింజీ పేరు వినిపించడంతో గుజరాత్ టైటాన్స్ కొనుగోలుపై ఆసక్తి చూపింది. ఆ తర్వాత %జూఖ%, ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ కూడా వేలం వేశాయి. దీంతో రూ. 20 లక్షలు ఉన్న రాబిన్ మింజ్ నికర విలువ రూ.3 కోట్లు దాటింది. చివరకు గుజరాత్ టైటాన్స్ జట్టుకు రూ.3.6 కోట్లతో దక్కించుకుంది. దీంతో ఈ జార?ండ్ యువ వికెట్ కీపర్ కం బ్యాట్స్‌మన్ కూడా అవకాశం వస్తే సత్తా చాటేందుకు సిద్ధమయ్యాడు. ఈసారి రాబిన్ మింజీ గుజరాత్ టైటాన్స్ జట్టులో కనిపించనున్నాడు. రాబిన్ మింజ్ తండ్రి రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్. ప్రస్తుతం రాంచీలోని



ముండా విమానాశ్రయంలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నారు. ఇప్పుడు తన కొడుకు ఐపీఎల్ లాంటి పెద్ద లీగ్‌కి ఎంపిక కావడంపై సంతోషం వ్యక్తం చేశాడు. రాబిన్ మింజే 21 ఏళ్ల యువ వికెట్ కీపర్. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన తర్వాత, మింజ్ క్రికెట్‌పై తన దృష్టిని కేంద్రీకరించాడు. ఫలితంగా, అతను జులైలో ముంబై ఇండియన్స్ %ఖఖ% పర్యటనకు ఎంపికయ్యాడు. అతను %ఖ-19, ఖ%-25 జార?ండ్ జట్టుకు కూడా నాయకత్వం వహించాడు. టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీకి రాబిన్ మింజే వీరాభిమాని. ధోనీ వికెట్లు కీపింగ్ చేసే విధానం నాకు చాలా ఇష్టం అంటూ చెప్పుకొచ్చాడు. "నేను ధోని ప్రశాంత స్వభావం, నాయకత్వం నుంచి ప్రేరణ పొందాను" అంటూ రాబిన్ మింజ్ చెప్పుకొచ్చాడు. మొత్తానికి గత కొన్నేళ్లుగా చేసిన నిరంతర ప్రయత్నాల వల్ల ఇప్పుడు రాబిన్ మింజ్ అదృష్టవంతుడయ్యాడు. మరి ఈ అదృష్టాన్ని యువ వికెట్ కీపర్ దండిగ ఎలా ఉపయోగించుకుంటాడో చూడాలి.

గుజరాత్ టైటాన్స్ జట్టు: డేవిడ్ మిల్లర్, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), మాథ్యూ వేడ్, వృద్ధిమాన్ సాహా, కేన్ విలియమ్సన్, అభినవ్ మనోహర్, బి. సాయి సుదర్శన్, దర్శన్ నల్కండే, విజయ్ శంకర్, జయంత్ యాదవ్, రాహుల్ తెవాటియా, మహమ్మద్ షమీ, నూర్ అహ్మద్, సాయి కిషోర్, రషీద్ ఖాన్ జాషువా లిటిల్, మోహిత్ శర్మ. అజ్మతుల్లా ఒమర్జాయ్, ఉమేష్ యాదవ్, షారుక్ ఖాన్, సుశాంత్ మిశ్రా, కార్తీక్ త్యాగి, మానవ్ సుతార్, స్పెన్సర్ జాన్సన్, రాబిన్ మింజ్.

# రోహిత్ బ్యాటింగ్ చేస్తాడు: ఆకాశ్ అంబానీ

హైదరాబాద్, డిసెంబర్ 20(అక్షరం న్యూస్):
దుబాయ్ వేదికగా మంగళవారం ఐపీఎల్ 2024కు సంబదించిన వేలం జరిగిన విషయం తెలిసిందే. ఈ మినీ వేలం దుబాయ్‌లోని కోకాకోలా ఎరీనాలో జరగ్గా.. భారీగానే అభిమానులు అక్కడకు వచ్చారు. అందులో ముంబై ఇండియన్స్ ఫ్యాన్స్ కూడా చాలా మందే ఉన్నారు. ముంబై ఫ్రాంచైజీ యజమాని ఆకాశ్ అంబానీ వేలం అనంతరం బయటికి రాగానే.. 'రోహిత్ శర్మను మళ్లీ కెప్టెన్‌గా చేయండి' అని గట్టిగా అరిచారు. అందుకు ఆకాశ్ సమాధానం ఇస్తూ.. 'అస్సలు ఆందోళన వద్దు. రోహిత్ బ్యాటింగ్ చేస్తాడు' అని చెప్పాడు. ఇందుకు సబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ మార్పు ఆ జట్టు అభిమానులను షాక్‌కు గురి చేసింది. ఐదు టైటిళ్లను అందించిన రోహిత్ శర్మను తప్పించి.. హార్దిక్ పాండ్యాను సారథిగా నియమించడం హిట్‌మ్యాన్ అభిమానులకు మింగుడుపడడం లేదు. దీంతో సోషల్ మీడియా వేదికగా ముంబై ఫ్రాంచైజీపై మండిపడుతున్నారు. చాలా మంది ఫాన్స్ ముంబై జట్టు సోషల్ మీడియా ఖాతాలను అన్‌ఫాలో చేశారు. అసంతృప్తిలో ఉన్న హిట్‌మ్యాన్ ఫాన్స్.. ముంబై ఫ్రాంచైజీ యజమాని ఆకాశ్ అంబానీ కనిపించగానే మళ్లీ కెప్టెన్ చేయండి అని పెద్దగా నినాదాలు చేశారు. 2013 సీజన్‌లో ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా రోహిత్ శర్మ నియమించబడ్డాడు. అదే ఏడాది రోహిత్ ముంబైకి మొట్టమొదటి ఐపీఎల్ టైటిల్ అందించాడు. 2015, 2017, 2019, 2020లో ముంబైకి రోహిత్ టైటిల్ అందించాడు. గత మూడు సీజన్‌లలో ముంబై పేలవ ప్రదర్శన చేసింది. రోహిత్ సారథ్యంలో 2021, 2022లో గ్రూప్ దశ నుంచే ఇంటిదారి పట్టిన ముంబై.. 2023లో ఫైనల్‌కు అర్హత సాధించడంలో విఫలమైంది. దాంతో ముంబై రోహిత్ స్థానంలో హార్దిక్ పాండ్యాను సారథిగా నియమించింది.



# సలార్ సీక్రెట్స్ బయటపెట్టిన నిర్మాత


హైదరాబాద్, డిసెంబర్ 20(అక్షరం న్యూస్):
పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తోన్న భారీ బడ్జెట్ యాక్షన్ థ్రిల్లర్ 'సలార్ పార్ట్ 1 సీజ్ ఫైర్'. అన్‌కాంప్రమైజ్డ్ బడ్జెట్‌తో అందరూ ఆశ్చర్యపోయే ప్రొడక్షన్ వేల్యూస్‌తో ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హొంబలే ఫిలిమ్స్ బ్యానర్‌పై విజయ్ కిరగందూర్ నిర్మించాడు. సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందగా డిసెంబర్ 22న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగా 'సలార్ సీజ్ ఫైర్' మూవీ జర్నీ గురించి హొంబలే ఫిలిమ్స్ విజయ్ కిరగందూర్ కీలకమైన విషయాలను తెలియజేశారు. మేం సలార్ సినిమాను 2021లో ముహూర్తం పెట్టి స్టార్ట్ చేశాం, కానీ తర్వాత కోవిడ్ సెకండ్ వేవ్ స్టార్ట్ అయ్యింది. కోవిడ్ వేవ్స్ కారణంగా సినిమా షూటింగ్ స్టార్ట్ చేయడానికి సమయం తీసుకున్నాం. 2022లో పూర్తి స్థాయి షూటింగ్ ప్రారంభమవగా ఈ ఏడాది జనవరిలో షూటింగ్‌ను పూర్తి చేశాం. తర్వాత పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ స్టార్ట్ చేశాం, అయితే ఐదు భాషల్లో సినిమాను విడుదల చేయాలనుకున్నాం కాబట్టి చాలా జాగ్రత్తలు పాటిస్తూ వచ్చాం. అందులో డబ్బింగ్, సీజీ వర్క్ ఇలా అన్నింటికీ సమయం పట్టింది, అందుకే సినిమాను డిసెంబర్‌లో రిలీజ్ చేస్తున్నాం. మా హొంబలే ఫిలిమ్స్ తొలిసారి తెలుగు హీరో ప్రభాస్‌గారితో వర్క్ చేశాం అయితే మిగిలిన టీమ్ అంతా పాతదే. ప్రశాంత్ నీల్, రవి బస్రూర్, ఆర్ట్ డైరెక్టర్ వీళ్లంతా హొంబలేతో అనుబంధం ఉన్నవాళ్లే. అయితే సినిమాపై ఉన్న ఎక్స్‌పెక్టేషన్స్‌తో మేకింగ్‌ను ఛాలెంజింగ్‌గా తీసుకుని తెరకెక్కించాం, ప్రభాస్ చాలా మంచి వ్యక్తి, అందువల్లనే ఈ జర్నీ మాకొక మెమొరబుల్ ఎక్స్‌పీరియెన్స్‌నిచ్చింది మరీ ముఖ్యంగా సినిమా 90 శాతం షూటింగ్‌ని తెలంగాణ, ఏపీలో చిత్రీకరించాం. మేకింగ్ పరంగా ఛాలెంజెస్ అంటే పెద్దగా లేవు. అయితే కెజియఫ్ వంటి భారీ హిట్ మూవీ తర్వాత మా బ్యానర్‌లో ప్రభాస్ నటిస్తుండటం, ప్రశాంత్ నీల్ ఆ సినిమాను డైరెక్ట్ చేస్తుండటంతో సినిమాపై అంచనాలు పీక్స్‌లో ఉన్నాయి. సలార్ కోసం ఓ కొత్త ప్రపంచాన్ని క్రియేట్ చేసి, దాని కోసం మేకింగ్ పరంగా ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు, మేకింగ్‌లో ఇలాంటి సవాళ్లు తప్ప, మరేం ఎదురు కాలేదు.నేను నిర్మాతగా చేసిన తొలి సినిమా నిన్నిందలే, సెకండ్ మూవీ మాస్టర్ పీస్, తర్వాత రాజకుమార అయితే ఇవన్నీ మంచి విజయాలను సాధించాయి. రాజకుమార అయితే సూపర్ డూపర్ హిట్, ఇక నా నాలుగో సినిమా కె.జి.యఫ్1 తర్వాత యువరత్న, కె.జి.యఫ్ 2, కాంతార సినిమాలను రూపొందించా. ఇప్పుడు సలార్‌తో మీ ముందుకు రాబోతున్నా, ఒక్కో మూవీ ఒక్కో అనుభవాన్ని నేర్పించింది. ప్రతీ విషయం నాకు




మంచిగానే అనిపిస్తుంది. తొలి రోజు నేను ఇక్కడ జర్నీ స్టార్ట్ చేసినప్పుడు నిర్మాతగా నాకున్న నాలెడ్జ్‌కి ఇప్పుడు నాకున్న నాలెడ్జ్‌కి చాలా తేడా ఉంది, ముఖ్యంగా నెట్ వర్క్ పెరిగింది. అవును కానీ నిర్మాతగా నా ఆలోచనా విధానంలో మార్పు లేదు. ఇండియన్ సినీ ఇండస్ట్రీ రేంజ్‌ని నెక్ట్స్ రేంజ్‌కి తీసుకెళ్లాలనేదే నా ఆలోచన, మన సంస్కృతి, సంప్రదాయాలు, భాషలు అన్నీ వేరువేరుగా ఉంటాయి, అయితే అన్నీ కలిస్తేనే ఇండియన్ సినీ ఇండస్ట్రీ అవుతుంది. దాన్ని గ్లోబెల్ రేంజ్‌కి తీసుకెళ్లాలనేదే నా అభిప్రాయం, అంతే తప్ప ఇది తెలుగు, ఇది కన్నడ సినిమా అని ఆలోచించడం లేదు.ప్రశాంత్ నీల్ నాకొక డైరెక్టర్‌గా పరిచయం అయ్యారు, తర్వాత ఫ్రెండ్, తర్వాత క్లోజ్ ఫ్రెండ్ అయ్యారు. ఇప్పుడు ఫ్యామిలీ మెంబర్ అయిపోయాడు, సినిమా విషయానికి వస్తే తనకున్న క్రియేటివిటీకి నేనొక ఫ్లాట్ ఫామ్ మాత్రమే. తన క్రియేటివిటీకి ఏం కావాలనే విషయాలు సమకూర్చటం అనేది నిర్మాతగా నా బాధ్యత, దాన్ని నేను పూర్తి చేస్తున్నా. అలాగే ప్రొడక్షన్, మార్కెటింగ్‌లలో తన ఇన్‌వాల్వ్ కాడు. ఇలా ఇద్దరి మధ్య మంచి అనుబంధం, అవగాహనతో ముందుకెళ్తున్నాం, ఒకవైపు మా ప్రయాణం డైరెక్టర్‌గా, ప్రొడ్యూసర్‌గా ఉంటుంది అలాగే మరో వైపు ఇద్దరం మంచి స్నేహితులం.

ఆడియన్స్ నుంచి కె.జి.యఫ్ సినిమాకు వచ్చిన రెస్పాన్స్ గురించి మాటల్లో ఎంత చెప్పినా తక్కువే, కన్నడతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, హిందీ ఆడియెన్స్‌లోనూ మంచి గుర్తింపు దక్కింది అయితే మమ్మల్ని చూసే విధానం మారింది. మాపై వాళ్లు చూపించిన ప్రేమాభిమానాలు, చూపించిన నమ్మకం మాలో మరింత బాధ్యతను పెంచాయి, అందుల్ల వాళ్లకి నచ్చేలా సినిమాలు చేయాలని ముందుకు వెళ్తున్నాం, మంచి సినిమాలు ఇవ్వాలనే కారణంగా మంచి కథలు ఎంచుకోవడంలో కాస్త ఆలస్యమవుతుంది తప్ప మరోటి కాదు.నిజానికి కెజియఫ్ 1 ని స్టార్ట్ చేసినప్పుడు రెండో భాగం చేయాలని అనుకోలేదు, షూటింగ్ స్టార్ట్ అయిన తర్వాత అందులోని కంటెంట్‌ని గమనించిన డైరెక్టర్ టీమ్ అంతటినీ పిలిపించి కూర్చొని మాట్లాడారు. ఈ సినిమాను చేస్తే కుదించి చెప్పాలి, లేదా రెండు భాగాలుగా చేయాలని ఆయన అన్నారు. అలా కె.జి.యఫ్ 2 స్టార్ట్ చేశాం. అయితే కాంతార విషయంలో అలా కాదు, మా దగ్గర రెండు, మూడు కథలున్నాయి. అయితే కర్ణాటకలో ఎక్కడో మారుమూల ఉండే ఓ ప్రాంతానికి చెందిన ప్రజల సాంప్రదాయాన్ని, నమ్మకాన్ని ఇతరుల ఎలా తీసుకుంటారా? అని అనుకున్నాం. అయితే కొత్త ప్రయత్నం కదా, చేద్దామని కాంతార చేయగా ఆడియన్స్ నుంచి సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. ఆ తర్వాత 'కాంతార చాప్టర్ 1'ను చేయాలని అనుకుని స్టార్ట్ చేశాం, రెండు, మూడు పార్టులుగా రూపొందించేంత కంటెంట్ కాంతారలో ఉంది. 'సలార్' విషయంలోనూ అంతే, ఇందులో సినిమాను రెండు భాగాలుగా చేసేంత డ్రామా ఉంది, అందువల్లనే రెండు భాగాలుగా రూపొందించాలని అనుకున్నాం. ఎప్పుడైనా నేను చెప్పే మాట ఒకటే, బడ్జెట్ గురించి ఎక్కువగా డిస్కస్ చేయను. కాన్సెప్ట్ ఏంటి? కంటెంట్ ఎలా ఉంది. డైరెక్టర్ ఎవరు? డైరెక్టర్ చెప్పే కథ సెట్ అవుతుందా? ఎలా ఎగ్జిక్యూట్ చేస్తారు? స్టోరీ సీక్వెన్స్ కరెక్ట్‌గా ఉందా? ఈ సినిమా తీయడానికి ఇది కరెక్ట్ సమయమేనా? అనే విషయాలపై ఒకటికి పదిసార్లు ఆలోచిస్తా, ఆ తర్వాత నిర్ణయం తీసుకుంటా, కాంతార మినిమం బడ్జెట్‌తో చేశాం. ఆ సినిమా కావొచ్చు, మరో బిగ్ బడ్జెట్ మూవీ కావొచ్చు, నేను బడ్జెట్ ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వను. నాకు స్టోరీ, డైరెక్టర్ ముఖ్యం. ప్రభాస్ ఓ సూపర్ స్టార్, పాన్ ఇండియా రేంజ్‌లో ప్రశాంత్ నీల్ పెద్ద డైరెక్టర్. ఆయనకొక ఇమేజ్ క్రియేట్ అయ్యింది. వీరిద్దరి కాంబినేషన్‌లతో సినిమా అంటే ఎలా ఉండబోతుందోనని ఫ్యాన్స్, ప్రేక్షకులతో పాటు ఇండస్ట్రీ వర్గాలు సైతం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. కెజియఫ్ తర్వాత ప్రశాంత్ నీల్ ఎలాంటి కథను చూపించబోతున్నాడో, ప్రభాస్‌ను ఎలా చూపించబోతున్నారనే అందరూ ఎగ్జయిట్ గా చూస్తున్నారు. టైట్ టైమ్ షెడ్యూల్ లో ఉన్నాం, ఓ వైపు ప్రభాస్, మరో వైపు ప్రశాంత్ నీల్ ఇద్దరూ బిజీగా ఉన్నారు. సినిమా రిలీజ్ తర్వాత గ్రాండ్ సక్సెస్ ఈవెంట్‌ను కండెక్ట్ చేస్తాం అని ఇంటర్వ్యూ ముగించారు చిత్ర నిర్మాత విజయ్ కిరగందూర్.

## బాలీవుడ్‌లో నెక్ట్స్ 1000 కోట్లు కొట్టేదెవరు..?




హైదరాబాద్, డిసెంబర్ 20(అక్షరం న్యూస్):యానిమల్ కు 1000 కోట్లు వస్తాయా లేదా..? రణ్‌బీర్ కపూర్ అభిమానులతో పాటు బాలీవుడ్‌లోనూ భీభత్సమైన చర్చ జరుగుతుంది దీనిపై ఇప్పుడు. మూడో వీకెండ్ కూడా రెచ్చిపోయాడు యానిమల్. ఇంతగా జోరు చూపిస్తున్నా.. 1000 కోట్లైతే కాస్త కష్టమే. మరి యానిమల్‌ను ఆ రికార్డుకు దూరం చేస్తున్నదెవరు..? బాలీవుడ్‌లో నెక్ట్స్ 1000 కోట్లు కొట్టేదెవరు..? 1000 కోట్లు అంటే ఒకప్పుడు నోరెళ్లబెట్టేవాళ్లేమో కానీ ఇప్పుడంత సీన్ లేదు. కాస్త బాగుండి.. పాన్ ఇండియన్ మార్కెట్ ఉంటే చాలు వద్దన్నా 1000 కోట్లు వచ్చేస్తున్నాయి. అయితే బాలీవుడ్ లకు మాత్రం కాస్త దూరంగానే ఉంది ఈ రికార్డ్. ఎందుకంటే బాహుబలి, కేజియఫ్, ట్రిపుల్ ఆర్ హిందీ నుంచే వందల కోట్లు వసూలు చేస్తే.. హిందీ లకు ఇక్కడ్నుంచి 100 కోట్లు కూడా రావట్లేదు. సౌత్ నుంచి పెద్దగా సపోర్ట్ లేకపోయినా.. తన ఓవర్సీస్ స్టామినాతో జవాన్, పఠాన్‌తో 1000 కోట్లు కొట్టారు షారుక్ ఖాన్. కానీ రణ్‌బీర్ కపూర్ మాత్రం ఆ మ్యాజిక్ చేయలేకపోతున్నారు. అయినా కూడా తన మార్కెట్‌కు మించి యానిమల్‌తో 850 కోట్లు వసూలు చేసారు ఈ హీరో. కానీ 1000 కోట్లు మాత్రం కష్టమే. ఎందుకంటే డిసెంబర్ 21న డంకీ, 22న సలార్‌తో పాటు ఆక్వామెన్ వస్తున్నాయి. 1000 కోట్లకు మరో 150 కోట్ల దూరంలో ఆగిపోయింది యానిమల్. సలార్, డంకీ వచ్చిన తర్వాత యానిమల్‌కు థియేటర్స్ భారీగా తగ్గిపోతాయి కాబట్టి థౌజెండ్ వాలా పేల్చడం కాస్త కష్టమే. సౌత్ నుంచి అన్ని భాషల్లో కలిపి 100 కోట్ల వరకే వచ్చాయి. అదే 200 కోట్లు వచ్చుంటే.. 1000 టచ్ అయ్యేదేమో..? 2023 పూర్తవ్వడానికి మరో 10 రోజుల టైమ్ ఉంది. మరి చూడాలిక.. సలార్, డంకీల్లో ఎవరు థౌజెండ్ వాలా పేలుస్తారో..?

## సమంతకు కోటి రూపాయలు ఇస్తారట!!

హైదరాబాద్, డిసెంబర్ 20(అక్షరం న్యూస్):
సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్ సమంతకి సంబంధించిన వార్తలు ఈ మధ్యకాలంలో ఎక్కువగా వస్తున్నాయి. మరీ ముఖ్యంగా సమంత ఇండస్ట్రీకి వచ్చి స్టార్ హీరోయిన్ మారిన తర్వాత ..నాగచైతన్యను ప్రేమించి పెళ్లి చేసుకుంది. పెళ్లి తర్వాత విడాకులు తీసుకున్న విషయం కంటే.. ఆ తర్వాతనే ఆమెకు ఇంకా ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగిపోయింది. అయితే కొంతమంది ఆమెను పొగుడుతుంటే.. మరి కొంతమంది మాత్రం బూతులు తిడుతున్నారు. ఇవేవీ పెద్దగా పట్టించుకోని సమంత తన పని తాను చేసుకుపోతూ ఉంటుంది. రీసెంట్ గా సమంతకి సంబంధించిన ఓ విషయం వైరల్ అవుతుంది. మయోసైటిస్ వ్యాధికి గురైన తర్వాత సినిమాలకు కొంత కాలం బ్రేక్ ఇచ్చింది. విడాకులు తీసుకున్న తర్వాత ఆమెకు ఎలా అని డబ్బులు వస్తున్నాయి..? అంత లగ్జరీయస్ లైఫ్ గడపడానికి ఆమెకు ఎవరు మనీ ఇస్తున్నారు అనే విషయం వైరల్ అవుతోంది. అయితే సమంతకు ఇన్ స్టాగ్రామ్ లో ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువే. దాదాపు 28.4 మిలియన్ల మంది ఫాలోవర్స్ ఉన్నారు. ఆ కారణంగానే బడా బడా ప్రొడక్ట్స్ వాళ్లు ఆమెతో పబ్లిసిటీ చేయించుకుంటారు. ఒక సినిమాకి మూడు కోట్లు, నాలుగు కోట్లు తీసుకుని సమంత ఒక యాడ్ ప్రమోట్ చేస్తే దాని నుంచి ఆమెకు దాదాపు కోటి రూపాయలు పైనే వస్తుందట. అలా నెలకు ఒక మూడు రెండు యాడ్స్ చేసుకున్న చాలు ఆమెకు ఒక సినిమా చేసిన రెమ్యునరేషన్ వచ్చేస్తుంది. దాంతోనే సమంత అంత లగ్జరీయస్ గా బతుకుతుంది అంటూ ఓ న్యూస్ వైరల్ అవుతోంది.

# బాలయ్య సినిమాలో మీనాక్షి చౌదరి కీ రోల్ పాత్ర

హైదరాబాద్, డిసెంబర్ 20(అక్షరం న్యూస్):
మిగిలిన సీనియర్ హీరోలతో పోలిస్తే.. బాలయ్య లకు హీరోయిన్ల సమస్య తక్కువగానే ఉంటుంది. ఎందుకంటే ఈయనకు ఆ విషయంలో పెద్దగా పట్టింపు లేదు. కొత్త వాళ్లతోనూ నటించడానికి ఓకే అంటారు. కానీ చాన్నాళ్ల తర్వాత బాలయ్యకు కూడా ఈ సమస్య వచ్చిందిప్పుడు. మరి బాబీ లో హీరోయిన్ ఎవరు..? స్టార్ వైపు వెళ్తున్నారా లేదంటే అప్‌కమింగ్ బ్యూటీకి ఓటేస్తున్నారా..? కొన్నేళ్లుగా అప్‌కమింగ్ హీరోయిన్లతోనే నటిస్తున్నారు బాలయ్య. చాలాకాలం తర్వాత భగవంత్ కేసరిలో కాజల్ లాంటి స్టార్ హీరోయిన్‌తో జోడీ కట్టారు. అయితే అగ్ర దర్శకులతో పని చేస్తున్నపుడు.. హీరోయిన్ల రేంజ్ కూడా అలాగే ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అందుకే బాబీ కోసం ముద్దుగుమ్మల వేట మొదలైంది. పైగా ఇందులో నలుగురు హీరోయిన్లు ఉంటారని తెలుస్తుంది. బాబీ మాఫియా నేపథ్యంలో నడుస్తుందని తెలుస్తుంది. ఇందులోనూ రెండు షేడ్స్ ఉన్న పాత్రల్లో నటిస్తున్నారు బాలయ్య. ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ కోసం ఓ సీనియర్ హీరోయిన్ కావాలి. దానికోసం త్రిష, ప్రియమణిలలో ఒకర్ని ఫైనల్ చేసే ఆలోచనలో ఉన్నారు మేకర్స్. త్రిష భారీ రెమ్యునరేషన్ డిమాండ్ చేస్తుండటంతో.. ప్రియమణికి ఓటేసేలా కనిపిస్తున్నారు దర్శక నిర్మాతలు. చిరంజీవి కు కూడా భారీగానే తీసుకుంటున్నారు త్రిష. వీళ్లు కాకుండా బాలయ్య లో మరో ముగ్గురు హీరోయిన్లు నటిస్తున్నారు. అందులో ఊర్వశి రౌతెలా ఇప్పటికే కన్ఫర్మ్ అయ్యారు. కేవలం స్పెషల్ సాంగ్ కాకుండా కీలక పాత్రలోనూ నటిస్తున్నారీమె. ఇక యంగ్ బ్యూటీ మీనాక్షి చౌదరి సైతం ఓ కీ రోల్ చేస్తున్నట్లు తెలుస్తుంది. మొత్తానికి బాలయ్య లో హీరోయిన్ కన్ఫ్యూజన్ చాలానే ఉందిప్పుడు.



## ప్రత్యక్ష రాజకీయాలలోకి కంగనారనౌత్

హైదరాబాద్, డిసెంబర్ 20(అక్షరం న్యూస్):
ప్రస్తుతం ఎందరో సినీ సెలబ్రిటీలు ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వడం సర్వ సాధారణం. ఇప్పటికే తమ సినిమాలతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న చాలా మంది స్టార్ నటి నటులు తమ పొలిటికల్ జర్నీని మొదలుపెట్టారు.చాలామంది నటి నటులు ప్రజాప్రతినిధులుగా చట్టసభలకు కూడా వెళ్లారు. మరికొందరు వివిధ పార్టీ ల్లో కొనసాగుతూ ప్రజల తరుపున తమ గొంతు వినిపిస్తున్నారు. తాజాగా ఈ గ్లామర్ ప్రపంచంలో నుంచి మరో తార తన రాజకీయ ప్రయాణాన్ని మొదలు పెట్టేందుకు రెడీ అయింది. ఇంతకీ ఆ భామ ఇంకెవరో కాదు.. బాలీవుడ్ క్వీన్ కంగనారనౌత్. ఈ భామ తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సినిమాలు చేస్తూ పాన్ ఇండియా స్థాయి లో ఇమేజ్ సొంతం చేసుకుంది. సామాజిక సమస్యలపై తనదైన శైలి లో స్పందించే కంగనారనౌత్ నిత్యం ఏదో ఒక కామెంట్స్ తో హాట్ టాపిక్‌గా నిలుస్తూ ఉంటుంది. అయితే కంగనా రనౌత్ ఫైనల్ గా ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వబోతుంది. ఈ విషయమై కంగనా తండ్రి అమర్‌దీప్ రనౌత్ క్లారిటీ ఇచ్చేశారు.కంగనా రనౌత్ 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తుందని అమర్‌దీప్ స్పష్టం చేశారు. కంగనా బీజేపీ పార్టీ నుంచి పోటీ చేస్తుందని, ఏ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తుందనేది పార్టీ నిర్ణయిస్తుందని తెలిపారు..

## గుంటూరు కారం 'డెవిల్' కొత్త పాట విడుదల

హైదరాబాద్, డిసెంబర్ 20(అక్షరం న్యూస్):
మహేష్ కథానాయకుడిగా నటిస్తున్న గుంటూరు కారం. నందమూరి కల్యాణ్‌రామ్ హీరోగా నటిస్తున్న డెవిల్. కూ యాక్షన్ డోస్ పెంచుతున్నారు నటి దీపిక పదుకోన్. ణ్‌వీర్‌సింగ్‌కి అరుదైన గౌరవం దక్కింది. ప్రభాస్ సలార్ సెట్లో అడుగుపెట్టగానే అందరిలోనూ ఓ ఎనర్జీ వస్తుందని అన్నారు నటి శ్రుతిహాసన్. మహేష్ కథానాయకుడిగా నటిస్తున్న గుంటూరు కారం. ఈ లోని ఆఖరి పాటను ఈ నెల 21 నుంచి చిత్రీకరించనున్నారు. గుంటూరు కారంలో నాలుగు పాటలతో పాటు ఓ బిట్ సాంగ్ ఉంటుందని అన్నారు మేకర్స్. మాస్ యాక్షన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది గుంటూరు కారం. నందమూరి కల్యాణ్‌రామ్ హీరోగా నటిస్తున్న డెవిల్. అభిషేక్ నామా స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్నారు. ఈ నెల 29న విడుదల కానుంది ఈ . దూరమే తీరమై.. నింగి తాకే నేలని అనే గీతాన్ని లేటెస్ట్ గా విడుదల చేశారు మేకర్స్. బ్రిటిష్ హయాంలో మద్రాస్ ప్రెసిడెన్సీలో జరిగిన కథతో తెరకెక్కుతోంది డెవిల్ కూ యాక్షన్ డోస్ పెంచుతున్నారు నటి దీపిక పదుకోన్. త్వరలోనే ఓ యాక్షన్ థ్రిల్లర్ వెబ్‌సిరీస్‌లో చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వచ్చే ఏడాది షూటింగ్ ప్రారంభం కానుంది. ప్రస్తుతం ఫైటర్ పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నారు దీపిక పదుకోన్ రణ్‌వీర్‌సింగ్‌కి అరుదైన గౌరవం దక్కింది. లండన్‌లోని మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో ఆయన విగ్రహాల్ని ఏర్పాటు చేశారు. ప్రముఖులకు విగ్రహాలుండే చోట, తనకు రెండు విగ్రహాలు ఉండటం ఆనందంగా ఉందని అన్నారు రణ్‌వీర్‌సింగ్. ప్రభాస్ సలార్ సెట్లో అడుగుపెట్టగానే అందరిలోనూ ఓ ఎనర్జీ వస్తుందని అన్నారు నటి శ్రుతిహాసన్. ప్రభాస్‌కీ, ప్రశాంత్ నీల్‌కీ మధ్య ఉన్న కామన్ పాయింట్ అదేనని చెప్పారు. ప్రభాస్‌తో తాను ఎక్కువగా మ్యూజిక్, జనరల్ నాలెడ్జ్ గురించి మాట్లాడేదాన్నని అన్నారు. ప్రభాస్ చాలా ఓపిగ్గా వింటూ, స్మైల్ ఇచ్చేవారని చెప్పారు శ్రుతిహాసన్.



# కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందచేయాలి

- జిల్లాలోని 481 గ్రామ పంచాయతిలు, 4 మున్సిపాలిటీలల్లో వికసిత్ కార్యక్రమంపై ప్రచార కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి...
- భారత ప్రభుత్వ డిప్యూటి సెక్రటరీ, జిల్లా ప్రభారి అధికారి రవిష్ ప్రసాద్...




భద్రాదికొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/డిసెంబర్20/అక్షరంన్యూస్ :

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దారిద్ర్య రేఖకు దిగువనున్న అట్టడుగు వర్గాల దరిచేరాలన్న లక్ష్యంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర చేపట్టినట్లు భారత ప్రభుత్వ డిప్యూటి సెక్రటరీ, జిల్లా ప్రభారి అధికారి రవిష్ ప్రసాద్ తెలిపారు. బుధవారం ఐ డి ఓ సి.కార్యాలయపు మిని సమావేశపు హాలులో రెవెన్యూ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు డా పి రాంబాబు, జి.మధుసూదన్ రాజులతో కలసి బ్యాంకు, వ్యవసాయ, ఉద్యాన, విద్యా, వైద్య, గిరిజన విద్యా, పంచాయతీ, మిషన్ భగీరథ, ఈడిఎం, మున్సిపల్ కమిషనర్లు తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవిష్ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందచేయాలని చెప్పారు. పథకాలు లబ్ధిదారుల చెంతకు తీసుకెళ్ళడమే కాకుండా, నూతనంగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు ఈ నెల 16 నుండి జనవరి 26 తేదీ వరకు "వికసిత్ భారత్ సంకల్ప యాత్ర" ద్వారా అవగాహన కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టినట్లు చెప్పారు. జిల్లాలోని 481 గ్రామ పంచాయతిలు, 4 మున్సిపాలిటీలల్లో వికసిత్ కార్యక్రమంపై ప్రచార కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాలు చేపెట్టాలని చెప్పారు. పేద ప్రజలకు పారిశుద్ధ్యం, ఆర్థిక సహాయం, ఎల్పీజీ కనెక్షన్లు, ఇండ్లు, ఆహార భద్రత, పౌష్టికాహారం, వైద్యం, విద్య ,స్వచ్ఛమైన తాగునీరు, నాణ్యమైన విద్య అందించడంలో భాగంగా అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇట్టి అర్హులైన లబ్ధిదారులకు చేరేలా అవగాహన కల్పించడంతో పాటు కొత్త లబ్ధిదారులను గుర్తించి అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ వికసిత్ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జడ్పి సీఈఓ విద్యాలత, ఎల్డిఎం రామిరెడ్డి, విద్యాశాకాధికారి వెంకటేశ్వర చారి, జిల్లా వైద్యాది కారి డాక్టర్ శిరీష, వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఉద్యాన అధికారి జినుగు మరియన్న, మిషన భగీరథ ఈ ఈ తిరుమలేష్, మున్సిపల్ కమిషర్లు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేతపై ఫోర్జరీ కేసు

- చెక్కులపై ఫోర్జరీ సంతకంతో 26 లక్షలు మాయం..
- బాధితుడు గుగ్గిల జగన్ గౌడ్ పోలీసులకు ఫిర్యాదు




రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ డిసెంబర్ -20 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని వికాస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దిడ్డి శ్రీనివాస్( బిఆర్ఎస్ నేత) కళాశాల లావాదేవీల్లో అవకతవకలు జరిపాడని తన ప్రమేయం లేకుండా తన చెక్కులపై ఫోర్జరీ సంతకాలు చేశాడని ప్రవేటు కళాశాలల కరస్పాండెంట్ గుగ్గిల జగన్ గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కళాశాలలను దిడ్డి శ్రీనివాస్ తో కలిసి భాగస్వామ్యంతో వికాస్ డిగ్రీ కళాశాల నడిపిస్తున్నామని తెలిపారు. గత సెప్టెంబర్ 10వ తేదీ నుండి అక్టోబర్ 13వ తేదీ వరకు అమెరికాకు తన కూతురి దగ్గరికి వెళ్లానని అన్నారు. అప్పుడు బిఆర్ఎస్ నేత దిడ్డి శ్రీనివాస్ తనకు వాట్సప్ లో మెసేజ్ చేస్తూ కళాశాలలో పనిచేస్తున్న వారికి వేతనాలు ఇవ్వాలని, మీరు ఎప్పుడు వస్తారని మెసేజ్ చేశారని తెలిపారు. అమెరికా నుండి తిరిగి వచ్చిన తర్వాత తన బ్యాంక్ ఖాతాలో 26 లక్షల రూపాయలు మాయం కావడంతో బ్యాంకులు సంప్రదించగా అసలు విషయం బయటపడిందన్నారు. తన ప్రమేయం లేకుండా ఫోర్జరీ సంతకం చేసి డబ్బులు విత్ డ్రా చేశారని, అంతేకాకుండా శ్రీ రాజరాజేశ్వర సొసైటీ నుండి ఐదుగురు సభ్యులతో తీర్మానం రాయించి ఫోర్జరీ సంతకాలతో అకౌంటు క్లోజ్ చేయించాడని తెలిపాడు. దీనిపై అతనిని వివరణ అడగగా చంపుతానని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కళాశాల లెక్కల్లో కూడా భారీగా అవకతకాలు జరిగాయని, సొసైటీ లో అతని భార్య దిడ్డి రమాదేవి( సెస్ డైరెక్టర్) ఉందని తనపై కూడా పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పోలీసులు వెంటనే విచారణ జరిపించి నిందితులకు సరైన శిక్ష విధించి తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# తెంలగాణలో నూతన సంవత్సర వేడుకులకు నిబంధనలు



హైదరాబాద్, డిసెంబర్ 20(అక్షరం న్యూస్):

మరో పది రోజుల్లో కొత్త ఏడాది పలుకరించబోతుంది. సం బరాలకు ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థలు సిద్ధమయ్యాయి. యువతీయువకులను ఆకట్టుకునేం దుకు సరికొత్త థీమ్స్తో సామాజిక మాధ్యమాల్లో ప్రకటనలు గుప్పిస్తున్నాయి. గ్రేటర్ పరిధిలో కొన్ని రిసా ర్ట్స్, ఫామ్హౌస్లు, పబ్ల్లో డ్రగ్స్ పార్టీలు ఏర్పాటుచేసి పోలీసులకు చిక్కిన సందర్భాలున్నాయి. ఈ నేపథ్యంలో మూడు పోలీసు కమిషనరేట్లలో యంత్రాంగం అప్రమత్తమైంది. మాదకద్రవ్యాలకు అడ్డుకట్ట వేసేందుకు తనిఖీలు ముమ్మరంచేశాయి. ఈ నెల 31 రాత్రి కొత్త సంవత్సర వేడుకలు నిర్వహించే హోటళ్లు, పబ్లు, స్టార్ హోటళ్లు, క్లబ్బులు, ఈవెంట్ సంస్థలు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

### ఇవి పాటించాల్సిందే:

త్రి స్టార్, ఆపై హోటళ్లు, క్లబ్బులు, బార్, రెస్టారెంట్లు/పబ్లు 31న అర్ధరాత్రి ఒంటిగంట వరకు మా త్రమే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలి.

10రోజులకు ముందే నగర పోలీసుల, సంబంధిత శాఖల అనుమతులు తీసుకోవాలి.

ఉత్సవాల ప్రదేశాల్లో, లోపల/బయటకు వెళ్లే మార్గాల్లో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.

సరిపడినంత భద్రతా సిబ్బంది, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఏర్పాట్లుండాలి.

సాంస్కృతిక కార్యక్రమాల పేరిట అసభ్య, అశ్లీల నృత్యాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు.

సంగీతం, శబ్దం 45 డెసిబుల్స్ మించకూడదు.

బాణసంచా, పేలుడు పదార్థాలకు అనుమతి లేదు.

వేడుకల్లో నిషేధిత మాదకద్రవ్యాలను అనుమతించే నిర్వాహకులపై చర్యలు తీసుకుంటాం.

మోతాదు మించితే కేసు

వాహనాలు నడిపేప్పుడు రక్తంలో మద్యం నిర్ణీత మోతాదు మించితే కేసు నమోదు చేస్తారు. రూ.10,000 జరిమానా/6నెలల జైలుశిక్ష విధించవచ్చు.


సురక్షితంగా ఇల్లు చేరేందుకు 'డిజైన్డ్ డ్రైవర్ ఫర్ ఏ డే' సహాయకులను ఉపయోగించుకోవాలి. అన్ని నిబంధనలను ఈవెంట్ నిర్వాహకులు ప్రధాన ద్వారం వద్ద ప్రదర్శించాలని సీపీ స్పష్టంచేశారు.



## జిల్లాస్థాయి విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం

రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ డిసెంబర్ -20 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మిని స్టేడియంలో జరిగిన కేజీబీవీ విద్యార్థినుల జిల్లాస్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ లో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆర్థిక సహకారం తో బహుమతుల ప్రధానోత్సవం జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి లక్ష్మి రాజం చేతుల మీదుగా మినీ స్టేడియంలో జరిగింది. కబడ్డీలో మొదటి స్థానంలో కేజీబివి ఏల్లారెడ్డిపేట ,ద్వితీయ స్థానంలో కెజిబివి ఇల్లంతకుంట ,వాలీబాల్ మొదటి స్థానంలో కెజిబివి వీర్ణపల్లి, ద్వితీయ స్థానంలో కె జిబివి ఏల్లారెడ్డిపేట, ఖో ఖో మొదటి స్థానంలో కేజీబివి ఎల్లారెడ్డిపేట, ద్వితీయ స్థానంలో బోయినపల్లి విద్యార్థులు నిలిచారు. గెలుపొందిన విద్యార్థులను అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ పద్మజ సిడిపివో సుచరిత, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ రోజా, డివైఎస్ఓ రాందాస్, ఎస్జిఎఫ్ సెక్రెటరీ దేవత ప్రభాకర్, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## తిరుమలలో మరోసారి చిరుత అలజడి

తిరుపతి, డిసెంబర్ 20((అక్షరం న్యూస్):

తిరుమలలో భక్తుల్ని మరోసారి చిరుత భయపెట్టింది. అలిపిరి నడకమార్గంలో నరసింహ స్వామి ఆలయం సమీపంలో ఓ చిరుత పులి కనిపించింది. దీంతో అధికా రులు అప్రమత్తం అయ్యారు. నడకదారిలో గుంపులుగా భక్తులను పంపుతున్నారు. మరోవైపు చిరు తను ట్రేస్ చేసి పట్టుకునేందుకు ఫారెస్ట్ అధికారులు ప్రయత్నిస్తున్నారు.



## చలికి గజగజ వణుకుతున్న ఆంధ్రప్రదేశ్

అమరావతి, డిసెంబర్ 20((అక్షరం న్యూస్):

రాష్ట్రవ్యాప్తంగా చలి పెరుగుతోంది. అన్ని జిల్లాల్లోనూ కనిష్ట ఉష్ణోగ్రతలు తగ్గాయి. దీంతో చలి తీవ్రత పెరిగి ప్రజలు గజగజ వణుకుతున్నారు. సాధారణంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ నెలలో ఉత్తరాంధ్రలో కనిష్ట ఉష్ణోగ్రతలు తగ్గుతాయి. ఈసారి ఉత్తరాంధ్రతో పాటు అన్ని జిల్లాల్లోనూ 2 డిగ్రీల మేర కనిష్ట ఉష్ణోగ్రతలు తగ్గాయి. అల్లూరి సీతారామరాజు, పార్వ తీపురం మన్యం జిల్లాల్లో పలుచోట్ల 9 నుంచి 14 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం కుంతలంలో 9.1 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. కనిష్ట ఉష్ణోగ్రతలు రోజురోజుకూ ఇంకా తగ్గే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. అరకు ఏజెన్సీలో ఈ నెలాఖరుకు ఉష్ణోగ్రతలు ఇంకా తగ్గుతాయ ని, జనవరి మొదటి, రెండు వారాల్లో 4 డిగ్రీల వరకు కనిష్ట ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉందంటు న్నారు. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లోనూ కనిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల వరకు తగ్గుతా యని, దీనివల్ల చలి తీవ్రత ఇంకా పెరిగే పరిస్థితి ఉందని చెబుతున్నారు. ఇక, రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు కూడా చాలా వరకు తగ్గాయి. సాధారణంగా ఈ సమయంలో 26 నుంచి 28 డిగ్రీల వరకు పగటి ఉష్ణోగ్రతలు ఉండాలి. ఇప్పుడు 2 నుంచి 4 డిగ్రీల వరకు తగ్గాయి. ఉపరితల ఆవర్తనాల వల్ల చలి ప్రభావం ఇంకా పెరుగుతోంది. లక్షద్వీప్, తమిళనాడుతో పాటు అరేబియా సముద్రంలో ఆవర్తనాల వల్ల దేశవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు తగ్గిపోయాయి. ఈ ఆవర్తనాల ప్రభావంతో కర్ణాటక, పుదుచ్చేరి, తమిళనాడు ప్రాంతాల్లో వర్షాలు పడతాయని, రాయలసీమలోనూ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు చెబుతున్నారు. ఈ వర్షాల వల్ల రా ష్ట్రంలో కనిష్ట ఉష్ణోగ్రతలు మరింత తగ్గుతాయని పేర్కొంటున్నారు. కాగా, ఈ నెలాఖరులో బంగాళాఖాతంలో తమిళనాడులోని మహాబలిపురం వద్ద తుపాను ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. జనవరి 4వ తేదీన బంగాళాఖాతంలో మరో తుపానుకు అవకాశం ఉందని వెల్లడించింది. వీటి ప్రభావంతో రాష్ట్రంలోచలి తీవ్రత మరింత పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు.



# భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతం పలికిన మంత్రి తుమ్మల..

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 20 /అక్షరం న్యూస్ :/

భూదాన్ పోచంపల్లి సందర్శనకు విచ్చేసిన భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము కి రాష్ట్ర ప్రభుత్వం తరఫున సాదరంగా స్వాగతం పలికిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనంతరం రాష్ట్రపతికి భూదాన్ పోచంపల్లి ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి మంత్రివర్యులు సీతక్క పాల్గొన్నారు.



# కల్వరి టెంపుల్ అధినేత సతీష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పాస్టర్లు..

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 20 (అక్షరంన్యూస్)

ఖమ్మం : మంగళవారం ఎస్.ఎన్.ఆర్.%డ% బి.జి.ఎన్.ఆర్ గ్రౌండ్లో కల్వరి టెంపుల్ ఆధ్వర్యంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా వచ్చిన కల్వరి టెంపుల్ అధినేత సతీష్ కు హెూలీ స్పిరెట్ వ్యవస్థాపకులు పసలపూడి రమేష్ , ఖమ్మం జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ మహాసేన , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అధ్యక్షులు మంద సంజీవరావు , గౌరవ అధ్యక్షులు కంచర్ల దయాకర్ , టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మారపాక పృధ్వి మరియు తదితర పాస్టర్లు పూల బొకేలతో స్వాగతం పలికారు . అనంతరం దైవజనులందరూ కలిసి గజమాలతో సత్కరించారు .



# మిరప సాగుపై రైతులకు అవగాహన...

గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్20/అక్షరం న్యూస్:-మండల పరిధిలో

మిరప సాగు పై రైతులకు అవగాహన. అయిజ మండలం ముగోనిపల్లి గ్రామంలో తాయో సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో మిరప పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ్మానికి చెందిన, రైతు కే ప్రవిణీ సాగు చేసిన తాయో సీడ్స్ కంపెనీకి చెందిన బ్యాడిగి రకం అఖండ అనే రకం మిరప పంటను స్థానిక రైతులతో కలిసి కంపెనీ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కంపెనీ యండి కార్తీక్ మాట్లాడుతూ తాయో సీడ్స్ అఖండ రకం వివిధ తేగులను తడుకుంటుందన్నారు. ఎలాంటి వాతావరణం పరిస్థితులైన తట్టుకొని అధిక దిగుబడిని అందిస్తుందిన్నారు. ఒక ఎకరానికి సరాసరి దిగుబడి 20 నుండి 25 కింటాలలో వరకు వస్తుందన్నారు.. రైతులు “తాయో సీడ్స్”కంపెనీకి చెందిన మిరప విత్తనాలను నాటుకొని అధిక దిగుబడి సాధించ వచ్చని తెలిపారు.అనంతరం రైతులకు పూలమాలవేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఏఎస్ యం భగవంతు రెడ్డి కంపెనీ ఆర్ యం వేణు,సాయిరాం డీలర్స్ భాస్కర్ మరియు రాజశేఖర్ రైతులకు అవగాహన కల్పించారు.

# చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు తండ్రి కొడుకు మృతి...



మెదక్, బ్యూరో, హత్నూర, డిసెంబర్,20( అక్షరం న్యూస్): సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని సాధులా నగర్ గ్రామానికి చెందిన చెక్కల ప్రభు 46 సంవత్సరాలు కొడుకు నాగరాజ్ 23 సంవత్సరాలు వీరిద్దరూ మంగళవారం సాయంత్రం తుర్కల్ ఖానాపూర్ గ్రామ శివారులో ఒక చెరువు వద్దకు వెళ్లి చేపలు పట్టే క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి పడిపోవడంతో అక్కడే మృతి చెందారు తన కుటుంబీకులు మంగళవారం సాయంత్రం వెళ్లి తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల వెతకడంతో పక్కనే ఉన్న ఊర చెరువు లో పడి మృతి చెందారు వీరిని చూసి సదులు నగర్ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది కుటుంబీకులు గ్రామస్తులు బోరుణ విలపించారు విషయం తెలుసుకున్న హత్నూర ఎస్సై సుభాష్ నర్సాపూర్ పోస్టుమార్టం నిమిత్తం తరలించారు అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

## ప్రజలు ఇచ్చిన తీర్పును హుందాగా

# స్వీకరించి గౌరవించాలి..పువ్వాడ



ఖమ్మంజిల్లా/ఖమ్మం రూరల్/డిసెంబర్20/అక్షర న్యూస్

ఖమ్మం నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడారు.మమత ఆసుపత్రి క్యాంపస్ లోని వారి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల ఫలితాల్ల తర్వాత మీ అందరితో సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది.గెలుపు ఓటములు అనేవి పక్క పక్కన తలుపు లాంటిది ఎప్పుడు ఏ తలుపు మూసుకుంటుందో. ఏ తలుపు తెరుచుకుంటుందో ప్రజల నిర్ణయం.

రాజ్యాంగం రాసిన బాబాసాహెబ్ అంబేద్కర్ గారు కూడా ఎన్నికల్లో ఓడిపోయారు. అంబేద్కర్ ఓడిపోయినా ఆయన యొక్క విలువ తగ్గిందాతగ్గలేదు కదా. ఇప్పుడు కూడా అంతే. గెలిచినపుడు పొంగిపోవడం ఒడినపుడు కృంగిపోకుడదు. ఇందిరా గాంధీ ఎన్టీఆర్ కూడా ఓడిపోయారు. ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో కూడా ఓడిపోయారు.ప్రజల ఇచ్చిన తీర్పును హుందాగా స్వీకరించి. గౌరవించాలి. ఓటమికి గల కారణాలను సరిచూసుకోవాలి. ఎన్నికల ప్రక్రియలో ఇది సర్వసాధారణం.ఏ డివిజన్లో చూసిన మనం చేసిన పని మనకు వచ్చిన ఓట్లు చాలా మైనస్ ఉంది. ప్రజల యొక్క ఆలోచనల నుంచి ఒక వేవ్ క్రియేట్ చేయబడింది.

ఇంత వేవ్ లో కూడా హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి ఒక సీటు కూడా రాలేదు.

ఖమ్మం వరంగల్ నల్గొండ మహబూబ్నగర్ జిల్లాల్లో కాంగ్రెస్ ఎక్కువ స్థానాలు గెలిచింది.సీఎం కేసీఆర్ ప్రాజెక్టులు కట్టి వలసలను నివారించిన పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేసిన దగ్గర కూడా తక్కువ సీట్లు వచ్చాయి.నల్గొండ జిల్లాలో ఫ్లోరోసిస్ ను పారదొలి, తాగునీరు, సాగునీరు ఇచ్చిన కూడా మనం ఒక్క సీటు కూడా గెలవలేదు.నాలుగు జిల్లాలో ప్రజలు డిఫ్రంట్ గా ఆలోచించారు. అనేక జిల్లాలో కాంగ్రెస్ ఊహించని విధంగా ఫలితాలు వచ్చాయి.ప్రజలు మార్పు రావాలని కోరుకున్నారు. కాబట్టి ఈ ఫలితాలు వచ్చాయి అనిపిస్తుంది.ఒక్కొక్కసారి ప్రజల తీర్పు కూడా వినూత్నంగా ఉంటుంది.కెసిఆర్ గులాబి జెండా ఎత్తి, పార్టీ పెట్టిన రోజు.. అధికారమే పరమావధిగా పార్టీని స్థాపించలేదు.బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీగా ఆవిర్భవించింది. తెలంగాణ సాధన కోసం పుట్టిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ.2014 తర్వాత పార్టీని వేరే పార్టీలో కలపాల అని ఆలోచలు జరిగాయి.వచ్చిన తెలంగాణను అడ్డుకునే కుట్రలను చూసాము, సరిగా పరిపాలించు కోలేము అనే మాటలు విన్నము. అస్థిరత నుండి సుస్థిరత సాధ్యమైంది. తెలంగాణలో కొన్ని జిల్లాలలో ఒకరకంగా మరికొన్ని జిల్లాలో మరికొరకంగా తీర్పునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ 80, 90 సీట్లు ఎక్స్పెక్ట్ చేశాయి కానీ ఆశించిన స్థాయిలో వాళ్ళకి సీట్లు రాలేదు.హైదరాబాదులో అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారు. హైదరాబాదులో మూడు పార్టీల మధ్య ముక్కోనపు పోటీ జరిగింది..ఖమ్మం, నల్గొండ జిల్లాలో స్ట్రైట్ ఫైట్ ఉండటం వల్ల కొంత నష్టం జరిగింది. 10ఏళ్ళు అధికారంలో ఉన్నప్పుడు కొత్త అసంతృప్తి, వ్యక్తిగత ఎజెండాలు వస్తాయి. ఒక్కరు ఇద్దరు చేసిన తప్పు పొరపాటు వల్ల ఓటమి రాదు. ఏది ఏమైనా పార్టీ ముఖ్యం, ఈ పార్టీ అందరిది. ఇది మన సొంత పార్టీ.

ప్రజల పక్షాన పోరాడటానికి కొన్ని రోజులు వెయిట్ చేయాల్సి ఉంటుంది.మహాలక్ష్మి పథకంలో అన్ని బస్సులు ఫ్రీ అన్నారు. ఇప్పుడు అన్ని బస్సుల్లో సదుపాయం కల్పించడం లేదు. కేవలం పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ లో మాత్రమే ఇస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తొమ్మిదో తారీఖు అధికారంలోకి రాగానే రైతుల రుణమాఫీ చేస్తాను. ఇప్పుడే బ్యాంక్ లకు వెళ్లి రుణాలు తెచ్చుకోండి అని చెప్పారు. ఇప్పుడు కొర్రీలు పెడుతున్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు పరచాల్సిన రోజుల్లో శ్వేత పత్రాలు విడుదల చేస్తున్నారు.హామీలు అమలు చేయలేక ప్రతిపక్ష పార్టీల మీద అబాండాలు వేయటానికి శ్వేత పత్రాలు విడుదల చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. హామీలు గ్యారంటీలు ఇచ్చేటప్పుడు పరిస్థితులు ఏమిటో తెలుసుకోవాలి. ఇచ్చిన హామీలకు శ్వేత పత్రాలు అడ్డుకాకూడదు.హామీలకు ఆశపడి ప్రజలు ఓట్లు వేశారు. మీ హామీలకు రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ వర్తించకూడదు ఇప్పుడు.కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది.. అనేక డిక్లరేషన్లు చేశారు. జాతీయ పార్టీ నిలబెట్టుకుంటుందా లేదా అనేది వేచి చూడాలి.కొన్ని పర్సనల్ ఏజెండాల కారణంగా ఓడిపోయాం. ప్రజల తీర్పును హుందాగా స్వీకరిస్తున్న. ఎవరిని తప్పు పట్టను. ఓటమి బాధ్యత నేనే వహిస్తా. ఈ ఓటమిని నేను స్వీకరిస్తున్న, నేను చేసిన అభివృద్ధి ప్రజల్లో ఉంది. ప్రజలకు అన్ని తెలుసు. అధికారం ఉంది కదా అని ఏది పడితే అది మాట్లాడితే సరిపోదు. మీరు అధికారంలో ఉన్నారు కాబట్టి తప్పు జరిగితే చర్యలు తీసుకోవచ్చు.24 ఏళ్ల బిఆర్ఎస్ పార్టీ ప్రస్థానంలో ఇటువంటి ఒడుదుడుకులు సహజం. అధికారంలో ఉన్నలేకున్నా ప్రజల పక్షంనే పని చేశాం ఇక ముందు పనిచేస్తాం.

అన్ని ఊర్లో కంటే ఖమ్మం నియోజకవర్గంలో గ్లోబల్ ప్రచారం బాగా ఎక్కువగా జరిగింది.అనేక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 5 ఏళ్లకు మించి పరిపాలనా చేయలేదు రాష్ట్రంలో కూడా అంతే.పార్టీ పట్ల నిబద్ధతతో పరిస్థితులకు అనుకూలంగా పని చేయాలి. మనతో ఉంటూ ప్రత్యర్థి పార్టీలతో కలిసే వాళ్ళు కొందరు ఉంటారు.పార్టీ అభివృద్ధికీ, పార్టీ పునర్నిర్మానానికి, పునర్ వైభవానికి నావంతు బాధ్యత నేను నిర్వహిస్తా.రానున్న అన్ని ఎన్నికలకు అందరం సిద్ధంగా ఉండాలి. ఓటమిని హుందాగా స్వీకరించి కొంతకాలం వేచి ఉండాలి.అధికారంలో ఉన్నవాళ్ళు అవి చేస్తాం ఇవి చూస్తాం అని అంటున్నారు. వాళ్ళు చేసేది కూడా ఏమీ లేదు ఇటువంటివి ఎన్నో చూశాం. రాబోయే రోజుల్లో ఉమ్మడి జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో పర్యటించి పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తా. ఖమ్మం తో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో అక్కడ నాయకులతో కలిసి పర్యటించి ప్రజల పక్షాన నిలవాల్సిన బాధ్యత నాపై ఉంది అని కెసిఆర్ కేటీఆర్ నాయకత్వంలో ముందుకెళ్దాం. ప్రజల పక్షాన పోరాడటానికి మన దగ్గర అభివృద్ధి ఆయుధ సామాగ్రి చాలా ఉంది అని ఓటమిని సవాల్‌గా తీసుకుని, ప్రజల పక్షాన రెట్టించిన ఉత్సాహముతో పని చేసి పార్టీ ని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది అని అన్నారు.సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు జడ్పీటిసి ప్రియాంక మార్కెట్ కమిటీ చైర్మన్ దొరేపల్లి శ్వేత ఖమ్మం కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ కార్పొరేటర్ లు పార్టీ నగర కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు ఉన్నారు.

# గో సురక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిది..





వైరా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు పెనుగొండ ఉపేందర్ రావు

ఖమ్మం/ వైరా డిసెంబర్ 20 (అక్షరంన్యూస్)

గో సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిది అని గోవుల పెంపకం వలన మన ప్రకృతి నుంచి సంభవించే సమస్యల నుండి దూరం చేస్తాయని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు ఉపేంద్ర రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వైస్ డిస్టిక్ గవర్నర్ 2 నంబూరు మధు అన్నారు. స్థానిక వేద పాఠశాల యందు కన్యదారి హనుమాయమ్మ గారి పుట్టినరోజు సందర్భంగా వేద పాఠశాలలోని గోశాలకు నెలకు అవసరమైన గో గ్రాసం అందిస్తూ వారు మాట్లాడినారు. గోవుల నుండి నుండి లభించే వివిధ పదార్థాల వలన ఆరోగ్యంతో పాటుప్రకృతి సమూల్యత ఏర్పడుతుందని ఆయన అన్నారు. క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్రావు, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ చింత నిప్పు వెంకటేశ్వరరావు, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, చింతోజు సీత, కట్ల సురేష్, కన్యదారి హనుమాయమ్మ, శ్రీనివాసరావు దంపతులు రాధిక చెరుకూరి వాసవి, పాఠశాల శిష్య బృందం తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# వేరు వేరు కేసులలో నిందితుల అరెస్టు

రాజన్న సిరిసిల్ల బ్యూరో/డిసెంబర్ 20 (అక్షరం న్యూస్):

రెండు వేరు వేరు కేసులలో మైనర్ బాలికలను ప్రేమ పేరుతో అపహరించి గుళ్ళల్లో వివాహం చేసుకొని శారీరకంగా వాడుకొని వదిలేసిన బాబు, తండ్రి దేవయ్య 19 సంవత్సరాలు కులం మాల, గ్రామము బావుసాయి పేట, కొనరావుపేట మండలం. ఎర్రం వేణు, తండ్రి బాలమల్లు 20 సంవత్సరాలు కులం మాదిగ, గ్రామము వెంకట్రావుపల్లి వీరిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచడమైనది, రిమాండ్ కు పంపించడం జరిగిందని సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ బి ఉపేందర్ తెలిపారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609